ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం  fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-6-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 136 పేజీలు: 12 వెల: 6.50


నేతలంతా ఓవైపు.. బైడెన్ మరో వైపు

మహారాష్ట్ర మిత్రుల మధ్య పెరుగుతున్న అంతరాలు

5లో

# డిప్యూటీ పవన్, హోం అనిత

## రాష్ట్ర మంత్రుల శాఖలు ప్రకటించిన సిఎం చంద్రబాబు

పవన్: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ

అనిత: హోంశాఖ, విపత్తుల నిర్వహణ

అచ్చెన్నాయుడు: వ్యవసాయం, సహకారం, మార్కెటింగ్, పాడిపరిశ్రమ

ఆనం రామనారాయణ రెడ్డి: దేవాదాయశాఖ

పి.నారాయణ: మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి

పయ్యావుల: ఆర్థికం, శాసనసభా వ్యవహారాలు



సిఎం చంద్రబాబుతో డిప్యూటీ సిఎం పవన్

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కెబినేట్ మినిష్టర్లుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రిత్వశాఖలను కేటాయించారు. శుక్రవారం తీవ్ర కసరత్తు అనంతరం మంత్రిత్వశాఖలను ఆయన కేటాయించారు. తాను కాక 24మందితో కూడిన మంత్రి వర్గంలోని మంత్రులు ఎవ్వరెవ్వరు ఏ శాఖను చేపడతారో వెల్లడించారు. సీఎం చంద్రబాబు ప్రకటించిన జాబితాను అనుసరించి పవన్ కల్యాణ్‌కు పంచాయతీరాజ్. గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు అటవీ, సైన్స్, అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించారు. ఆయనకు ఉపముఖ్యమంత్రి హోదాను కల్పించారు. కీలకమైన జీఏడీ, లా అండ్ ఆర్డర్, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్, శాఖలను సీఎం చంద్రబాబు నిర్వహిస్తారు. ఆర్దిక శాఖ, ప్రణాళిక, కమర్షియల్ ట్యాకెస్స్, శాసనసభా వ్యవహారాలను పయ్యావుల కేశవ్‌కు కేటాయించారు. మానవ పనులు అభివృద్ధి, ఐటి కమ్యూనికేషన్ల శాఖలను నారా లోకేష్‌కు కేటాయించారు. కింజరపు అచ్చెన్నాయుడికి వ్యవసాయం. సహకార శాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధక శాఖ, డెయిరీ డెవలప్‌మెంట్, మత్స్య శాఖలను కేటాయించారు. కొల్లు రవీంద్రకు గనులు, ఎక్సైజ్‌శాఖ, నాదెండ్ల మనోహర్‌కు పౌరసర ఫరాల శాఖ, పొంగూరు నారాయణకు మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్, వంగలపూడి అనితకు హోం శాఖ, విపత్తుల నిర్వహణ. సత్యకుమార్ యాదవ్‌కు ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ, మెడికల్ ఎద్యుకేషన్, నిమ్మల రామానాయుడికి జలవనరులు అభివృద్ధిశాఖ, ఎన్ఎండీ ఫరూక్‌కు న్యాయ, మైనార్టీసంక్షేమం, దేవాదాయ >>2



వంగలపూడి అనిత



పయ్యావుల కేశవ్



ఆనం రామనారాయణరెడ్డి



పొంగునూరు నారాయణ



శుక్రవారం ఇటలీలోని అపులియాలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్‌తో భేటీ అయిన ప్రధని మోడీ

## రక్షణలో మరింత పరస్పర సహకారం

### జి-7 దేశాల కూటమిలో దేశాధినేతలతో మోడీ భేటీ

### స్విట్జర్లాండ్ సదస్సుకు భారత్ ఉన్నతస్థాయి బృందం

**బోర్గోఎగ్నాజియా(ఇటలీ), జూన్ 14:** జీ7 కూటమి దేశాల సదస్సుకు హాజరయిన ప్రధానిమోడీ పలువురు దేశాధినేతలతో భేటీ అయ్యారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, బ్రిటన్‌ప్రధాని రిషిసునక్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ >>2

# అన్ని పెన్షన్ల పెంపు

## జారీ అయిన ఉత్తర్వులు, ఎన్టీఆర్ భరోసాగా పేర్లు మార్పు

**విజయవాడ,జూన్14.ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పించన్ల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం పేరును ఎన్టీఆర్ భరోసాగా మార్పు చేసింది. వైఎస్సార్ పేరును తొలిగించింది. గురువారం సీఎంగా నారా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే దీనికి సంబంధించిన ఫైల్‌పై మూడో సంతకం చేసారు. ఆ వెంటనే నేడు పింఛను సంబంధించిన ఉత్తర్వులు సర్కేలేషన్‌లోకి వచ్చాయి. ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్ ఒకేసారి రూ.4వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం పింఛను పథకానికి పెట్టిన 'ఎన్టీఆర్ భరోసా" పేరునే ఇప్పుడు కుడా కొనసాగించనున్నారు. వృద్దులు, వితంతువు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పు కళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు ఇప్పటి వరకు అందుతున్న రూ.3వేల ఫించన్‌ను పెంచి ఒకేసారి రూ.4వేలు అందజేయనున్నారు. వీరికి ఏప్రిల్ నుంచే పెంపును అమలు చేయనున్నారు. జూలై1 పింఛను కింద వీరికి రూ.7వేలు అందిస్తారు. ఇందులో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రూ.3వేలు మాత్రమే జమచేసినందున మిగిలిన రూ.1000ని జూలైతో కలిపి ఇస్తారు.

దివ్యాంగులకు ప్రస్తుతం అందుతున్న రూ.3వేలను ఒకే సారి రూ.6వేలకు పెంచారు. పూర్తి స్థాయిలో అస్వస్థతకు గురైన వారికి, తీవ్ర అనారోగ్యంతో మంచాన పడిన వారికి, వీల్‌చైర్‌లో ఉన్న వారికి అందే రూ.5వేలు ఫించను రూ.15వేలకు పెంచారు, కిడ్ని, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్‌కు ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఫించను కింద అందే రూ.5వేలను రూ.10వేలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. కుష్ఠు కారణంగా బహుళ వైకల్యం సంభవించిన వారికి రూ.6 వేలు ఫించను ఇవ్వనున్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం చంద్రబాబు పెన్షన్ మొత్తాన్ని రూ.3వేల నుంచి 4వేలకు పెంచుతామని వాగ్దానం చేసారు. అది కుడా పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఏప్రిల్ నుంచి వర్తింప చేస్తామన్నారు.

సామాజిక పెన్షన్లను ఇంటివద్దకే అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం అమలులో ఉన్న సంక్షేమ పథకాలను నూతన ప్రభుత్వం యధావిధిగా అమ లు చేసే అవకాశం ఎక్కువగా ఉంది. అయితే వీటి పేర్లలో మార్పు ఉండవచ్చును.

# గంజాయి స్మగ్లర్లపై ఉక్కుపాదం

## రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో గంజాయి స్మగ్లర్లు, సరఫరాదారులపై ఉక్కుపాదం మోపుతామని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో ఆడబిడ్డల భద్రతకు అధిక ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఈ విషయంలో మహిళా సంఘాల సూచనలు కుడా తీసుకుంటామని చెప్పారు. మహిళలపై అఘాయిత్యం చేయాలంటేనే భయపడేలా చర్యలుంటాయనాన్నరు. పోలీసు అధికారులపై కక్ష సాధింపు చర్యలు ఉండవన్నారు. తప్పు చేసిన వారిని గాడిలో పెట్టడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. పోలీసులు ప్రజల కోసం చట్ట ప్రకారమే పనిచేయాలని సూచించారు. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వేతనాలు, బకాయిల విషయంలో ఎన్నో ఇబ్బందులు పడ్డ పోలీసుల సమస్యలన్నింటి పరిష్కరిస్తామన్నారు. శాంతిభద్రతల అంశంలో ఇబ్బందులు కలిగించే అరాచకశక్తులను వదిలిపెట్టేది లేదన్నారు. సీఎం చంద్రబాబు అన్నట్లుగానే బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ, ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, పెన్షనులు, సిల్క్ సర్వీసుల బిల్లులపై సంతకం చేసారన్నారు. గత ప్రభుత్వం మహిళలపై అరాచకంగా దాడులు జరిగాయన్నారు. తమ ప్రభుత్వ హయంలో అటువంటి ఉండవన్నారు. ఏ రాజకీయ పార్టీ నేతలైన హద్దులు మీరి మాట్లాడటం సరికా దన్నారు. హోంమంత్రిత్వ శాఖకు మంచి గుర్తింపును ఇస్తానన్నారు. తనకు ఈ మంత్రి పదవిని ఇచ్చిన సీఎం చంద్రబాబు నాయుడికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# టిటిడి ఇఒగా శ్యామలరావు నియామకం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) కార్యని ర్వహణాధికారిగా(ఈవో)గా సీనియర్ ఐఏఎస్ అధికారి శ్యామలరావు నియమితులయ్యారు. ఇటీవల వరకు ఈవోగా ఉన్న ధర్మారెడ్డి పలు అవకతవ కలకు



పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. ఆయన తిరుమల శ్రీవారి దర్శనం నుంచి అనేక అంశాల్లో తీసుకుని వచ్చిన మార్పులు భక్తుల మనోభావాలను దెబ్బతీసాయనే ఆరోపణలున్నాయి, తిరుమల ఆదాయం నుంచి తిరుపతి >>2



టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుగా

## ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,జూన్14,ప్రభాతవార్త:** ఆంధ్రరాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నియమితులైయ్యారు. ఈ మేరకు పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యముంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం విజయవాడ పార్టీ కార్యాలయంలో ప్రకటించారు. ప్రస్తుత రాష్ట్ర తెదేపా అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడుకు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు దక్కిన నేపధ్యంలో గాజువాక నియోజకవర్గ నివాసితుడైన, బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన పల్లా శ్రీనివాసరావును తేదేపాఅధినేత నారాచంద్రబాబు నాయుడు రాష్ట్ర చీఫ్‌గా నియమించారు. 2014 ఎన్నికలలో గాజువాక ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా శ్రీనివాసరావు, 2019ఎన్నికలలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో జనసేన, బిజేపి, తేదేపా కూటమి గాజువాక అభ్యర్దిగా పల్లా శ్రీనివాసరావు భారీ మెజార్టీతో గెలుపొందారు. గాజువాక వైసీపి అభ్యర్ధి, రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాధ్‌పై సుమారు 95వేల235 ఓట్ల మెజార్టీతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలు పొందిన ఎమ్మెల్యేగా పల్లా చరిత్ర సృష్టించారు. గాజువాక ఎమ్మెల్యేగా అనేక >>2

## ఘోర ప్రమాదం

### కృత్తివెన్నులో లారీ, కంటైనర్లు ఢీ

# ఆరుగురు దుర్మరణం



రోడ్డు ప్రమాద దృశ్యం

## సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలంలో ఘోరరోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు దుర్మరణం పాలయ్యారు. శుక్రవారం తెల్లవారు జామున ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటన పట్ల ఏపీ సీఎం చంద్రబాబునాయుడు తీవ్రవిచారాన్ని వ్యక్తం చేసారు. మృతుల కుటుంబాలకు సహాయక చర్యలకు ఆదేశించారు. ఘటన పట్ల దిగ్భ్రాంతికి గురైన మంత్రి కొల్లు రవీంద్ర మృతుల కుటాంబాలొక్కింటి రూ.అయిద లక్షల నష్టపరిహారం ప్రకటించారు. నేటి ఉదయపు జాములో సుమారు అయిదుగంటల ప్రాంతంలో కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద హైవేపై లారీ, కంటైనర్లు ఢీకొన్నాయి. జిల్లాలోరి బంటుమిల్లి వైపు నుంచి, కంటైనర్ పుదుచ్చేరి నుంచి భీమవచం వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతుల్లో ఇరు వాహనాల డ్రైవర్లుతో పాటు మరో నలుగురు ఉన్నారు. ఘటనా స్థలంలోనే ఐదుగురు చనిపోయారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మరొకరు చనిపోయారు. మృతులను కాకినాడ జిల్లా గొర్రపూడి గ్రామానికి చెందిన గండి దర్మవరపు ప్రసాద్(27), అమలాపురానికి చెందిన పేసింగు కనకరాజు (34), కాత్రేనికోనకు చెందిన చింతా లోపరాజు (32), మాగపు సోమ రాజు(30), ఎస్, యనాంకు చెందిన రేవు నాగ భూషణం(26), తమిళనాడుకు చెందిన కంటైనర్ డ్రైవరు అయ్యప్పన్(42)గా >>2

## ముంబాయి-విజయవాడ మధ్య నేటి నుండి విమాన సర్వీసు

**విజయవాడ, జూన్ 14, ప్రభాతవార్త :** దేశ ఆర్దికరాజధాని ముంబాయి నుండి రాష్ట్రరాజధాని అమరావతికి విమానసర్వీసు శనివారం నుండి ప్రారంభం కానుంది. గన్నవరం -ముంబాయి మధ్య ఎయిరిండియా 180 సీట్ల సామర్ధ్యం కల విమానసర్వీసును నడపేందుకు సిద్ధం >>2






ఉత్తర సిక్కిం ప్రాంతంలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడడంతో బురదలో కూరుకుపోయిన వాహనాలు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడుగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

>> సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలతోపాటు, అనేక దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసి గాజువాక ప్రజల హృదయాలలో చెరగని ముద్రవేసారు. ముఖ్యంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఉక్కు పరిరక్షణ కమిటీ చేసిన ఉద్యమానికి సంఘీభావం తెలిపుతూ వారం రోజులుపాటు నిరాహార దీక్షను చేపట్టి ఉక్కు కార్మికులు,నిర్వాసితులకు ఒక భరోసాని కల్పించారు. దీంతో సర్వేన నాయకుడు పల్లా అంటూ పల్లాపై నమ్మకాన్ని ప్రదర్శించి, ఎన్నికలలో భారీ మెజార్టీని అందించారు. విశాఖలో పార్టీ కష్టకాలంలో అండగా ఉండటంతో ఆయనకు ఈ విజయందక్కిందని పార్టీ శ్రేణులు, అభిమానులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో వైకాపా ప్రభుత్వం పల్లాను ఆర్థికంగా, ఆస్తిపాస్తులపై ఇబ్బందులకు గురిచేయడంతోపాటు, గాజువాక ప్రధాన కూడలి వద్ద నిర్మిస్తున్న భవనాన్ని అధికార మదంతో, రాజకీయ కక్షతో నేలమట్టం చేసిన, ఎటువంటి జంకుబెంకు లేకుండా పార్టీకే కట్టుబడి ఉన్నారు. ఒక దశలో విశాఖ మేయర్ పదవిని ఎరచూపి పల్లాను లోబర్చు కోవాలనే వైకాపా ప్రభుత్వ ఎత్తుగడకు పల్లా బ్రేకులు వేయడంతోపాటు నారా చంద్రబాబు నాయుడు అడుగుజాడలలో నడవడంతో పార్టీలో మరింత మంచి గుర్తింపు తెచ్చు కున్నారు. అంతేకాకుండా గతంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్రలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పల్లాకు అత్యున్నతమైన స్థానం కల్పిస్తామని పల్లాకు మాట ఇవ్వడం, ఆదే మాటగా ఆయనకు ఈ పదవి రావటంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. బీసీవర్గం యాదవ కులానికి చెందిన పల్లా ఎన్నిక పట్ల రాష్ట్రంలోని యాదవ సామాజిక వర్గం ఆనందం వ్యక్తం చేస్తుంది. కాగా తెదేపా రాష్ట్ర అధ్యక్షుడుగా పల్లాకు కీలక పదవి వరించడంతో సి.యం చంద్రబాబు, నారా లోకేష్,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులకు కృతజ్ఞతలను చెబుతూ పల్లా శ్రీనివాసరావు ట్వీట్ చేసారు.

## టిటిడి ఇఒగా శ్యామలరావు నియామకం

>> నగర పాలక సంస్థకు నిధులను కేటాయించారనే అభియోగాలు ఎదుర్కొన్నారు.చివరి న్యాయస్థానం జోక్యంతో ఆయన నిర్ణయాలు వెనక్కి తీసు కున్నారు.మీడియా పట్ల ఆయన అనుచిత ప్రవర్తనపై విమర్శలున్నాయి.చంద్రబాబు ప్రభుత్వం ఆయనను పదవినుంచి తొలగించింది.దీంతో ఆయన సెలవుపై వెళ్లిపోయారు.ఆయన స్థానంలో సీనియర్ ఐఎస్ అధికారి ప్రస్తుతం విద్యాశాఖాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్యామల రావును ప్రభుత్వం నియమించింది.శ్యామలరావు గతంలో ఇరిగేషన్ ప్రత్యేక ప్రధానకార్యదర్శిగా వ్యవహరించారు.హైకోర్టు ప్రభుత్వంపై దాఖలైన పలు కేసు ల్లో ఆయన కోర్టులో ప్రభుత్వ ప్రతినిధిగా వ్యవహరించారు.

## ముంబాయి-విజయవాడ మధ్య నేటి నుండి విమాన సర్వీసు

>> అయ్యింది. శనివారం నుండి ప్రతిరోజూ సాయంత్రం 3.55 గంటలకు ముంబాయిలో బయలుదేరే ఏవన్ 598 నెంబర్ సర్వీసు 5.45గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని తిరిగి ఇక్కడి నుండి 7.10 గంటలకు బయలుదేరి 9గంటలకు ముంబాయి చేరుకుంటుంది. శని వారం సాయంత్రం గన్నవరం విమానాశ్ర యంలో ఈసర్వీసును బందరు యంపి బలశౌరి ప్రారంభిస్తారని విమానాశ్రయ అధికారులు తెలిపారు.

# డిప్యూటీ పవన్, అనిత హోం

>>శాఖను ఆనం రామనారాయణరెడ్డికి, అనగాని సత్యప్రసాదుకు రెవెన్యూ,స్టాంపులు, రిజిస్ట్రేషన్లు,కొలుసు పార్థసారధికి గృహనిర్మాణ, సమాచార శాఖలను, డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామికి సాంఘిక సంక్షేమం,గ్రామ సచివాలయం,గ్రామ వాలంటీర్ల శాఖను కేటాయించారు.ఇంధన శాఖను మంత్రి గొట్టిపాటి రవికి,పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖలను కందుల దుర్గేష్కు కేటాయించారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖను గుమ్మడి సంధ్యారాణికి, రోడ్లు,భవనాల శాఖలు,ఇన్ఫ్రాస్ట్రక్చర్, పెట్టుబడుల శాఖల మంత్రిగా బిసి జనార్దన్రెడ్డి, టీజీ భరత్కు పరిశ్రమలు, వాణిజ్యం,ఆహారశుద్ధి శాఖలను కేటాయించారు.బిసి సంక్షేమం, వెను కబడిన తరగతుల సంక్షేమం, హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖలను ఎస్.సవితకు,వాసంశెట్టి సుభాష్కు కార్మిక సంక్షేమం,ఫ్యాక్టరీలు, బాయిలర్స్,ఆరోగ్యబీమా శాఖలను ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపోర్మెంట్, రిలేషన్స్లను కొండపల్లి శ్రీనివాస్, ట్రాన్స్ పోర్టు, యువజన,క్రీడల శాఖలను మండిపల్లి రామ్ప్రసాద్రెడ్డికి కేటాయించారు.మంత్రి పదవులు కేటాయింపు సందర్భంలో సీఎం చంద్రబాబు నాయుడు వారికికొన్నిసూచనలు జారీ చేసారు.ప్రతి మంత్రి తన మంత్రిత్వశాఖపట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.మంత్రులు అధి కారులతో పూర్తి సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం సఫలమయ్యే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. మంత్రు లందరికి సీఎం చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు.

## రాష్ట్ర మంత్రులు వారి శాఖల వివరాలు

| | |
|---|---|
| 1.చంద్రబాబునాయుడు,ముఖ్యమంత్రి: | జీఏడీ,లా అండ్ ఆర్డర్, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ మంత్రిత్వ శాఖలు |
| 2.పవన్ కల్యాణ్ ఉపముఖ్యమంత్రి: | పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖలతో పాటు అటవీ,సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలు |
| 3.పయ్యావుల కేశవ్: | ఆర్థిక శాఖ,ప్రణాళిక,కమర్షియల్ ట్యాక్సెస్,శాసనసభ వ్యవహారాలు |
| 4.నారా లోకేష్: | మానవ వనరుల అభివృద్ధి,ఐటి కమ్యూనికేషన్ల శాఖలు |
| 5. కింజరపు అచ్చెన్నాయుడు: | వ్యవసాయం. సహకార శాఖ,మార్కెటింగ్,పశుసంవర్ధక శాఖ,డెయిరీ డెవలప్మెంట్,మత్స్యశాఖలు |
| 6.కొల్లు రవీంద్ర: | గనులు, ఎక్సైజ్శాఖ, |
| 7.నాదెండ్ల మనోహర్: | పౌరసరఫరాల శాఖ, |
| 8. పొంగూరు నారాయణ: | మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్,శాఖ, |
| 9. వంగలపూడి అనిత: | హోంశాఖ,విపత్తుల నిర్వహణ |
| 10.సత్యకుమార్ యాదవ్: | ఆరోగ్యం,కుటుంబ సంక్షేమం,మెడికల్ ఎడ్యుకేషన్ |
| 11.నిమ్మల రామానాయుడు: | జలవనరుల అభివృద్ధిశాఖ, |
| 12. ఎన్ఎండీ ఫరూక్: | న్యాయ,మైనార్టీ సంక్షేమం |
| 13ఆనం రామనారాయణరెడ్డి: | దేవాదాయశాఖ |
| 14.అనగాని సత్యప్రసాద్: | రెవెన్యూ,స్టాంపులు,రిజిస్ట్రేషన్లు |
| 15.కొలుసు పార్థసారధి: | గృహనిర్మాణ,సమాచార శాఖ |
| 16.డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి: | సాంఘిక సంక్షేమం,గ్రామ సచివాలయం,గ్రామ వాలంటీర్ల శాఖ |
| 17.మంత్రి గొట్టిపాటి రవి: | ఇంధన శాఖ |
| 18.కందుల దుర్గేష్: | పర్యాటక,సాంస్కృతిక,సినిమాటోగ్రఫీ శాఖలు |
| 19.గుమ్మడి సంధ్యారాణి : | స్త్రీ శిశు సంక్షేమ శాఖ |
| 20. బిసి జనార్దన్రెడ్డి: | రోడ్లు,భవనాల శాఖలు,ఇన్ఫ్రాస్ట్రక్చర్,పెట్టుబడుల శాఖలు |
| 21.టీజీ భరత్కు పరిశ్రమలు: | వాణిజ్యం,ఆహారశుద్ధి శాఖలు |
| 22 ఎస్.సవిత: | బిసి సంక్షేమం,వెనుకబడిన తరగతుల సంక్షేమం,హ్యాండ్లూమ్స్,టెక్స్టైల్స్, శాఖలు |
| 23 వాసంశెట్టి సుభాష్: | కార్మిక సంక్షేమం,ఫ్యాక్టరీలు,బాయిలర్స్,ఆరోగ్యబీమా శాఖలు |
| 24.కొండపల్లి శ్రీనివాస్: | కార్మిక సంక్షేమం,ఫ్యాక్టరీలు,బాయిలర్స్,ఆరోగ్యబీమా శాఖలను ఎంఎస్ఎంఇ.,సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపోర్మెంట్,రిలేషన్స్శాఖలు |
| 25.మండిపల్లి రామ్ప్రసాద్రెడ్డి: | యువజన,క్రీడల శాఖ |

## గత టిడిపి ప్రభుత్వంలో చేపట్టిన అన్నిపథకాలను పునరుద్ధరిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** నాపై నమ్మకంతో అత్యంత కీలకమైన వ్యవసాయశాఖ మంత్రిగా నన్ను నియమించినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞ తలు అని రాష్ట్ర వ్యవసాయశాఖ, మార్కెటింగ్, పశుసంవర్ధకశాఖ మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. అందరికీ అన్నం పెట్టే అన్నదా తకు సేవచేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అని అన్నారు. చంద్రబాబు తనకు అప్పగించిన బాధ్యతను అంత:కరణ శుద్ధితో నిర్వహించి ప్రతిక్షణం రైతన్నల సంక్షేమానికి, రాష్ట్ర వ్యవసాయాభివృద్ధికి పాటుపడతానని అన్నారు. గత 5ఏళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం వ్యవసాయశాఖను భ్రష్టుపట్టించిందన్నారు. రానున్న 5 ఏళ్లలో రాష్ట్రంలో వ్యవసాయాభివృ ద్ధికి పాటుపడతామని, విత్తనం నుంచి విక్రయం వరకు రైతన్నలకు అన్నివిధాలా అండగా ఉం టామన్నారు. రైతుల ఆదాయం పెంపొందిం చటానికి కృషిచేస్తానని తెలిపారు.గత టిడిపి ప్రభుత్వ హయాంలో రైతులకు అందించిన సబ్సిడీ యంత్రాలు, యంత్ర పరికాలు, మైక్రో ఇరిగేషన్ వంటి అన్ని పథకాలను పునరుద్ధరిసా ్తమని తెలిపారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:14/06/24

DAY - SINGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 041342
2nd Prize Rs.7000/- 27667
3rd Prize Rs.3500/-
07372 23938 26275 31370 37941
50028 84295 90703 91290 95865
4th Prize Rs.200/-
0041 1285 1924 5008 6198 7110 7917
8193 8822 9680
5th Prize Rs.100/-
0068 0472 1494 1895 1968 2285 2870
4797 5797 9659
6th Prize Rs.50/-
0044 1650 3379 4495 6081 7406 8931
0309 1913 3621 4897 6122 7409 8992
0393 2005 3632 5091 6222 7547 9005
0422 2419 3725 5114 6261 7611 9026
0701 2547 3797 5170 6262 7786 9074
0967 2610 3806 5241 6283 7873 9328
0991 2680 3829 5352 6724 8009 9361
1003 2740 3856 5364 6916 8093 9448
1014 2749 3933 5412 6937 8225 9526
1166 2936 4014 5451 7052 8445 9657
1201 2999 4048 5470 7154 8451
1449 3005 4051 5735 7222 8578
1508 3105 4250 6015 7250 8607
1509 3244 4303 6056 7319 8835
1533 3258 4430 6058 7321 8927

DAY - KUIL SERIES Dr No:243
1st Prize Rs.100000/- 267512
2nd Prize Rs.7000/- 66462
3rd Prize Rs.3500/-
06440 09125 21765 39741 50455
61036 65162 76649 79955 96121
4th Prize Rs.200/-
0864 1012 1104 1184 2531 4154 4196
4508 6285 8104
5th Prize Rs.100/-
1099 1150 2911 3359 3686 4503 4895
5111 8741 9711
6th Prize Rs.50/-
0016 1913 3279 4666 6089 7672 9022
0058 2049 3333 4804 6267 7775 9086
0070 2050 3484 4849 6306 7802 9098
0205 2137 3674 4893 6498 7808 9195
0218 2230 3727 4906 6572 7832 9229
0580 2263 3803 5103 6751 7976 9300
1151 2317 3813 5136 6899 8106 9472
1202 2409 3983 5242 6943 8158 9679
1249 2682 4263 5286 6960 8170 9729
1669 2761 4289 5516 6979 8673 9852
1741 2773 4414 5589 7075 8716
1751 2860 4438 5781 7115 8784
1865 3129 4552 5795 7467 8805
1886 3170 4639 5827 7654 8894
1898 3229 4645 6022 7664 8953

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:14/06/24

DAY - ROSA SERIES Dr No:243
1st Prize Rs.100000/- 676176
2nd Prize Rs.7000/- 70514
3rd Prize Rs.3500/-
11949 30007 42400 51499 67855
70748 73759 80037 82206 92229
4th Prize Rs.200/-
0212 1800 2947 3548 3674 4890 6039
8226 8499 9954
5th Prize Rs.100/-
0033 0255 1553 6756 6862 7190 7216
8844 8853 9998
6th Prize Rs.50/-
0135 2010 3776 5137 6608 8010 9556
0241 2044 3914 5235 6636 8062 9628
0549 2065 3960 5246 6673 8119 9650
0562 2100 4356 5332 6887 8234 9746
0877 2180 4374 5407 6927 8268 9899
0894 2284 4620 5440 6950 8411 9903
0902 2477 4636 5832 6979 8522 9914
1081 2612 4651 5904 7058 8698 9926
1176 2667 4714 5958 7319 8810 9931
1253 2698 4805 6037 7322 8842 9976
1314 2791 4823 6210 7413 8931
1587 2978 4952 6384 7567 8986
1662 3003 4955 6391 7655 9060
1695 3547 4980 6576 7668 9488
1871 3677 5110 6578 7764 9507

DAY - DEAR SERIES Dr No:243
1st Prize Rs.100000/- 738879
2nd Prize Rs.7000/- 99245
3rd Prize Rs.3500/-
30245 31116 38689 42376 59635
61418 68265 76468 76620 96220
4th Prize Rs.200/-
0442 0740 1027 2839 4154 4279 4732
5056 7095 7940
5th Prize Rs.100/-
1060 1852 2423 2544 3744 3868 5685
7301 7688 8281
6th Prize Rs.50/-
0024 1843 3191 4397 6385 7980 9287
0047 1870 3193 4653 6495 8064 9327
0288 2039 3246 5010 6671 8078 9338
0417 2053 3262 5242 6739 8283 9416
0477 2060 3400 5265 6820 8323 9586
0541 2336 3604 5489 6904 8409 9640
0631 2375 3626 5575 7091 8754 9785
0635 2499 3650 5688 7139 8799 9852
0907 2535 3683 5902 7415 8868 9876
1023 2556 3900 5958 7445 8885 9932
1066 2638 4081 5990 7450 8934
1155 2696 4192 5999 7726 8996
1232 2742 4202 6124 7885 9015
1727 2990 4243 6255 7932 9094
1787 3076 4371 6289 7935 9112

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:14/06/24

DAY - THANGAM SERIES Dr No:243
1st Prize Rs.100000/- 389738
2nd Prize Rs.7000/- 65946
3rd Prize Rs.3500/-
04903 13091 29292 37600 46897
53360 70738 77362 86501 89561
4th Prize Rs.200/-
0339 0462 1285 1552 2223 3005 3074
6131 8822 9541
5th Prize Rs.100/-
1447 2385 3203 3629 5312 5828 7609
8972 9194 9464
6th Prize Rs.50/-
0070 1597 3287 4324 5738 6760 8492
0173 1702 3364 4337 5771 6766 8748
0210 1828 3403 4593 5798 6980 9104
0266 1851 3466 4612 5802 7246 9129
0330 1866 3497 4616 5952 7254 9345
0406 1872 3548 4626 6097 7452 9412
0604 2105 3593 4724 6198 7474 9488
0660 2132 3632 4915 6214 7838 9662
0933 2733 3723 5170 6217 7934 9703
0970 2787 3866 5190 6369 8006 9736
1251 2891 3946 5206 6419 8033
1404 2930 4003 5350 6571 8120
1420 3082 4016 5371 6608 8153
1520 3222 4128 5394 6638 8350
1554 3231 4200 5578 6649 8403

DAY - VAIRAM SERIES Dr No:102
1st Prize Rs.50000/- 948164
2nd Prize Rs.7000/- 93979
3rd Prize Rs.3500/-
11971 13408 17525 28365 45551
47834 54523 60486 61708 72785
4th Prize Rs.200/-
2398 3860 6311 6700 7411 7588 7981
8174 8872 9707
5th Prize Rs.100/-
0352 3176 3309 3897 5156 8137 9134
9385 9903 9945
6th Prize Rs.50/-
0049 1317 3516 4795 6031 7270 8385
0059 1800 3622 4897 6088 7285 8817
0103 1854 3824 4980 6233 7322 8820
0323 1936 3829 5076 6247 7383 8948
0398 2118 3856 5321 6421 7393 9106
0436 2148 4087 5430 6455 7644 9231
0543 2273 4135 5437 6459 7654 9439
0630 2411 4195 5547 6479 7656 9496
0759 2413 4313 5586 6489 7931 9686
0930 2440 4344 5617 6586 8042 9871
0975 2529 4404 5642 6786 8140
0998 2774 4581 5655 6992 8153
1217 2806 4649 5816 7006 8165
1272 2825 4765 5870 7129 8237
1300 3110 4774 5988 7133 8301

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:14/06/24

DAY - NALLANERAM SERIES Dr No:243
1st Prize Rs.50000/- 259600
2nd Prize Rs.7000/- 33978
3rd Prize Rs.3500/-
00110 17544 32983 34979 47472
61398 68626 79221 83118 93767
4th Prize Rs.200/-
0113 1844 3773 3872 4988 5747 6586
8503 8523 9646
5th Prize Rs.100/-
1140 1776 1914 2647 3276 4006 5601
5700 8351 8623
6th Prize Rs.50/-
0044 1204 2580 4356 5053 7446 9513
0107 1275 2835 4406 5125 7524 9602
0228 1372 2901 4411 5206 7799 9611
0251 1425 2919 4528 5386 7888 9654
0427 1514 3047 4529 5469 7896 9698
0550 1623 3094 4687 5587 8100 9707
0706 1700 3133 4702 5652 8277 9725
0790 1797 3213 4704 5917 8518 9758
0817 2041 3430 4707 6012 8558 9870
0890 2067 3477 4728 6326 8646 9972
0904 2076 3487 4853 6516 8783
0917 2183 3535 4884 6643 8898
0965 2267 3674 4905 6781 9094
1073 2462 3969 4981 6879 9096
1177 2570 4223 5006 7435 9135

DAY - MANI SERIES Dr No:102
1st Prize Rs.50000/- 315326
2nd Prize Rs.7000/- 89158
3rd Prize Rs.3500/-
02170 07334 38185 42242 53711
57714 75735 76110 85870 90805
4th Prize Rs.200/-
0839 1169 2816 2833 3158 5359 6167
7332 8570 9442
5th Prize Rs.100/-
1122 1865 3483 3576 3628 5310 5751
9048 9103 9462
6th Prize Rs.50/-
0097 1800 3100 4871 6389 7533 8869
0116 2038 3303 5071 6560 7679 8922
0253 2095 3572 5093 6562 7707 9003
0350 2181 3627 5191 6628 8034 9084
0454 2275 3652 5248 6832 8168 9406
0500 2340 3717 5525 6875 8169 9437
0724 2414 3799 5683 6999 8195 9605
0858 2418 3914 5692 7057 8271 9696
0927 2633 3955 5844 7156 8286 9769
0942 2740 4106 5853 7169 8323 9821
1270 2842 4299 5953 7227 8398
1449 2865 4555 5968 7351 8433
1468 2869 4672 6037 7430 8569
1530 2937 4804 6292 7467 8636
1762 2963 4870 6307 7530 8642

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:14/06/24

DAY - KUMARAN SERIES Dr No:243
1st Prize Rs.50000/- 926303
2nd Prize Rs.7000/- 74561
3rd Prize Rs.3500/-
06670 11577 18915 38773 61688
76831 80925 89477 92843 96751
4th Prize Rs.200/-
0980 0982 1065 3404 4056 5000 5131
6088 9402 9553
5th Prize Rs.100/-
1125 1153 1608 1831 2012 5336 6896
7189 8024 8414
6th Prize Rs.50/-
0038 2241 3135 4877 6142 7365 9068
0367 2307 3193 4941 6187 7491 9134
0646 2341 3339 5070 6408 7533 9157
0744 2393 3412 5161 6621 7566 9164
0936 2476 3805 5189 6806 7714 9273
1203 2565 3822 5203 6824 7871 9457
1325 2580 3901 5337 6849 7957 9470
1439 2703 4099 5380 6931 7987 9501
1706 2766 4316 5437 6953 8327 9680
1709 2771 4333 5514 7246 8344 9840
1807 2796 4374 5556 7252 8426
1865 2815 4479 5834 7275 8448
1871 2992 4578 5893 7280 8726
1920 3007 4590 5934 7284 8939
1943 3081 4737 5997 7361 8966

DAY - VISHNU SERIES Dr No:243
1st Prize Rs.50000/- 452415
2nd Prize Rs.7000/- 37976
3rd Prize Rs.3500/-
03640 05667 14932 43849 45400
53671 56713 61121 65595 65893
4th Prize Rs.200/-
1358 2230 3104 3184 4460 4843 5498
5690 7424 8083
5th Prize Rs.100/-
0277 0584 0659 1115 2925 3416 4962
7253 8339 8721
6th Prize Rs.50/-
0111 1574 3454 4593 6123 7674 9012
0240 1606 3471 4707 6229 7695 9033
0253 1731 3547 4737 6298 7840 9132
0582 1814 3607 4762 6429 7862 9387
0776 1926 3644 5112 6637 7986 9516
0791 2210 3734 5211 6649 8031 9520
0941 2723 3798 5243 6677 8145 9585
0994 2804 3985 5268 6925 8222 9617
1052 3241 4036 5292 6932 8633 9749
1270 3265 4046 5358 7023 8683 9771
1362 3278 4229 5512 7028 8828
1390 3291 4383 5617 7171 8876
1447 3306 4493 5636 7226 8878
1470 3315 4516 5747 7410 8902
1512 3333 4544 5796 7602 8961

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:14/06/24

SWARNALAXMI SERIES Dr No:243
1st Prize Rs.50000/- 173343
2nd Prize Rs.7000/- 27274
3rd Prize Rs.3500/-
16659 27901 38714 49626 51354
62261 73488 84204 95402 95789
4th Prize Rs.200/-
0815 4225 5166 5662 5912 7813 9049
9603 9628 9998
5th Prize Rs.100/-
0109 0559 1526 2121 2431 2773 5151
5611 5816 9298
6th Prize Rs.50/-
0128 2063 2983 4376 5491 7519 9285
0202 2159 3074 4466 5564 7651 9559
0408 2164 3134 4535 5914 7731 9581
0473 2199 3256 4691 6221 7849 9602
0558 2206 3468 4745 6328 7951 9634
0658 2245 3480 4794 6400 7997 9716
0896 2284 3830 4863 6513 8011 9772
0943 2424 3871 4906 6516 8145 9896
1097 2456 3938 5124 6726 8213 9916
1165 2559 4034 5125 6891 8372 9968
1407 2676 4049 5209 7048 8428
1884 2688 4137 5303 7137 8474
1892 2763 4160 5375 7223 8545
1980 2810 4241 5409 7259 8985
2002 2971 4295 5425 7273 9199

DAY - LION SERIES Dr No:102
1st Prize Rs.50000/- 948139
2nd Prize Rs.7000/- 59849
3rd Prize Rs.3500/-
15413 26559 37542 37864 48527
59136 61537 72491 83171 94375
4th Prize Rs.200/-
0057 1297 1579 2767 2929 3844 5483
6914 7055 7779
5th Prize Rs.100/-
0136 1304 3732 4542 5308 5792 6141
8114 8555 8859
6th Prize Rs.50/-
0093 1478 3057 4512 6190 7646 9265
0118 1581 3083 4598 6275 7690 9310
0161 1647 3116 4647 6338 7778 9373
0272 1742 3137 4946 6516 7905 9454
0485 1851 3159 4967 6602 8213 9487
0503 1865 3459 5438 6651 8265 9537
0626 2044 3524 5469 6723 8306 9552
0661 2051 3560 5490 6891 8462 9596
0690 2264 3706 5571 7057 8578 9842
0784 2445 3830 5660 7232 8627 9894
0847 2502 3925 5765 7278 8683
1021 2678 3938 5799 7514 8827
1201 2809 4030 5945 7528 9040
1206 2815 4249 6098 7568 9205
1425 2956 4362 6136 7571 9251



శుక్రవారం ఇటలీలోని అపులియాలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్తో భేటీ అయిన ప్రధాని మోదీ

# పరస్పర సహకారం

>> జెలెన్స్కీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, పోప్ఫ్రాన్సిస్లతో సమావేశం అయ్యారు. ఈనేతలందరితోనూ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ప్రధానిమోదీ, పోప్ ఫ్రాన్సిస్లు ఇరువురూ పరస్పరం ఆలింగనంచేసుకోవడం అత్యంత అరుదైన సన్నివేశంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఉక్రెయిన్తో ద్వైపాక్షిక సంబంధాలను మరింతగా పటిష్టంచేసుకోవాలని భారత్ కృషిచేస్తోందని ఈసందర్భంగా మోదీ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి స్పష్టంచేసారు. మానవతాదృక్పథంతో వ్యవహరించి శాంతి చర్చల ద్వారానూ, దౌత్యమార్గంలోనే రెండుదేశాలమధ్య శాంతియుత వాతావరణం ఏర్పాటుచేసుకోవాలని భారత్ ఇప్పటికీ విశ్వసిస్తోందని జెలెన్స్కీకి చెప్పారు. ఫ్రాన్స్ అధ్యక్షుడితో జరిగిన సమావేశంలో రక్షణరంగం, అణురంగం, అంతరిక్షం, విద్యారంగం, వాతావరణ కార్యాచరణ, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రా, సంక్లిష్ట టెక్నాలజీల్లో పరస్పరం కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. అనేక అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపైనా వీరిద్దరిమధ్య చర్చలు వచ్చినట్లు విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. అలాగే మొదటిరోజు సమావేశంలోనే ఉక్రెయిన్కు 50 బిలియన్ డాలర్లరుణాన్ని ఇవ్వాలని అమెరికాప్రతిపాదించింది. ఈ మొత్తం రష్యాను స్తంభింపచేసిన ఆస్తులనుంచే ఇవ్వాలని ప్రతిపాదించారు. ప్రారంభ సదస్సులో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని మాట్లాడుతూ దక్షిణ ఇటలీని ఎంచుకోవడానికి ప్రధాన కారణం గ్లోబల్ సౌత్వైపు తమ లక్ష్యం ఉందని తెలియజెప్పడానికేనని అన్నారు. అపులియాలో సదస్సు నిర్వహించడానికి ప్రత్యేక అంశం ఏదిలేదని, అపులియా దక్షిణ ఇటలీ ప్రాంత నగరం అని అందువల్లనే ప్రపంచం చూపు దక్షిణాదివైపు ఉన్న లక్ష్యంతో జీ7 కూటమి సదస్సును ఇక్కడే నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. భారత్ ఇటలీమధ్య ద్వైపాక్షిక బంధం పటిష్టంగా ఉంది. యూరోపియన్ యూనియన్లో రెండు దేశాలమధ్య జరుగుతున్న ద్వైపాక్షిక వాణిజ్యం 15 బిలియన్ డాలర్లవరకూ ఉంటుంది. అలాగే బ్రిటన్, భారత్మధ్య జరిగే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం బ్రిటన్ సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత పూర్తిస్థాయిలో ఒక కొలిక్కి వస్తుందని ఇరు వురునేతలు అంగీకరించారు. బ్రిటన్ప్రధాని రిషిసునక్ప్రధానిమోదీలమధ్య వాణిజ్యం, రక్షణబంధం, పెట్టుబడుల పరంగా పూర్తిస్థాయిలో చర్చలు జరిగాయి.

# నీట్పై విచారణ : కేంద్రం, ఎన్టీయేకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, జూన్ 14:** నీట్పరీక్షలునిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ, కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. ఈ పరీక్షల లీకేజి కేసుకు సంబంధించి సిబిఐ దర్యాప్తు జరిపిం చాలని కోరుతూ దాఖలయిన పిటిషన్పై స్పందించిన సుప్రీం కేంద్రం, ఎన్టీఏలకు నోటీసులు జారీచేసి వివరణ ఇవ్వాలనికోరింది. పేపర్ లీకేజితోపాటు నీట్ అండర్గ్రాడ్యుయేట్ 2024 పరీక్షల్లో అనేకఅవకతవకలు జరిగాయని పిటిషనర్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై కేంద్రం, ఎన్టీయే వివరణ లేకుండా ఏకపక్షంగా సిబిఐ దర్యాప్తునకు ఉత్తర్వులు జారీచేయలేమని వెల్లడించింది. జస్టిస్ సందీప్ మెహతా అధ్యక్షతన ఉన్న బెంచ్ విచారణలో ఎన్టీయే తన జవాబును దాఖలుచేస్తుందని, తాజాగా దాఖలయిన సిబిఐ, సిట్ దర్యాప్తులపైనా ఎన్టీయే స్పందిస్తుందని, రెండువారాల్లోపు స్పష్టమైన వివరణ ఇవ్వాలని నోటీసులు జారీచేసినట్లు న్యాయమూర్తులు తెలిపారు. పిటిషన్ను పరిశీలిస్తామని, ఎక్స్పార్టీ ఉత్తర్వులుఇవ్వలేమని సిబిఐ దర్యాప్తుచేయాలని ఎక్స్పార్టీ ఉత్తర్వులు ఇవ్వాలా అదేనా మీ భావన అని వెకేషన్ బెంచ్ జస్టిస్ విక్రమ్నాథ్ పిటిషనర్ న్యాయవాదిని ప్రశ్నించారు. అంతేకాకుండా బీహార్పోలీసులు ఈ కేసులో దర్యాప్తుప్రగతికి సంబంధించిన నివేదిక ఇవ్వాలని కోరిన పిటిషన్ను కూడా సుప్రీం కొట్టివేసింది. మీ పిటిషన్లలో అన్ని ఆరోపణలు మీరే చేసారు. వారికి వివరణకోసం రెండు వారాలు గడువు ఇచ్చామని, వారి స్పందన తర్వాత విచారణజరుగుతుందని అన్నారు. పరీక్ష రద్దుచేయాలని, సిబిఐ, సిట్ దర్యాప్తుచేయాలని దాఖలయిన అన్ని పిటిషన్లను జులై 8వ తేదీ తర్వాత విచారణచేస్తామని బెంచ్ న్యాయమూర్తులుప్రకటించారు. గతంలోకూడా సుప్రీంకోర్టు పరీక్షలను రద్దుచేయాలని, కౌన్సె లింగ్ప్రక్రియను నిలిపివేయాలన్న పిటిషన్లను కొట్టివేసింది. 1563 మంది అభ్యర్థుల స్కోర్కార్డులను సుప్రీంకు సమర్పించిన తర్వాత నీట్ అండర్గ్రాడ్యుయేట్పరీక్షను రద్దుచేయాలే మని ప్రకటించింది. ఈ అభ్యర్థులు మళ్లీపరీక్షకు హాజుకావాల్సి ఉంటుందని, ఈనెల 23వ తేదీ నిర్వహిస్తామని ఎన్టీయే సుప్రీంకు పిటిషన్ దాఖలుచేసింది. జూన్30వ తేదీ ఈ రీపరీక్ష ఫలితాలు వెల్లడి అయ్యేంతవరకూ కౌన్సె లింగ్ను కొనసాగించాలని సుప్రీంను ఎన్టీయే కోరింది.

## వారం - వర్జ్యం

తేది : 15-06-2024, శనివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
నవమి రా.2.33,
ఉత్తర ఉ.8.13,
వర్జ్యం సా.5.40-7.28,
దు.ఉ.5.41-7.22,
శుభ సమయం : ఉ.7.30-8.20,
సా.7.40-8.15
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** శ్రమపడ్డా ఆశించిన ఫలితం కష్టమే. గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు.

**వృషభం :** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** ముఖ్యమైన వ్యవహారాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సహాయంతో పూర్తి చేస్తారు.

**కర్కాటకం:** బంధువులు నుండి విలువైన సమాచారం అందుతుంది. శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** ఋణాలు తీరతాయి. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. గృహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన మాట పట్టింపులు తొలగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు కొంతర వరకు తీరుతాయి.

**తుల :** కొత్త కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఇంటా బయటా వత్తిడులు పెరిగినా అధిగమిస్తారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం పొందుతారు. కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు.

**మకరం:** మిత్రులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకుంటారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**కుంభం:**పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మీనం :** నూతన వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అరుంధతీరాయ్ ప్రాసిక్యూషన్కు గవర్నర్ ఆమోదం



**న్యూఢిల్లీ, జూన్ 14:** ప్రముఖ రచయిత్రి హక్కుల కార్యకర్త అరుంధతీరాయ్నుప్రాసిక్యూట్చేసేం దుకు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికెసక్సేనా అనుతులు మంజూరుచేసారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టంపరిధిలో ఆమెపై నమోదయిన కేసులో విచారణచేసేందుకు ఢిల్లీ ఎల్జీ సక్సేనా ఆదేశాలిచ్చారు. కాశ్మీర్లో విభిన్న గ్రూపులను రెచ్చగొట్టేవిదంగా కాశ్మీర్ను భారత్నుంచి వేరుచేయడం ఒక్కటే మార్గమని చెపుతూ చేసినప్రసంగాలపై 2010లోనే ఆమెపైకే సులునమోదుచేసారు. అదేవిధంగా కాశ్మీర్ సెంట్రల్యూనివర్సిటీలో అంతర్జాతీయ న్యాయశాస్త్రంప్రొఫెసర్గా ఉన్న షేక్షౌకత్ హుస్సేన్పైనా కేసులు నమోదుచేసారు. న్యూఢిల్లీలోని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్కోర్టు ఉత్తర్వులమేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ దాఖలుచేసారు. సుశీల్పండిట్ అనే కాశ్మీర్ కార్యకర్త 2010 అక్టోబరు 28వ తేదీ ఈ ఫిర్యాదుచేసారు. అరుంధతీరాయ్, షౌకత్హుస్సేన్ ఇద్దరూ కూడా ఆజాది ఒక్కటే మార్గం అన్న థీమ్తో 2010 అక్టోబరు 21వ తేదీ ఎల్టీజీ ఆడిటోరియంలో సదస్సునిర్వహించారు. ఆ సదస్సులో వీరిద్దరూ కూడా రెచ్చగొట్టే ప్రసంగాలుచేసారని, భారత్ నుంచి కాశ్మీర్ణు వేరుచేయడం ఒక్కటే మార్గమని చెపుతూ ప్రసంగాలుచేసారని పండిట్ ఫిర్యాదుచేశారు. ఈసదస్సులతో వీరిద్దరితోపాటు కాశ్మీరీ వేర్పాటువాది సయ్యద్ ఆలిషా గిలానీ, ఢిల్లీ వర్సిటీ మాజీ అధ్యాపకుడు ఎస్ఎఆర్ గీలాని, హక్కుల కార్యకర్త వరవరరావులు కూడాప్రసంగించారు. అయితే ఈముగ్గురూ కూడా చనిపోయారు. వీరి ప్రసంగాలు దేశంలో వేర్పాటువాదాన్ని రెచ్చగొట్టేవిధంగా ఉన్నాయని సుశీల్పండిట్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని 2010 నవంబరులో ఆదేశాలిచ్చింది. 2023 అక్టోబరులో రాజ్భవన్ వీరిని ప్రాసిక్యూట్చేయవచ్చని అనుమతినిచ్చింది. సిఆర్పిసి 196, ఐపిసి 153ఎ, 153బి సెక్షన్లకింద వీరిని విచారించవచ్చని అనుమతులిచ్చింది.

# ఆరుగురు దుర్మరణం

>> గుర్తించారు. ప్రమాద పమయంలో కృష్ణా జిల్లా బంటుమిల్లి వైపు వెళ్తున్న లారీలో డ్రైవ రుతో పాటు 10మంది ప్రయాణికులున్నారు. కంటైనర్ డ్రైవర్తో పాటు ఓ ప్రయాణికు డున్నారు. కర్రలలోడ్తో వెళ్తున్న ట్రాక్టర్ను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు సమా చారం. చేపలు పట్టేందుకు వెళ్తూ వీరంతా ప్రమాదానికి గురైనట్లు పోలీసులు వెల్లడిం చారు.ఈ ఘటనపై కృత్తివెన్ను పోలీసులు కేసు నమోదు చేసారు.మృతుల శవాలను పోస్టు మార్టమ్ నిమిత్తం మచిలీపట్టణం బోధనాస్పత్రికి తరలించారు.ఘోర దుర్ఘటన పట్ల మాజీ సీఎం జగన్ తీవ్ర సంతాపం ప్రకటించారు.పార్టీ తర పున వారిని ఆదుకుంటామన్నారు.ఘటనలో మత్స్యవృత్తికారుల మరణంకలిచివేసిందని, వా రికి అన్నివిధాలుగా అండగా ఉంటామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. ఈ ఘటన పట్ల ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర విచారం వ్యక్తం చేసారు.



# బీభత్సం సృష్టించిన వర్షం

## వాహనాలపై కూలిన చెట్లు

**సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా) జూన్ 14 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలో శు క్రవారం ఈదురు గాలులతో కూడిన వర్షం బీభత ్సం సృష్టించింది. ఈదురు గాలులు, భారీ వర్షంతో ఎక్కడికక్కడే చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో కొద్ది సేపు ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మున్సిపాలిటీ ఆవరణలో ఉన్న చెట్లు, వాటి కొమ్మలు వర్షం కారణంగా ఒక్కసారిగా పడిపోయాయి. ఆ చెట్ల కింద వాటి ఉన్న పలు ద్విచక్ర వాహనాలకు నష్టం కలిగింది. అంతేకాకుండా టౌన్ పోలీస్టేషన్ ఆవరణలో చెట్లు కూలిపోవడమే కాకుండా ఎదురుగా ఉన్న జాతీయ రహదారిపై విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో విద్యుత్‌కు అంతరాయం కలగడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. అలాగే పలు ప్రాంతాల రహదారులపై చెట్లు కూలిపోవడంతో వాహనదారులు, పాదచారుల రాకపోకలకు అంతరాయం కలిగింది.

# ఆక్రమణల తొలగింపుతో పేదలకు న్యాయం

## వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సమీక్ష

**శ్రీకాళహస్తి జూన్ 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఐదేళ్ళ పాటు వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. పాలకుల ఆదాయాలు,అక్రమణలు,దౌర్జాన్యాలు తప్ప ప్రజలు కోరుకునే పాలన అందలేదని ఇక్కడ సుపరిపాలనకుఅ వసరమైన చర్యలు తీసుకుంటున్నామని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన పంచాయతీరాజ్ అతిథి గృహంలో మున్సిపాలిటి, రెవెన్యూ, విద్యుత్, పోలీసు శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో పలు అంశాలను చర్చించినట్లు సమావేశం తరువాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంఎల్‌ఏ సుధీర్‌రెడ్డి వివరించారు.

**నేటి నుంచి అక్రమ ఆక్రమణల తొలగింపు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో రాజీవ్‌నగర్ శాటిలైట్ సిటిని ఏర్పాటు చేసారని ఇక్కడ సుమారు7వేల మంది నిరుపేదలకు 2007లో పట్టాలు ఇస్తే వాటిలో సుమారు 2700 అనర్హులకు ఇచ్చినట్లు 2012లో బయట పడిందన్నారు.వాటి మీద చర్యలు తీసుకోవాలని తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పలుమార్లు జిల్లా రెవెన్యూ అధికారులకు సూచించారన్నారు. కానీ అమలు చేయక పోవటంతో 2019 నుంచి 2024 వరకు అధికారి చేపట్టిన పాలకులు,వారి అనుచరులు విచ్చల విడిగా ఇక్కడ వ్యాపారం సాగించారని పేదల పట్టాలను అక్రమించుకొని జేబులు నింపుకున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.అయితే రాజీవ్‌నగర్‌లో అక్రమ ఆక్రమణలు,కట్టడాలను శనివారం నుంచే తొలగింపు కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించామన్నారు.ప్రభుత్వ ఆస్తుల్ని కాపాడటంలో ఎవరి వత్తిడులకు లోను కాకుండా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో టెండర్ల ముసుగులో ఆస్తులు పరాధీనం చేయటానికి పూనుకున్నట్లు తనకు సమాచారం అందిందని అయితే గత టెండర్లన్నీ రద్దు చేయాలని కొత్తగా



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పక్కన ఆర్‌డిఓ, మున్సిపల్ కమిషనర్

టెండర్లు పిలవాలని ఆదేశించినట్లు సుధీర్‌రెడ్డి తెలిపారు.ఇక ఎక్కడెక్కడ మున్సిపల్ స్థలాలు ఉన్నాయో గుర్తించి 'బోర్డులు ఏర్పాటు చేయాలని' అక్రమణలను అరికట్టాలని సూచించారు.ఇక పన్నుల వసూళ్ళలో మున్సిపల్ సిబ్బంది రాజీ పడవద్దన్నారు. మున్సిపల్ ఆదాయాలకు గండిపడే ఏ ప్రతిపాదన వత్తిడి తాను అంగీకరించనన్నారు.

**శాఖలు సమన్వయంతో పని చేయాలి:** శ్రీకాళహస్తి టెంపుల్ టౌన్. ఇక్కడకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాల్సిన అవసరం ప్రభుత్వ శాఖలపై ఉందన్నారు. కాబట్టి దేవస్థానం, మున్సిపాలిటి,రెవెన్యూ, పోలీసు, విద్యుత్‌శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎంఎల్‌ఏ సూచించారు. నాలుగుమాడావీధుల్లో ఎక్కడా రాజకీయ నాయకుల బ్యానర్లు కానీ ఫ్లెక్సీలు కాని కనబడకూడదన్నారు. వచ్చిన భక్తులు శివయ్యనుధ్యానించాలి తప్ప రాజకీయ నాయకుల ముఖాలు చూస్తూ ఈసడించుకోరాదని అలాంటి వాతా వరణం కల్పించాలని సూచించారు. వచ్చే 1వ తేది నుంచి ఏ ఒక్క బ్యానర్ తనకు కనబడకూడదన్నారు. ఇక కొన్ని ఏజెన్సీలు టెండర్లు పాడుకున్నారని కానీ వారు సొమ్ములు చెల్లించలేదని తన దృష్టికి వచ్చిందనా అలాంటి టెండర్లును రద్దు చేసి మళ్ళీ అనుమతించరాదని ఎంఎల్‌ఏ సూచించారు. తిరుపతి నుంచి వచ్చే టప్పుడు ఎసిసీడ్స్ సర్కిల్ వద్ద గల దేవస్థానం అర్చిపక్కన తన ఫోటో లతో రెండు ఫ్లెక్సీలు కనబడ్డాయని వాటిని తొలగించుటకు తమ కార్యకర్తలకు సూచించామన్నారు.

పట్టణంలో రోడ్లు బాగుండా లని అలాగే వీధి లైట్లు వెలగాలని, మురుగునీటి వ్యవస్థ ప్రక్షాళన చేయాలని కాలువల మీద ఆక్రమణలను నిర్ధాక్షిణ్యంగా తొలగించాలన్నారు.

ఇక మంచి నీటి సరఫరా చక్కగా ఉండాలని సూచించారు. పట్టణా నికి సమీపంలోని తుఫాన్ సెంటర్‌లో మంచినీటి సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. సమావేశంలో శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రవిశంకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబు, పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, తిరుపతి తెదేపా పార్టీ కోశాధికారి కంటారమేష్, పార్టీ నాయకులు రంగినేని చెంచయ్యనాయుడు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## గోవిందరాజస్వామికి పుష్పయాగం



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ ఆద్వర్యంలోని తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం పుష్పయాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు సువాసనల పవిత్ర పుష్పాలతో శ్రీదేవిభూదేవిసమేత గోవిందరాజ స్వామి ఉత్సవమూర్తుల పాదాలను వేద మంత్రాలతో స్పృశింపజేశారు. 12 రకాల సాంప్రదాయ పుష్పాలు, 3టన్నులతో స్వామి వారిని అర్చించారు. ఆలయంలో బ్రహ్మోత్స వాలు ముగిసిన తరువాత స్వామివారికి పుష్పయాగం.

జరిపించడం పరిపాటి. అనం తరం స్వామిఅమ్మవార్లు ఆలయ మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, మేనేజర్ జనార్ధన్‌రెడ్డి, ఎఇఒ మునికృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనలో భారత్ అగ్రగామి

## - తిరుపతిలో బిజెపి నేతలు పూజలు

**తిరుమల, జూన్ 14ప్రభాత వార్తప్రతి నిధి:** భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడవసారి పదవి చేపట్టి భారత్‌ను అగ్రగామి దేశంగా నిలుపుతారని తిరుపతి జిల్లాకు చెందిన బిజెపి నాయకులు ఆకాంక్షించారు. ప్రధానిగా మూడవసారి పదవిచేపట్టిన సందర్భంగా శుక్ర వారం ఉదయం తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మకు వేయికళ్ళదుత్తలతో మొక్కులు చెల్లించుకున్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.చంద్రారెడ్డి, సాంస్కృతిక విభాగం కన్వీనర్‌గుండాల గోపీనాథరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, మురళి, సుబ్రమణ్యంరెడ్డి, చంద్రబాబు, జనార్ధన్‌రెడ్డి తదితరులు కలసి గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.



మోదీకి మరింత పాలన అందించే శక్తిని ప్రసాదించాలని వేడుకున్నారు.

# ఏ పదవి అయినా స్వీకరిస్తా

## - ఆంధ్రప్రదేశ్‌కు మంచిరోజులు
## - ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఐదేళ్ళ తరువాత ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు వచ్చాయని, కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచిపనులు చేస్తుందని ఉండి టిడిపి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు తెలిపారు. తనకు స్పీకర్ పదవి అయినా,ఏ పదవి అయినా బాధ్యతతో స్వీకరించి సేవ చేస్తానన్నారు. తనకు పదవి రాకపోయినా ఉన్న బాధ్యతను నిర్వర్తిస్తానన్నారు. తాను ఇచ్చిన ఫిర్యాదుపై రెండు రోజుల్లో ఎఫ్ఐఆర్ నమోదు అవుతుందని, లేకున్నా తదుపరి ఎలా ముందుకు వెళ్ళాలనేది ఆలోచన చేస్తానన్నారు. ఉండి ఎమ్మెల్యేగా గెలిచిన రఘు రామకృష్ణంరాజు తొలిసారిగా శుక్రవారం తిరుమలకు వచ్చారు. వేకువజామున వేంకటేశ్వరస్వామి అభిషేకసేవలో దంపతులు పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రక్తదానానికి యువత ముందుకు రావాలి

## - ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో రక్తదాన శిబిరం

**మంగళగిరి,జూన్ 14,ప్రభాతవార్త :** విద్యార్థ్ధులు,యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని గుంటూరు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి పిలుపునిచ్చారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ శుక్రవారం "మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్"ను నిర్వహించింది. శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ విద్యార్థులు, ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు.రక్తదానం అంటే ఒక ప్రాణాన్ని కాపాడటమే నని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలన్నారు.రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడం సాధ్యంకాదన్న విషయాన్ని గుర్తించి ఆపదలో ఉన్నవారిని ఆదుకునే లక్ష్యంతో యువకులు రక్తదానం చేయాలన్నారు.ఈ సందర్భంగా సేవాదృక్పదంతో శిబిరాన్ని నిర్వహించి రక్తాని ్న గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి అందజేస్తున్న యూనివర్సిటీ యాజమానా ్యన్ని,స్టూడెంట్స్ అఫైయిర్స్ విభాగాన్ని కలెక్టర్ అభినందించారు.జిల్లా పాలనా వ్యవహారాల్లో బిజీగా ఉన్నప్పటికీ శిబిర ప్రారంభానికి విచ్చేసిన కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి వర్సిటీ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రిజిస్ట్రార్ ఆర్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు.అనంతరం రిజిస్ట్రార్ కలెక్టర్‌కు జ్ఞాపికను బహుకరించి సత్కరించారు.కార్యక్రమంలో గుంటూరు జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్,యూనివర్సిటీ డైరెక ్టర్లు రేవతి బాలక్రిష్ణన్,డాక్టర్ సిద్ధార్థ త్రిపాఠి,అనూప్ సింగ్ సూర్యవంశీ,ఎస్‌ఆర్‌ఎం ఆస్పత్రి వైద్యులు డాక్టర్ అభినయ్ తదితరులు పాల్గొన్నారు.



**- 180మంది రక్తదానం** :ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిబిరంలో 180మంది విద్యార్థులు,ఉద్యోగులు రక్తదానం చేశారు.గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు,సిబ్బంది సేకరించిన రక్తాన్ని ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్‌కు తరలించారు.రక్తదానం చేసిన విద్యార్థులు,ఉద్యోగులకు వర్సిటీ అధికారులు ప్రశంసా పత్రాలను అందజేశారు.



రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న ఆది దంపతులు

# శివయ్య సేవలో పూజలు జరుపుకున్న సాయికుమార్ కుటుంబం

**శ్రీకాళహస్తి,జూన్ 14 ప్రభాతవార్త** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు అతిథుల నుంచి విశేష స్పందన లభిస్తుంది.ఈ నేపథ్యంలో శుక్రవారం ప్రముఖ నటుడు సాయికుమార్, ఆయన తనయుడు సినీ నటుడు ఆది కటుంబసభ్యులతో స్వామి అమ్మవార్ల దర్శనాలకు వచ్చారు. దాంతోఆలయంలో సందడి చోటు చేసుకుంది. ఆది కుటుంబసభ్యులతో కలసి రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. దాంతో ఎఇఓ సతీష్‌మాలిక్ వెంటనే ఏర్పాట్లు చేసారు.సహస్ర లింగేశ్వరుని ఆలయం వద్ద వేదపండితులతో పూజలు జరిపించారు. తరువాత స్వామి అమ్మవార్ల ఆలయంలో దర్శనం చేసుకుని ఆశీర్వచనం పొందారు.

# రక్తదానంతో ప్రాణాలు కాపాడుదాం

## - తిరుమలలో 14మంది రక్తదానం



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** అత్యవసర సమయంలో రోగులకు రక్తం అవసరమైనపుడు అందించేందుకు వీలుగా దాతలు తరచూ రక్తదానం చేయాలని టిటిడి తిరుమల అశ్వనీ ఆస్పత్రి సివిల్‌సర్జన్ డాక్టర్ కుసుమకుమారి తెలిపారు. ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 14మంది యాత్రికులు స్వచ్ఛందంగా తిరుమలలోని అశ్వనీ ఆస్పత్రికి చేరుకుని రక్తదానం చేశారు. వీరందరికీ సర్టిఫికెట్‌లతో బాటు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనం కల్పించారు.

ఆరోగ్యవంతులైన దాతలు రక్తదానం చేసి రోగులకు అవసరమైన ప్రాణదానం చేయాలని కోరారు.

# నేడు ఏఎన్‌యు ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్ 14,ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెల్ఫ్ సపోర్టు కేటగిరిలో భర్తీ చేయనున్న డ్యూయల్ డిగ్రీ ఇంజనీరింగ్ కోర్సులకు నిర్వహిస్తున్న ఏఎన్యూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్ నేడు (శనివారం) నిర్వహిస్తున్నట్లు అడ్మిషన్ల డైరెక్టర్ డాక్టర్ జి.అనిత తెలిపారు. ఉదయం 11 నుంచి 12.30వరకు పరీక్ష జరుగుతుందని తెలిపారు.పరీక్షా కేంద్రాలుగా ఏఎన్యూలోని స్టాటిస్టిక్స్ విభాగం, విజయవాడలోని నలంద డిగ్రీ కళాశాల, విశాఖపట్నంలోని ఎమ్ఎస్ఆర్ఎస్ సిద్ధార్థ కళాశాల్లో ఈ పరీక్షను నిర వ్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.బిటెక్ ప్లస్ ఎంటెక్ డ్యూయల్ డిగ్రీ విధానంలో అడ్మిషన్లు కోసం ఈ పరీక్ష నిర్వహిస్తుండగా పరీక్షకు సకాలంలో దరఖాస్తు చేసుకోలేని వారు నేరుగా తమ ఆధార్‌కార్డు,ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సర్టిఫికేట్‌ను ఆయా పరీక్షా కేంద్రాల వద్దకు తీసుకెళ్ళి సంబంధిత అధికారి అనుమతి తీసుకొని పరీక్షకు హాజరు కావచ్చని డాక్టర్ అనిత సూచించారు. కాగా డ్యూయల్ డిగ్రీ విధానంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరి ంగ్-120, ఎలక్ట్రానిక్స్ అండ్ క మ్యూనికేషన్ ఇంజనీరింగ్ -120, మెకానికల్ ఇంజనీరింగ్,సివిల్ ఇంజనీరింగ్, త్రిపుల్ ఈ 30, డాటా సైన్స్ 60, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్ అండ్ మిషన్‌లెర్నింగ్ 60, సైబర్ సెక్యూరిటీ 60, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్ 40,బ్యాచిలర్ ప్లానింగ్ 40సీట్లు అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు.ప్రస్తుతం వేగంగా అభివృది ్ధ చెందుతున్న రంగాలను పరిగణనలోనికి తీసుకొని గడిచిన ఏడాది నుంచి ఏఎన్యూ ఇంజనీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స్,మిషన్ లెర్నింగ్,సైబర్ సెక్యూరిటీ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉండడంతో ఈ కోర్సులను నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# మంత్రి వీరాంజనేయులుకు గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల వినతులు

**విజయవాడ, జూన్ 14, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు రాష్ట్ర సచివాలయం మరియు వాలంటీర్ శాఖ మంత్రి డోల వీరాంజనేయులును శుక్రవారం ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. నోషనల్ ఇంక్రిమెంట్లు, నాలుగు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకున్న గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులను మొదటి ప్రమోషన్ ద్వారా కనీసం సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్‌కు తగ్గకుండా మార్పు చేయాలని, అరియర్స్ విషయం, అన్ని కేటగిరిల వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, సచివాలయ ఉద్యోగులపై జాబ్ చార్ట్‌కు సంబంధం లేని పనులు తొలగించి పనిఒత్తిడి తగ్గించాలని, సచివాలయం యూనిట్‌గా ఒకే అదికారి ద్వారా సింగిల్ మానిటరింగ్ పద్ధతి అనుసరించాలని, మరణించిన సచివాలయ ఉద్యోగులకు మట్టిఖర్చులు మరియు వారి కుటుంబసభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వారు ల్యాండ్‌టైటిల్లింగ్‌యాక్ట్ తొలగించినందున గ్రామ సర్వేయర్ల పద్ధతి అయోమయంగా మారిందని కోరగా మంత్రి దానికి బదులిస్తూ ఆందోళన అవసరం లేదని రాష్ట్రంలో వారు చేయాల్సిన పనులు ఇంకా మరెన్నో వున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిథులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, మంత్రి డోల బాల వీరాంజనేయులుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధ్యక్షులు గునిపె రాజేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ అజయ్‌కుమార్, కోశాధికారి పాండురంగ, స్టేట్‌వర్కింగ్ ప్రెసిడెంట్ మాదుగుల రాజేష్, ఇతర రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరుద్రకు అండగా నిలిచిన సిఎం చంద్రబాబు

## ఆమె కుమార్తెకు నెలకు రూ.10వేలు పెన్షన్, వైద్యానికి రూ.5లక్షల సాయం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కాకినాడ రూరల్ మండలం రాయుడు పాలెంకు చెందిన గత కొంతకాలం నుంచి వెన్నుమూక సమస్యతో బాధపడుతున్న సాయిలక్ష్మికి ఏపీ సీఎం చంద్రబాబు నెలకు రూ.10వేల ఫించను మంజూరు చేస్తామని, వైద్యసాయం కోసం రూ. 5లక్షలు సాయం చేస్తామని ప్రకటించారు.సాయిలక్ష్మి తల్లి ఆరుద్ర ఆమెను తీసుకుని సీఎం చంద్రబాబు వద్దకు వెళ్ళారు.గత ప్రభుత్వ హయంలో ఆమె తమ కుమార్తె వైద్యం కోసం సొంత ఇంటిని అమ్మేప్రయత్నం చేసారు.అయితే అప్పటి అధికార పార్టీ నేతలు ఆ ప్రయత్నాలు అడ్డుకున్నారు.దాంతో ఆమె అప్పటి సీఎంకు సమస్య చెప్పేందుకు వచ్చారు.అక్కడి సెక్యూరిటీ సిబ్బంది ఆమెను సీఎంను కలిసేందుకు అవకాశం కల్పించలేదు.దాంతో ఆమె తమకు న్యాయం జరుగడం లేదంటూ ఆత్మహత్యకు ప్రయత్నించారు.దాంతో అక్కడి వారు అప్రమత్తమై ఆమెను పోలీసు సెక్యూరిటీతో పంపించివేసారు.చంద్రబాబుకు ఈ విషయాన్ని ఆరుద్ర వివరించి తనకు కుమార్తెకు న్యాయం చేయమన్నారు.కూటమి అదికారంలోకి వచ్చాక ఆదుకుంటామని ఆమెకు వాగ్దానం చేసారు.నేడు ఆరుద్రను,ఆమె కుమార్తెను చంద్రబాబు తన కార్యాలయానికి పిలిపించి,రూ.5లక్షలు వైద్యఖర్చులకు, నెలకు రూ.10వేలు ఫించను అందిస్తామని తెలిపారు.సంబంధిత ఆదేశాల పత్రాలు అందజేసారు.



సిఎం చంద్రబాబుతో ఆరుద్ర,ఆమె కుమార్తె సాయిలక్ష్మి

# యువతకు పెద్దఎత్తున ఉపాధి కల్పనే లక్ష్యం

## - నాడు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామాల రూపురేఖలు మార్చా
## - కెజి నుంచి పిజి వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు : మంత్రి లోకేష్



**అమరావతి, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ వనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూ నికేషన్స్, ఆర్టీజీ శాఖ మంత్రిగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం కల్పించిన సిఎం చంద్రబాబుకు ధన్యవాదాలు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పేర్కొన్నారు. నాడు పల్లె సేవే పరమాత్ముడి సేవ అని భావించి పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా గ్రామాల రూపురేఖలు మార్చానని అన్నారు. ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రిగా అనేక కంపెనీలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించానని అన్నారు. గత అనుభవం నేర్పిన పాఠాలతో ఇపుడు మరింత సమర్ధవంతంగా పనిచేస్తానని లోకేష్ తెలిపారు. యువగళం పాదయాత్రలో కేజీ నుంచి పీజీ వరకు విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొసాన్తనని హామీఇచ్చానని, స్టాన్‌ఫోర్డ్‌లో చదువుకున్న నాకు గ్రామీణ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే అవకాశాన్ని ఒక పవిత్రమైన బాధ్యతగా స్వీకరిస్తున్నానని తెలిపారు.

# తెలుగు ప్రజలకు శుభాలు కలగాలి

## - మోడీ నాయకత్వంలో మరింత సంక్షేమం :ఎంపి సిఎం రమేష్

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు శుభాలు కలగాలని, ప్రధాని మోదీ నాయకత్వంలో దేశంలో ప్రజలకు మరింత సంక్షేమం అందుతుందని ఎంపి సిఎం రమేష్ తెలిపారు. దేశంలో ఎన్‌డిఎ ప్రభుత్వం అన్ని వర్గాలకు మంచి చేస్తుందన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంపిగా గెలిచిన అనంతరం సిఎం రమేశ్ తొలిసారిగా కుటుంబసభుయలతో కలసి శుక్రవారం వేకువజామున శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.



# శ్రీవారి అభిషేకసేవలో మహారాష్ట్రగవర్నర్ బైసే



**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం వేకువజామున మహారాష్ట్ర గవర్నర్ రమేష్ బైసే దర్శించుకున్నారు.ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. శుక్రవారం వేకువజామున శ్రీవేంకటేశ్వరస్వామి అభిషేక సేవలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తెలుగురాష్ట్రాల ప్రజలు సంతోషంగా ఉండాలి

## టిడిపి ఎమ్మెల్యే కూన రవికుమార్

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ప్రముఖులు తెలిపారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం, ఏపిలో కూటమి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తాయ్యాన్నారు. శుక్రవారం విఐపి బ్రేక్‌లో తెలంగాణా ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్‌గౌడ్, టిడిపి ఎమ్మెల్యే కూనరవికుమార్ కటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా పాల్గొన్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

వజ్రాలు ఇచ్చి వంకాయలు కొనుక్కున్నట్లు ఆయుష్షు, ఆరోగ్యం ఇచ్చి ఆశలు తీర్చుకుంటున్నాం.

-జాన్ సావంత్

# వైట్‌కాలర్ నేరాలు

కుల, మత, వర్గ, లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా మన పెద్దలు రాజ్యాంగాన్ని రూపొందించారు. ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు లొంగోలేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మల్చుకుంటారని నాటి రాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుకట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. ప్రధానంగా వైట్‌కాలర్ నేరాలు అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తుంది. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి, అవసరమైన సాక్ష్యాన్ని కోర్టు ముందు ఉంచి నేరాన్ని రుజువు చేయడంలో అధికారులు విఫలమవుతున్నారు. కొన్నిసార్లు పరిస్థితుల ప్రభావం వల్ల దర్యాప్తు సక్రమంగా సకాలంలో ముందుకు నడవకపోతే మరికొన్ని సందర్భాల్లో కేసులు వీగిపోయే విధంగా రికార్డులు తయారు చేస్తున్నారనే ఆరోపణలు ఎంతోకాలంగా వినిపిస్తున్నాయి. అయితే గతంలో కంటే ఇప్పుడు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షలశాతం కొంతపెరిగినా లక్ష్యానికి దూరంగానే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో నిజాయితీగా దర్యాప్తు చేస్తున్న అధికారుల్లో నిరుత్సాహం, నిస్పృహలను పెంచుతున్నాయి. మొత్తంమీద అధికశాతం కేసులు సకాలంలో శిక్షలు వేయించకపోవడం మరికొన్ని కేసులు వీగిపోవడంతో ఈనేరాలు చేసేవారిలో భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. అందుకే మళ్లీమళ్లీ అదే నేరాలకుపాల్పడుతున్నారు. దీంతోపాటు ఎప్పుడో బ్రిటిష్‌కాలంలో ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తయారుచేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. తాజాగా కేంద్ర ప్రభుత్వం కొన్ని సంస్కరణలు తీసుకువచ్చింది. ఆ విషయాన్ని అలాఉంచితే ఉన్న నిబంధనలు, చట్టాలుఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారనేదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా ఎంతమేరకు చిత్తశుద్ధితో వ్యవహరించగలుగుతున్నారనేదే ముఖ్యం. ఏ అండలేని నిరుపేదలు పోలీసు స్టేషన్‌కు వస్తే ఎలావ్యవహరిస్తారో తెలియంది కాదు. దేశంలో బోగస్ ఫైనాన్స్‌కంపెనీలు పెట్టి కోట్లాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లల్లో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారిపోతున్నదేతప్ప నిందితులపై పటిష్టమైన చర్యలు తీసుకున్న సందర్భాలు తక్కువనే చెప్పొచ్చు. కొందరు బాధితులు ఆత్మహత్యలు కూడా చేసుకున్న సంఘటనలు ఎన్నోజరిగాయి. తెలుగు రాష్ట్రాల్లో చూసినా గత పదేళ్లలో దాదాపు ఇరవై నుంచి ముప్పైవేల కోట్ల రూపాయల వరకు ఫైనాన్స్, చిట్‌ఫండ్ కంపెనీలు ప్రజలను మోసంచేసి దోచుకుంటున్నట్లు అనధికార లెక్కలు వెల్లడిస్తున్నాయి. ఇందులో కొన్ని మాత్రమే పోలీసు దృష్టికి వస్తున్నాయి. రికవరీ మాట ఎలాఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఇరవైఐదు లక్షలనుంచి కోట్లాది రూపాయలవరకు మోసం చేసిన ఫైనాన్స్‌కంపెనీల యజమానులు ఎందరో నిర్భయంగా తిరుగుతున్నారు. ఇళ్లస్థలాలు, అపార్ట్‌మెంట్ల అమ్మకాల్లో మోసంచేసిన పెద్దలెందరో ఉన్నారు. అందుకే ఒకరినిచూసి ఒకరు పోటీపడి ప్రజలను మోసంచేసి కోటీశ్వర్లు అయిపోతున్నారు. ఈవిషయంలో బాధితులు కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయసంగతి ఎలాఉన్నా కేసులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడంలేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివిలేదా? లాభం వస్తే మా దగ్గరకు వచ్చేవాడివా అంటూ సవాలక్ష ప్రశ్నలు కురిపించి మళ్లీపోలీసు స్టేషన్ మెట్లెక్కకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు కొన్ని సందర్భాల్లో ఇది పూర్తిగా సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీల్లేదని న్యాయస్థానానికి వెళ్లి వసూలు చేసుకోవాలని సలహాలు ఇస్తున్నారు. అయితే ఇలాంటి ఫిర్యాదులన్నీ నమోదుచేస్తే పోలీసులు వేరే పని చేయలేరనే వాదనను తోసిపుచ్చలేం. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు కూడా పెరిగిపోయాయనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపి బందోబస్తులోనే ఎక్కువసమయం గడిచిపోతున్నది. ఆయా ప్రాంతాల్లో దోపిడీ జరుగుతున్నా అరాచకశక్తులు విజృంభించడంతో పాటు శాంతిభద్రతలు క్షీణించినా పర్వాలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతో ప్రజా సమస్యలు విస్మరించి నేతల సేవవైపే మొగ్గుచూపుతున్నారు. అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు. దీంతో వైట్ కాలర్ నేరాలు పెరగడానికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. నేరగాళ్లలో పోలీసులన్నా, చట్టమన్నా భయభక్తులు సన్నగిల్లిపోతున్నాయి. నిరుద్యోగులను మోసం చేసే దళారులు ఎక్కువైపోయారు. ఉద్యోగం ఇప్పిస్తామని లక్షలాది రూపాయలు వసూలుచేసుకుంటూ పరారు అవుతున్న దగాకోరులు పెరిగిపోతున్నారు. దీంతోపాటు సైబర్ నేరాలకు అదుపు లేకుండాపోతున్నది. దేశవ్యాప్తంగా ఈ యేడాది జనవరి నుంచి ఏప్రిల్‌వరకు దాదాపుఏడులక్షల నలభైవేల కేసులు నమోదైతే, పదిహేడువందల కోట్ల రూపాయలకు పైగా దోచుకున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాల్లో శిక్షలుపడినవారు కూడా బయటకు వచ్చి తిరిగి అదే మోసాలకు తెగబడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు ఈ నేరాల నియంత్రణలో ప్రత్యేకమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

విద్య వల్ల వినయం, వినయం వల్ల వ్యక్తిత్వం, వ్యక్తిత్వం వల్ల ధనం, ధనం వల్ల ధర్మం, ధర్మం వల్ల సుఖం వరుసగా లభిస్తాయి.



మహాత్మాగాంధీ

సమస్య చిన్నదైనా, పెద్దదైనా సకాలంలో చర్య తీసుకుంటే ఎందులోనూ అపజయం అనేది ఉండదు.



సిసి.కాల్టన్

## ప్రజావాక్కు



### ఇల్లలకగానే పండుగ కాదు

**తమకు** ఓట్లువేసి అధికారం అందించిన ప్రజలకోసం ముఖ్యమంత్రి ప్రభుత్వాధినేతగా ఎంతో కష్టపడుతుంటారు. వారికోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుంటారు. నిన్న మొన్నటివరకు జగన్‌మోహన్ రెడ్డి అధికారంలో ఉండి ప్రజల కోసం పని చేసారు. వారికోసం లెక్కలేనన్ని సంక్షేమపథకాలు అమలుచేశారు. అయినా ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. చివరికి అధికారాన్ని కూడా కోల్పోయారు. క ఇప్పుడు చంద్రబాబు వంతు. ఆయన కూడా బాగా కష్టపడతారు. ప్రజల కోసమే పనిచేస్తారు. గతంలో 14సంవత్సరాలముఖ్యమంత్రిగా ఉన్నప్పుడుకూడా చంద్రబాబు బాగాపనిచేశారు. పని రాక్షసుడిగా పేరు తెచ్చుకుని ఆంధ్రప్రదేశ్‌ని అభివృద్ధి చేశారు. ఎంత బాగా పనిచేసినా 2019 ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయారు. ఐదు సంవత్సరాలకు ఎన్నికల జరగడం పార్టీల మధ్య జయాపజయాలుదోబూచులాడటం ముఖ్యమంత్రులు మారు తుండడం జరుగుతుంటుంది. ఈ ప్రక్రియను ఎవరూ ఆపలేరు.

-మిథునం, హైదరాబాద్

### మితిమీరిన అభివృద్ధే కాలుష్యానికి కారణం

మనిషి ప్రకృతి వనరులను అడ్డూఅదుపు లేకుండా కొల్లగొడుతున్న వైనంబాధాకరం. మితిమీరిన అభివృద్ధి పర్యావరణ కాలుష్యానికి కారణమవుతోంది. ఈ కాలుష్యం వల్ల భూమి వేడెక్కుతోంది. భూసారం, క్షయమవడం, అడవులు క్షీణించడం, వందలాదిగా జంతు, వృక్ష జాతులు నశించిపోవడంతో పర్యావరణం హానికరంగా మారుతోంది. తాజాగా 2018 నుంచి 2022 వరకు ఈ మూడేళ్లలో దాదాపు 60 లక్షల చెట్లు వ్యవసాయ భూముల నుంచి అదృశ్యమయ్యాయని శాటిలైట్ మ్యాపింగ్ అధ్యయనం తెలిపింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అందుబాటులో ఉంచాలి

ప్రపంచంలో మరే దేశంలోనూ లేనంతగా యేటా 58 వేల మంది వరకు భారతీయులు పాముకాటుకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకు మూడింతలకు పైగా సంఖ్యలో శరీరభాగాలు చచ్చుపడి, శాశ్వత అంగవైకల్యానికిలోనై జీవచ్ఛవాల్లా మిగులుతున్నారు. వీటిని నివారించాలంటే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో యాంటీవీనమ్ అందుబాటులో ఉంచాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### తొలి సంతకం సంబరం

**ఏపిలో** కొత్తగా కొలువుతీరిన కూటమిసర్కారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు తొలిరోజు నుంచి శ్రీకారం చుట్టింది. తొలి సంతకం మెగా డిఎస్సిపైనే అంటూ ఎన్నికల ప్రచారాల్లో చెప్పిన చంద్రబాబు సిఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. యువత భవితను తీర్చిదిద్దేదిగా డిఎస్సికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులభర్తీపై తొలిసంతకం చేయడంతో డిఎస్సీ కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులుఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఎక్కువగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు, పేదింటి బిడ్డలు ఇంటర్, డిగ్రీ పూర్తికాగానే డిఎడ్, బిఎడ్‌కోర్సుల్లో చేరేందుకు ఆసక్తికరపరుస్తారు. చిన్న వయసులోనే ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందేందుకు ఈ కోర్సులు ఎంతో ఉపయోగపడేవి. కొన్ని యేళ్లుగా డిఎస్సి నోటిఫికేషన్ లేకపోవడంతో పలు పాఠశాలల్లో టీచర్ పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పెరుగుతున్న నిరుద్యోగ పట్టభద్రులు

నిరుద్యోగ పట్టభద్రులు క్రమంగా పెరుగుతున్నారు. వ్యాపారం ప్రారంభించడానికి అనుభవం, పెట్టుబడి సమస్యగా ఉంటోంది. కొన్ని శాఖల్లో డిజిటల్ వ్యవస్థ పూర్తిగా రావడం వల్ల పోస్టులు బాగా తగ్గుతున్నాయి. వ్యవసాయం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈస్థాయిలో నిరుద్యోగులు తగిన భృతి లేక తల్లి దండ్రులకు భారంగా ఉంటూ కొందరు తప్పుడు విధానాలను అనుసరిస్తున్నారు. ఇది అభివృద్ధి చెందిన సమాజంలో జరగ రానిది. పిల్లలపోషణచదువులు భారంగాఅసంతృప్తితో ఉన్నారు. కావున కొత్త కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అర్హత, వయస్సు, విద్యార్హత ప్రకారం కొంత భృతి ఇవ్వడం ఎంతో అవసరం. ప్రభుత్వం దానిని చేయగలదని ఆశిద్దాం.

-బొల్లోజు మేఘానాథ్, విశాఖపట్నం

### గ్రంథాలయాలను తెరిచి ఉంచాలి

గ్రంథాలయాలను ఆదివారం తెరిచి ఉంచాలి. ఆరోజు ఉద్యోగులు, విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్లేందుకు అనువుగా ఉంటుంది. ప్రస్తుతం పోటీ పరీక్షల కొరకు చాలా మంది సిద్ధం అవుతున్నారు. కాబట్టి అధికారులు దీనిని దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత మేర సెలవులు తగ్గించి గ్రంథాలయాలను తెరచి ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆదివారం కూడా గ్రంథాలయాలను తెరిచి ఉంచాలి.

-బి. లక్ష్మీనారాయణ, ససనూరు

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'ధరణి' తిప్పలు తప్పేదెన్నడు?

**గతంలో భూముల విషయంలో జోక్యం చేసుకున్న నేతలు చేతులే కాదు ఇళ్ల వళ్ల కాల్చుకొని ముఖ్యమంత్రి పదవిని చేజార్చుకున్నవారు కూడా ఉన్నారు. అంతెందుకు మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఆర్‌సిపి అవమానకర పరాజం పాలుకావడానికి ప్రధాన కారణాల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు కూడా ఒకటి. అందుకే అక్కడ తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే నిన్న గురువారం ఆ చట్టాన్ని రద్దుచేశారు. భూముల విషయంలో ఏనిర్ణయం తీసుకొన్నా గతంలో జరిగిన పొరపాట్లు వాటివల్ల రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. సమీక్షలు, కాన్ఫరెన్సులంటూ కాలం గడిపితే సమస్యలు మరింత జఠిలమై అసంతృప్తి పెరిగితే ఆ తర్వాత చేయగలిగింది ఏమీ ఉండదు.**

దామెర్ల సాయిబాబ

భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడంతోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి తెలంగాణలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ చట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ ఎంతో మంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో, ఎవరు పరిష్కరిస్తారో తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి ఈ చట్టం అమలులో ఉన్న లోపాలను సరిదిద్ది పరిష్కరించేవైపు అడుగులు వేస్తామని పాలక పెద్దలు హామీ ఇచ్చి, ఒక కమిటీని కూడా నియమించారు. అయినా అవి నేటికీ కార్యరూపం దాల్చలేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌లో వస్తున్న దరఖాస్తుల్లో అధికశాతం ధరణికి సంబంధించినవే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేనాటికి దాదాపు రెండున్నర లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మొన్నటి మార్చినెలలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌తో ఒకటిన్నర లక్షకుపైగా దరఖాస్తులకు పరిష్కారం చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. కానీ మళ్లీ కొత్తగా మరో లక్షకు పైగా దరఖాస్తులు ప్రభుత్వానికి అందినట్లు చెపుతున్నారు. ఇలా నెలల తరబడి భూసమస్యలు పెండింగ్‌లో పడిపోవడంతో దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు వేలాదినుంచి లక్షలాది రూపాయల లంచాలు వసూలు చేసుకుంటున్నారు. వాస్తవంగా రెవెన్యూశాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకతతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారిపోయింది. గతంలోనే ఆనాటి ప్రభుత్వం దృష్టికి కూడా ఈ సమస్యలు వచ్చాయి. వాటిని పరిష్కరించేందుకు ఆనాటి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా, ప్రభుత్వంలో కీలక బాధ్యత వహిస్తున్న ఉన్నతాధికారి ఒకరు మోకాలొడ్డడంతో ఎక్కడవేసిన గొంగళి అక్కడేఅన్నట్లుగా తయారైంది. సంస్కరణలు, చట్టాలు ఏవితెచ్చినా అవి ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణ సాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా? వారికి ఆ మేరకు నైపుణ్యం ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు తేవాలి. అంతేకాదు ఈ నూతన చట్టాల వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయా? అవి ఎవరు పరిష్కరిస్తారా? తదితర కోణాల్లోకూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చే ముందు రాబోయే సమస్యలగూర్చి అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడేకాదు గతపాలకులు కూడా ఎన్నో చట్టాలు చేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. దశాబ్దాల తరబడి వేలాదికేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. వాస్తవంగా భూముల విషయంలో నిజాం కాలం నుండి పటిష్టమైన చట్టాలు లేవనే చెప్పొచ్చు. తెలంగాణ ప్రాంతంలో 1936నుండి రికార్డ్స్ ఆఫ్ రైట్స్ నిర్వహించడం ప్రారంభించారు. నైజాం పరిపాలనలో హక్కులరికార్డు

ఒక్క మాట

నిర్వహణ కోసం భూమిహక్కుల రికార్డు చట్టం 1346 ఫస్లీలో రూపొందించారు. ఆ తర్వాత హైద రాబాద్ రాష్ట్రంలో భూహక్కుల రికార్డు రెగ్యులేషన్, 1358ఫస్లీ పేరుతో మరో చట్టాన్ని తెచ్చారు. ఇలాఎన్నో మార్పులు చేర్పులు చేస్తూ 1971లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూమి హక్కులు పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేశారు. ఇన్ని చేసినా కచ్చితమైన రికార్డు తయారు చేయలేకపోయారనే చెప్పొచ్చు. అందుకే ఇప్పటికీ దేవుళ్ల భూములతోసహా వేలాది ఎకరాలు ఆక్రమణకు గురైనా ఏమీ చేయలేని నిస్సహాయక స్థితి. శాసనసభలో కూడా ఎన్నోసార్లు ఈవిషయం చర్చకు వచ్చింది. భూముల విషయంలో రాజుల మధ్య కొంతకాలం, జాగీర్దారుల మధ్య కొంతకాలం, ఆ తర్వాత భూ కామందుల మధ్య, చివరకు వారిపై తిరగబడ్డ సన్నజనం కూడా ఈ పోరాటంలో పాలుపంచుకున్నారు. నక్సలిజం ఆవిర్భావానికి, ఇప్పటికీ కొనసాగడానికి ప్రధాన సమస్యల్లో భూమి ఒకటనేది నిర్వివాదం. అధికారంలో పార్టీలు మారినప్పుడు వారి ఆలోచణా ధోరణి మారినప్పుడల్లా చట్టంలో మార్పులు చేసుకుంటూపో తూనే ఉన్నారు. కానీ ఇప్పటికీ ఏ కేటగిరిలో ఎంత భూమి ఉన్నది? ప్రభుత్వ భూమి ఎంత? అటవీ భూములెన్ని? ఎవరి ఆధీనంలో ఉన్నాయి? స్పష్టమైన లెక్కలు ప్రభుత్వం వద్ద లేవనిచెప్పొచ్చు. ఇక పోడు భూముల సమస్య రావణ కాష్ఠంలా రగులుతూనే ఉన్నది. వాటి పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నట్లు పాలకపెద్దలు చెప్తున్నాఅవి ఆచరణకు నోచుకోవడంలేదు. ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ఈ భూ వివాదాలకు మూలం పట్వారీ వ్యవస్థ అనే ఆరోపణతో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ఆ వ్యవస్థను రద్దు చేసినా ఆజాద్యం ఇప్పటికీ ఆగలేదని చెప్పొచ్చు. భూరికార్డుల నిర్వహణలో అధునాతనమైన పరిజ్ఞానాన్ని వినియోగించి పట్టాదారు పాసు పుస్తకాల జారీలో జాప్యాన్ని నివారించడం భూపరిపాలనలో అవినీతిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ చట్టాన్ని తీసుకురావడం వాస్తవమే కావొచ్చు. ఏకగవాక్ష ప్రధానంగా భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, పట్టాల జారీ అన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలను చట్టంలో పొందుపరిచారు. ఇది తప్పులు లేకుండా పొరపాట్లు జరగకుండా అమలైతే రైతులకు ఎంతోమేలు జరుగుతుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఆధార్‌కార్డులో ఒక నెంబర్ పొరపాటు పడినా, పేరులో ఒక అక్షరం పొరపాటున వచ్చినా నెలలతరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులున్నాయి. కొందరు ఉద్యోగులు చేసిన పొరపాట్లకు అమాయక రైతులు భారీమూల్యం చెల్లించుకొంటున్నారు. గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకువచ్చారు. గతంలో వందల్లో అయిపోయేపని ఇప్పుడు ఏకంగా వేలేకాదు, లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయి. ఫలితంగా అవినీతి ఏ మాత్రం తగ్గలేదు. రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న బాగోతం పరిశీలించినా అక్కడ దళారులు ఏ రూపంలో ఉన్నారనే విషయం ఆప్రాంత ప్రజలందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఇప్పటికైనా పాలకులు ఈ విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తమ చుట్టూ ఉన్న భజనపరులతో కాకుండా ఇతర ఏజెన్సీల ద్వారా తెప్పించుకోగలిగితే నిజాలు తెలుస్తాయి. గతంలో భూముల విషయంలో జోక్యం చేసుకున్న నేతలు చేతులే కాదు ఇళ్లు ఒళ్లు కాల్చుకొని ముఖ్యమంత్రి పదవిని చేజార్చుకున్న వారు కూడా ఉన్నారు. అంతెందుకు మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఆర్‌సిపి అవమానకర పరాజయం పాలుకావడానికి ప్రధాన కారణాల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు కూడా ఒకటి. అందుకే అక్కడ తెలుగుదేశం, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే నిన్న గురువారం ఆ చట్టాన్ని రద్దుచేశారు. భూముల విషయంలో ఏనిర్ణయం తీసుకొన్నా గతంలో జరిగిన పొరపాట్లు వాటి వల్ల రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో ఆలోచించి అడుగులు వేయాలి. సమీక్షలు, కాన్ఫరెన్సులంటూ కాలం గడిపితే సమస్యలు మరింత జటిలమై అసంతృప్తి పెరిగితే ఆ తర్వాత చేయగలిగింది ఏమీ ఉండదు. ●

# పవన విద్యుత్ తయారీలో మన చోటెక్కడ?

దుంగ జయరామ్

ప్రపంచ పవన దినోత్సవం అనేది పవన శక్తి ప్రాముఖ్యత, ప్రపంచ ఇంధన అవసరాలను పరిష్కరించడంలో వాతావరణ మార్పులను తగ్గించడంలో దాని సామర్థ్యం గురించి అవగాహన పెంచడానికి జూన్ 15న జరుపుకునే వార్షిక కార్యక్రమం. పవన శక్తిని శుభ్రమైన పునరుత్పాదక, స్థిరమైన శక్తివనరుగా ప్రోత్సహించడం ఈ రోజులక్ష్యం. పవనశక్తి ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియపరచడం ఈనేపథ్యం. విండ్ టర్బైన్ అనునది విద్యుత్తుని తయారుచేసే యంత్రం. దీని వలన చాలా లాభాలున్నాయి. పర్యావరణానికి ఎలాంటి హాని కలగదు. గాలి ద్వారా మాత్రమే పనిచేస్తుంది. గాలి దీని రెక్కల మీదుగా ప్రవహించడం వల్ల జనరేటర్ తిరగడం వలన వచ్చే విద్యుత్ బ్యాటరీలో స్టోర్ చేసి ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా ఆంప్లిపై చేసి గ్రిడ్‌కి తరలిస్తారు. ఇలా ఉత్పత్తి చేసిన విద్యుత్‌ను పవన విద్యుత్ అంటారు. ఆఫ్‌షోర్ విండ్ టర్బైన్లు విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి కదిలే గాలి శక్తిని ఉపయోగిస్తాయి. భారతదేశంలో పవన విద్యుత్ అభివృద్ధి డిసెంబరు1952లో ప్రారంభమైంది. విశిష్టపవర్ ఇంజినీర్ అయిన మానెక్లాల్ సంకల్‌చంద్ థాకర్ దేశంలో పవన శక్తిని వినియోగించే అవకాశాలను అన్వేషించడానికి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌తో కలిసి ఒక ప్రాజెక్టు ప్రారంభంతోమొదలైంది. భారతదేశంలో పవన శక్తి ఒక ముఖ్యమైన పునరుత్పాదక ఇంధన వనరుగా అభివృద్ధి చెందుతోంది. పవన క్షేత్రాలలో ఏర్పాటు చేయబడిన విండ్ టర్బైన్ల ద్వారా పవనశక్తి ఉత్పత్తి అవుతుంది. మనదేశంలో విద్యుత్ తయారీకి అవసరమైన ఇంధనాలకు డిమాండ్ పెరుగుతోంది. పునరుత్పాదకశక్తి వనరులు క్షీణిస్తున్నాయి. మనదేశంలో విద్యుత్, ఉత్పత్తి, గ్రామీణ విద్యుదీకరణ, వ్యవసాయ అనువర్తనాలు, పారిశ్రామిక, వాణిజ్య వినియోగం, ఉద్యోగ కల్పన, ఆర్థికవృద్ధి వంటి అనేక ఉపయోగాలు పవనశక్తి వలన కలుగుతున్నాయి. పవన శక్తిని వినియోగించుకోవడానికి భారతదేశానికి మంచి సామర్థ్యం ఉంది. నిరంతరం పెరుగుతున్న విద్యుత్‌ధరలకు శాశ్వత కవచం లాంటిది. అన్నిసాంప్రదాయక విద్యుత్ ప్రాజెక్టులలో పవన విద్యుత్ తయారీకి తక్కువ వ్యయం అవుతుంది. విద్యుత్ శక్తి చౌకైన



మూలం. నిర్వహణ, కార్యాచరణ ఖర్చులు తక్కువ. భారతదేశంలో పవన శక్తిని ఉత్పత్తి చేయడానికి 800 కంటే ఎక్కువ పవన విద్యుత్ ప్లాంట్లు స్థాపించబడ్డాయి. భారతదేశంలో పవన శక్తి సామర్థ్యం చాలాపెద్దది. గ్లోబల్ విండ్‌ఎనర్జీ కౌన్సిల్ ప్రకారం మనదేశంలో పవనశక్తి ఉత్పత్తిఖర్చు ఇతర సాంప్రదాయక విద్యుత్ వనరులతో పోలిస్తే 40శాతం తక్కువగా ఉంది. ఇటీవలి అంచనాప్రకారం స్థూల పవనశక్తి సామర్థ్యం 100 మీటర్ల ఎత్తులో 302 గిగావాట్ నేల మట్టానికి 120 మీటర్ల ఎత్తులో 695.50 గిగావాట్లుగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా చైనా, యునైటెడ్ స్టేట్స్ తరువాత మూడవ అతిపెద్ద పునరుత్పాదకఇంధన దేశంగా మనదేశం అవతరించింది. దేశంలో పవన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఇటీవలి సంవత్సరాలలో గణనీయంగా పెరిగింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశంలో పవన శక్తి ద్వారా ఉత్పత్తి చేయబడిన విద్యుత్ పరిమాణం 71,814 మిలియన్ యూనిట్లు. 30 జూన్ 2023 నాటికి దేశం వ్యవస్థాపక పవనశక్తి ఉత్పత్తి సామర్థ్యం 43,773 మెగావాట్లు ఉంటే 31 మార్చి 2024 నాటికి మొత్తం వ్యవస్థాపించిన పవన విద్యుత్ సామర్థ్యం 45.887గిగావాట్లుగా ఉంది. 2029-30 నాటికి 99.9 గిగావాట్లకు పెరిగే అవకాశంఉంది. 2022-23 సంవత్సరానికిగాను ప్రధాన పవనశక్తిని ఉత్పత్తిచేసే రాష్ట్రాలుగా ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్, తమిళనాడు, తెలంగాణలున్నాయి. కాప్26లో ప్రధానమంత్రి చేసిన ప్రకటనకు అనుగుణంగా 2030 నాటికి శిలాజరహిత వనరుల నుంచి 500గిగావాట్లు స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని సాధించడానికి కేంద్ర నూతన, పునరుత్పాదక విద్యుత్‌శక్తి మంత్రిత్వశాఖ కృషి చేస్తోంది. ఇందులో పవన విద్యుత్ సామర్థ్యం కూడా కలిసి ఉంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ ఆథారిటీ ఇచ్చిన 'రిపోర్ట్ ఆన్ ఆప్టిమల్ జనరేషన్ కెపాసిటీ మిక్స్ ఫర్ 2029-30 వెర్షన్ 2.0ప్రకారం 2029-30 చివరి నాటికి పవనవిద్యుత్ స్థాపిత సామర్థ్యం 99,895గిగావాట్లుగా అంచనా వేశారు. ఇది పర్యావరణ అనుకూలమైనది. పవన విద్యుత్ ఎటువంటి కర్బనఉద్గారాలను ఉత్పత్తిచేయదు. దీంతో గ్రీన్హౌస్ ప్రభావానికి దోహదం చేయదు. మారుమూల ప్రాంతాలు లేదా బలహీనమైన గ్రిడ్‌ఉన్నప్రాంతాల్లో పవనశక్తిని బ్యాటరీలను ఛార్జ్‌చేయడానికి ఉపయోగించవచ్చు. బలమైన ఆధార పడదగిన గాలులు ఎక్కువ సమయంలో అందుబాటులో ఉండే చోటమాత్రమే పవనయంత్రాలు బాగా పనిచేస్తాయి. ●

# ప్రభుత్వంలో అన్నీ కుటుంబ పార్టీలేనా?



జి. ఇందిర

ఈ సంవత్సరం అంటే 2024న జరిగిన పార్లమెంట్ ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. వీటి ప్రత్యేకత ఏంటి? ఇదివరకు కూడా జరిగాయి కదా అనుకోవచ్చు. కానీ కారణాలు వేరు. మొదట్లో అంటే భారతదేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఈ దేశంలో ఎన్నికలు లౌకిక రాజకీయ సిద్ధాంతపరంగా జరగేవి. రానురాను ఆ లౌకిక రాజకీయ తప్పు దారులు తొక్కటం వల్ల కాంగ్రెస్ ప్రభుత్వంలోని అవినీతి కుంభకోణాల వల్ల 2014 ఎన్నికలలోప్రధాని మోడీ ఆధ్వర్యంలోని బిజెపి ప్రభుత్వం వచ్చింది. అది హిందూత్వ సిద్ధాంతాన్ని ముందుకు తేవటంలో సఫలీకృతం అయింది. 2019 ఎన్నికలు జాతీయ వాదాన్ని పునరుద్ధరించాయి. లౌకికవాదులు హిందూత్వ సిద్ధాంతం దేశంలోని మెజారిటీ హిందూపరంగా నడుస్తుందనీ మైనారిటీలకు అన్యాయం జరుగుతుందని వాదిస్తారు. మైనార్టీలు చిన్న చూపుకు, వివక్షకు లోనవుతున్నారు అనేది వారి వాదనలోని ముఖ్యాంశం. ఈసారి పట్టుబట్టి బిజెపి సిద్ధాంతానికి విరుద్ధంగా, మోడీకి విరుద్ధంగా ఏకమై గట్టిపోటీ ఇచ్చారు. బిజెపి తమను తాము ఎక్కువగానే ఊహించి, ఈసారి ఎలాగైనా 545 సీట్లు ఉన్న పార్లమెంటులో నాలుగు వందలకుపైగా తెచ్చుకోవాలి అని టార్గెట్ పెట్టుకుంది. అన్నిసీట్లు ఒకపార్టీకి వస్తే అది రాజ్యాంగంలో ఎన్ని మార్పులైన తేవచ్చు. ఎన్ని బిల్లులైనా ప్రతిపక్షాల ప్రమేయం లేకుండా పాస్‌చేయవచ్చు. ప్రజాస్వామ్యం అంటేనే ప్రతిపక్షం, పాలక పక్షం. ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్యమే ఉండదు. అలాంటప్పుడు ప్రతిపక్షం అంటూ అడుగంటిపోతే పాలకపక్షం నిరంకుశంగా ప్రవర్తించడానికితావుంది. అందుకేనేమో ఈ 2024 ఎన్నికలలో ప్రజలు దగ్గరదగ్గరగా పాలకపక్షం అయిన బిజెపికీ, ప్రతిపక్షం అయిన ఇండియా కూటమికి ఇంచుమించుగా ఒకే స్థాయిలో వారి ఓటుతో గెలిపించారు. అందుకే ఈసారి ఎన్నికల్లో 'ప్రజాస్వామ్యం గెలిచింది' అని అందరూ ముక్త కంఠంతో అంటున్నారు. ఈసారి ఎన్నికలలో ప్రధాని మోడీ రెండు అంశాలను తెరపైకి తెచ్చారు. వాటిలో ఒకటి అవినీతి, రెండవది కుటుంబ రాజకీయాలు. మనదేశంలో చాలా రాజకీయ కుటుంబాలు ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్రాలన్నింటిలోనూ వారసత్వ కుటుంబ రాజకీయాలే. కుటుంబ రాజకీయాలు అంటే ఒక కుటుంబంలో వారే ప్రముఖంగా ఉండి, పగ్గాలు వారి చేతులోనే ఉంచుకుని పార్టీని నడిపి



స్తారు. ఇది ఒక రకంగా అప్రజాస్వామికం. ఎందుకంటే రాజకీయ పార్టీలు అనేవి, కుటుంబాలకు అతీతంగా, ఉన్నత ఆశయాలతో రాజకీయాలలో ఉండాలనే వ్యక్తులతో స్థాపించబడాలి. నడపబడాలి. మీరే ఆలోచించండి. స్వాతంత్ర్యం రాకపూర్వం, కాంగ్రెస్‌పార్టీ కొంతమంది ఆలోచనాపరమైన వ్యక్తులతో స్థాపించబడింది. అది ఒక సంస్థగా ఉండేది. అది అప్పటిలో రాజకీయాలు చేసిన బ్రిటిష్‌వారితో పోరాడి, నిస్వార్థంతో, సమైక్య ధృక్పథంతో ఉండేది. మరి ఇప్పటి కాంగ్రెస్ అలావుందా? అప్పటిలో కాంగ్రెస్ సంస్థాగతమైనది. ఇప్పుడు అది ఒక రాజకీయ పార్టీ. అన్ని రాజకీయ పార్టీలలో ఉండే లొసుగులే దానిలోనూ ఉన్నాయి. మన దేశంలో కుటుంబపార్టీలలో జాతీయ కాంగ్రెస్‌తో మొదలుకుని ఇంచుమించూ అన్ని రాష్ట్రాలలోనూ ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వై.యస్. ఆర్‌సిపి, టిడిపి, తమిళనాట డిఎంకె, కర్ణాటక జెడియస్, మహారాష్ట్రలోని శివసేన, యన్‌సిపి, ఉత్తరప్రదేశ్‌లోని ఎస్పీ, బిఎస్‌పి, సిజెపి, ఆర్‌సిడి బీహార్‌లోని ఆర్‌జెడి, బెంగాల్‌లోని టియమ్‌సి, వగైరా చాలా పార్టీలు రాజకీయ కుటుంబాలు నడిపేవే. అవినీతి, కుటుంబ పాలన అనే అస్త్రాలను ప్రధాని మోడీ వాడినప్పటికీ వాటి ప్రభావం ఈ ఎన్నికలలో తక్కువే. చివరికి మోడీ ఈ విషయాన్ని గ్రహించి హిందూత్వ సిద్ధాంతాన్ని తెరపైకితెచ్చారు. కానీ మీరే ఆలోచించండి. ఈ కుటుంబ రాజకీయాలు ఎంత మన రాజకీయ వ్యవస్థలో కూరుకుపోయి ఉన్నాయి. అంటే చివరికి ఇప్పుడు ఏర్పడిన మోడీసర్కార్ (3.0)లో కుటుంబ పార్టీల బలం చాలా ఉంది. తెలుగుదేశం పార్టీ, చిరాగ్ పాశ్వాన్ పార్టీ అయిన యల్‌జెపి, జయంత్ చౌదరి (చౌదరీ చరన్‌సింగ్ మనవడు) పార్టీఅయిన ఆర్.ఎల్.డి అన్నీకుటుంబ రాజకీయ పార్టీలే. వాటి మద్దతుతోనే మోడీ మూడవసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇదే విడ్డూరం. అంతేకాదు, అవినీతిలో కూరుకున్న అనేకులను బిజెపి తమ పార్టీలోకి ఆహ్వానించింది. వారిని అక్కున చేర్చుకోవడంతో అవినీతిపై ఉక్కుపాదం మోపుతుంది మా ప్రభుత్వం అనటం కొంతవరకు హాస్యాస్పదమైనది. ఈ ఎన్నికలలో విపక్షాలు అనేక కష్టాలను అంటే అంగ, అర్థబలాలు లేక ఎదుర్కొన్నప్పటికీ పాలకపక్షం వారిని ఇబ్బందులకు గురి చేసినప్పటికీ, ప్రజల మన్ననలను ఒకింత గెలుచుకున్నాయి. మేముకూడా పాలక పక్షానికి దీటుగా విజయం సాధించాము అనేలాగా సీట్లు తెచ్చుకున్నాయి. ఆ దర్జా వారికి ప్రజలు కల్పించారు. అందుకే నిజమైన ప్రజాస్వామ్యం సమతుల్యమైన ప్రభుత్వం ఏర్పడ్డాయి. ఏదిఏమైనా ప్రధాని మోడీ పరిపాలనలో దిట్ట. రామమందిరం అయోధ్యలో కట్టించడం కానీ, ఆర్టికల్ 370ని రద్దు చేయడం కానీ ప్రధాని మోడీ వల్లే జరిగాయి. ఇకపై మోడీప్రభుత్వం అన్ని రాజకీయపార్టీలను సంప్రదించి దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళుతుందని ఆశిద్దాం. ●



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



### లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారానికి
# న్యాయవాదులు కృషి చేయాలి
### జూనియర్ సివిల్ జడ్జి కె. బాల కోటేశ్వరరావు



**తుని, జూన్ 14, ప్రభాతవార్త**
లోక్ అదాలత్ ల ద్వారా కక్షిదారుల కేసులు సత్వర పరిష్కారానికి న్యాయవాదులు కృషి చేయాలని తుని సివిల్ కోర్టు జడ్జి కె. బాల కోటేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా కోర్ట్ ఆవరణలో బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు, పోలీస్ శాఖ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 29 నిర్వహించే నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కేసులు సత్వర పరిష్కారానికి న్యాయవాదులు తమ వంతు కృషి చేయాలన్నారు. సివిల్ కేసులు పరిష్కారానికి కక్ష్యదారులకు న్యాయవాదులు సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో బార్ కౌన్సిల్ ప్రతినిధులు, న్యాయవాదులు, తుని సర్కిల్ పరిధిలోని తుని తొండంగి కోటనందూరు, రౌతులపూడి పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

### మంత్రి కందుల దుర్గేష్‌కు
# అడుగడుగున జనం నీరాజనం
### జనసేన పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ గజమాలతో స్వాగతం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూన్ 14 ప్రభాతవార్త**
రాష్ట్ర మంత్రివర్యులు, జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ కు అడుగడుగునా జనం నీరాజనాలు పట్టారు. జనసేన ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, గజమాలతో పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. నిడదవోలు ఎమ్మెల్యేగా విజయం సాధించి, రాష్ట్ర మంత్రివర్గంలో చోటు సంపాదించిన తర్వాత మొట్టమొదటిసారిగా జిల్లా పర్యటన రావడంతో అడుగడుగుల జనం నీరాజనాలు పెట్టారు. మహిళలు ఉత్సాహంతో హారతులు ఇచ్చి దీవెనలు అందించారు. మంత్రి కందుల దుర్గేష్ చాలా సొంత నియోజకవర్గం నిడదవోలు నుంచి ఊరేగింపుగా విజ్జేశ్వరం కాటన్ బ్యారేజి మీదుగా బ్రిడ్జి మీదగా ధవలేశ్వరం చేరుకుని అక్కడ నుంచి ఊరేగింపుగా రాజమండ్రి చేరుకున్నారు. రాజమహేంద్రవరం ఆల్కట్ తోట, కోటిపల్లి బస్టాండ్, డీలక్స్ సెంటర్, తాడితోట, చర్చ్ సెంటర్, నందం గన్ని రాజు సెంటర్ తదితర ప్రాంతాల్లో జనసేన పార్టీ శ్రేణులు మంత్రి కందుల దుర్గేష్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ డా. మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూన్ 14 ప్రభాతవార్త**
రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ నూతనంగా మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా రాజమహేంద్రవరంకు శుక్రవారం చేరుకోవడం జరిగింది. స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందచేసి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యటక పరంగా జిల్లాలో అవకాశం ఉన్న పలు అంశాలపై కలెక్టర్ తో మంత్రి కందుల దుర్గేష్ చర్చించడం జరిగింది. మంత్రిని కలిసి పుష్ప గుచ్చం అందచేసి అభినందనలు తెలిపిన వారిలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి ఉన్నారు







## సంక్షేమం,అభివృద్ధి సియం చంద్రబాబుతోనే సాధ్యం
### మొదటి సంతకంతోనే అయిదు హామీలు అమలు
### చంద్రబాబు పాలనా దక్షతకు ఇదే నిదర్శనం
### కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, జూన్ 14, (ప్రభాతవార్త) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మొదటి సంతకంతోనే అయిదు హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుదని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నారా చంద్రబాబునాయుడు, నూతన మంత్రివర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు..ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని అందులో భాగంగా ఎన్నికల ప్రచారంలో నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలకు తొలుతగా నిరుద్యోగ యువతను ఆదుకునే విధంగా మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసి 16 వేల పైచిలుకు ఉద్యోగాలు ఇవ్వనున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడం అంటే నాడు నేడు పేరుతో రంగులు వేసి జగన్ సర్కార్ లా దోచుకోవడం కాదని వారికి అవసరమైన ఉపాధ్యాయులను నియమించడమని వివరించారు. ప్రజల ఆస్తులు దోచుకోవడానికి జగన్ వేసిన పక్కా ప్లాన్ అయిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తూ రెండో సంతకం చేయడం చంద్రబాబు ప్రజల ఆస్తులను కాపాడారన్నారు. రూ.3000 పెన్షన్ ఇస్తానని అవ్వా,తాతలను మోసం చేసి వెయ్యి రూపాయలు పెంచడానికి అయిదేళ్ళు సమయం తీసుకున్న జగన్ పాలన కాదని ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ ని రూ.4 వేలు చేస్తూ మూడో సంతకం చేశారని అన్నారు. హామీ ఇచ్చిన మేరకు ఏప్రిల్ నెల నుంచి వెయ్యి రూపాయలు పెంచి వచ్చే జూలై నెలలో ఏడు వేల రూపాయలు తెలుగుదేశం ప్రభుత్వం అందిస్తుందని గుర్తుచేశారు. 2019లో అధికారంలోకి రాగానే అన్నా క్యాంటీన్లను రద్దు చేసి పేదోడి కడుపు మీద కొట్టి జగన్ వారి ఉసురు పోసుకున్నారని మరలా పేదలకు రూ.5కే కడుపు నింపేందుకు అన్నాక్యాంటీన్ లను పునరుద్ధరణ చేస్తూ నాలుగో సంతకం చేసిన చంద్రబాబునాయుడు పేదల పాలిట దేవుడయ్యాడని తెలిపారు .స్కిల్ సెన్సెస్ పై ఐదో సంతకం చేసి దానికి అనుగుణంగా పరిశ్రమలు తెచ్చేందుకు పాటుపడుతున్నారని అన్నారు. జగన్ పాలన అయిదేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని దాన్ని చక్కదిద్దేందుకు అహర్నిశలు కష్టపడాల్సిన భాద్యత తమ ప్రభుత్వంపై ఉందని సత్యానందరావు వివరంచారు. మోసాలు, అవినీతి, అక్రమాలతో అయిదేళ్ల పాలనతో జగన్ పై విసుగెత్తిపోయిన ప్రజలు వైసీపీని పాతాళానికి తొక్కారని దానికి నిదర్శనమే ఈ ఎన్నికల ఫలితాలని అన్నారు. గత అయిదేళ్లలో కొత్తపేట నియోజకవర్గంలో ఇసుక,మట్టి దోపిడీ,అవినీతి అరాచకాలు,భూకబ్జాలు పేట్రేగిపోయాయని,విచ్చలవిడి గంజాయిని అరికట్టాలనే కనీవినీ ఎరుగని రీతిలో చరిత్రలో లేని విధంగా భారీ మెజారిటీని ప్రజానీకం తనకు అందించిందని అందుకు తగ్గట్టుగా పాలన సాగిస్తామని సత్యానందరావు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు మెగా డిఎస్సీపై తొలి సంతకం చేయడం పట్ల నిరుద్యోగులు, అలాగే రూ.4000 పెన్షన్లు వచ్చే నెల నుంచి ఇవ్వడం పట్ల వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభి రామారావు, కరుటూరి నరసింహారావు, మెర్ల గోపాలం, పడాల బలి కొండారెడ్డి, మేడపాటి కాసురెడ్డి, ఆకుల శ్రీనివాస్, సిద్దంశెట్టి శ్రీనివాస్, జక్కంపూడి వెంకటస్వామి, కాసా విజయ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

**కోనసీమ జిల్లా బ్యూరో జూన్ 14, ప్రభాతవార్త**
రక్త దానం చేసి ప్రాణదాతలు కావాలని స్థానిక కిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావు పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పుర స్కరించుకొని రక్తదాన శిబిరాన్ని కిమ్స్ ఆస్పత్రి లో కిమ్స్ విద్యార్థులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రతి ఒక్కరు ప్రాణదాతలుగా నిలవాలని ఆయన సూచించారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవ సంద ర్భంగా కిమ్స్ మెడికల్ కాలేజి ఆసుపత్రిలో కిమ్స్ వైద్య కళాశాల విద్యార్థులు రక్తదానం చేశార న్నారు.. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బా రావు వైద్య కళాశాల విద్యార్థు లను అభినందించారు. రక్త నిధి కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి ఎస్ శర్మ మాట్లాడుతూఅన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని తద్వారా ఆపదలో ఉన్న వారికి పునర్జన్మను ప్రసాదించవ చ్చునన్నారు. బాధితులకు రక్తం ఇవ్వడం అభినందనీయమ న్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం యువత స్వచ్ఛంధంగా ముందుకు రావలసిన అవసరం ఉందన్నారు తలసేమియా జన్యుపరమైన రక్త రుగ్మత వ్యాధని సరైన చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకరంగా మారుతుందన్నారు. జిల్లాలో తలసేమియా వ్యాధితో బాధప డుతున్నారని వారందరికీ ఇరవై నుంచి నెల రోజులలోపు రక్తం అవసరమవు తోందని వారందరి ప్రాణాలు నిలవాలంటే రక్తం ఎంతో అవసరమని తెలిపారు. రక్తం అవసరమై ఆపదలో ఉన్న వారికి మాత్ర మే రక్తం విలువ తెలుస్తుందని పేర్కొన్నా రు. రోడ్డు ఆక్సిడెంట్లు ఇతరత్రా సమ యాలలో రక్తం సకాలంలో అందక ప్రాణాలు కోల్పోయన సందర్భాలు ఉ న్నాయని తెలిపారు ఆరోగ్య వంతులైన వారు ప్రతీ మూడు నెల కొకసారి రక్తదా నం చేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో పాల్గొనడం సమాజం పట్ల వారికున్న బాధ్యతకు నిదర్శనమన్నా రు. ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ శాస్త్ర వేత్త కార్లె లాండ్ స్టీనర్ జ్ఞాపకార్థం మరియు గౌరవార్థం జూన్ 14న రక్తదాన శిబిరాలు ప్రపంచవ్యా ప్తంగా నిర్వహిం చడం జరుగుతో%శీ%దన్నారు. ఎక్కువ పర్యాయాలు రక్తదానం చేసిన చేసిన వారిని ఈ సందర్భంగా సత్కరించు కోవడం జరుగుతుంద న్నారు లా%శీ%డ్ స్పినర్ రక్త వర్గీకరణ చేసిన మహెూన్న తమైన వ్యక్తన్నారు ఆయన పుట్టిన రోజైన జూన్ 14 న ఈ రక్త దాన కార్యక్రమాలు చేపడు తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ వైద్య కళాశాల వైద్యులు దివ్య జ్యోతి, ప్రసన్న తదితరులు పాల్గొ న్నారు.



### ఐదు సంతకాలతో ప్రజా రంజక పాలన
# ప్రారంభించిన సిఎం చంద్రబాబు
### హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట/గండేపల్లి జూన్ 14 (ప్రభాతవార్త):**
ఓటు బ్యాంకు రాజకీయాలకు స్వస్తి చెప్పి ప్రజల జీవితాలలో వెలుగులు నింపేందుకే ఐదు సంవత్సరాల పరిపాలన సాగుతుందనడానికి నిదర్శనం ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజలకు, సామాన్యులకు, విద్యార్థులకు, అందరికీ మేలు చేకూరే విధంగా ఆయన చేసిన ఐదు సంతకాలు అని జ్యోతుల నెహ్రూ జగ్గంపేట పార్టీ కార్యాలయంలో హర్షం వ్యక్తం చేశారు. ముందుగా మొట్టమొదటి సంతకం మెగా డిఎస్సి పై పెట్టి 16 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం లక్ష్యంగా పెట్టడం జరిగిందని రెండవ సంతకం ప్రజలందరినీ భయభ్రాంతులకు గురి చేసిన ల్యాండ్ టైటిల్ ఆక్ట్ రద్దు చేసే విధంగా పెట్టడం జరిగిందని మూడో సంతకం గా సామాజిక పెన్షన్లు 4000 రూపాయలు వృద్ధులకు వితంతువులకు, 6000 రూపాయలు దివ్యాంగులకు, 15వేల రూపాయలు మంచానికి పరిమితమైన వారికి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుని సంతకం పెట్టడం జరిగింది. నాలుగవ సంతకం అన్నా క్యాంటీన్ పేదలకు ఐదు రూపాయలకే అన్నం పెట్టేందుకు గత ప్రభుత్వంలో అమలు చేసిన పథకాన్ని మళ్లీ పునరుద్ధరించేందుకు పెట్టడం జరిగిందని ఐదవ సంతకం వృత్తివిద్యా నైపుణ్య శిక్షణ పథకం పై పెట్టడం జరిగిందని తెలిపారు. ఇదేవిధంగా ఐదు సంవత్సరాలు మేనిఫెస్టోలో పొందుపరిచిన అన్ని పథకాలను అమలు చేయటమే కాకుండా రాష్ట్రాన్ని పేదరికం లేని రాష్ట్రంగా తీర్చి దిద్దుతామని అన్నారు. చంద్రబాబు నాయకత్వంలో మంచి అనుభవం కలిగిన వ్యక్తులతో పాటు యువతకు అవకాశం కల్పించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే మంత్రి వర్గాన్ని కూర్పు చేయడం జరిగిందని అన్నారు. తనకు మంత్రి పదవి కన్నా తన నియోజకవర్గానికి ఆయన ఇచ్చిన నాలుగు హామీలు విద్య, వైద్యం, త్రాగునీరు, సాగునీరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాల్లో జరిగిన అవినీతిని టిడిపి జనసేన బిజెపి నాయకుల కలయికతో కమిటీని వేసి నిజ నిర్ధారణ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా చేస్తానని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాఠం శెట్టి రవి, అన్నవరం రాము, గల్లా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## నవ్యాంధ్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం
### ప్రత్తిపాడు నియోజకవర్గ యువత అధ్యక్షులు కీర్తి సుభాష్



**శంఖవరం జూన్ 14 ప్రభాతవార్త**
రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి నవ్యాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దగల సమర్థుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని ప్రతిపాడు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కీర్తి వెంకట సుభాష్ పేర్కొన్నారుశంఖవరం మండలం వజ్ర కూటం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ పై తొలి సంతకం. చేయడంపై నియోజకవర్గ ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా సూచనల మేరకు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేపట్టి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుభాష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నవ్యాంధ్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న వెంటనేమెగా డీఎస్సీపై తొలి సంతకం చేసి 16,347 టీచర్ పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకోవడం తో నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారుప్రజల ఆస్తులకు భద్రత కల్పించేందుకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేయడంతో రైతుల కళ్లలో ఆనంద భాష్పాలు వెల్లువెత్తాయన్నారు పెన్షన్లు రూ.4వేలకు పెంచుతూ మూడో సంతకం చేయడంతో అవ్వ తాతలు మా పెద్ద కొడుకుగా నిండు నూరేళ్లు వర్ధిల్లాలి అంటూ దీవిస్తున్నారని అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై 4వ సంతకం చేయడంతో అర్ధాకలితో అలమటిస్తున్న నిరుపేదలు మా కడుపులు నింపుతున్న నువ్వు చల్లగా ఉండాలన్నారు నైపుణ్య గణనపై ఐదో సంతకం చేసి నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భరోసా ఇచ్చారన్నారులి .ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ప్రత్తిపాడు నియోజవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా హృదయపూర్వక అభినందనలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కేళంగి బుచ్చిరాజు , సకురు విష్ణుమూర్తి కేళంగి సూర్యారావు , శ్రీపతి వెంకటరావు ,మాజీ సర్పంచ్ కండిపిల్లి సూర్యనారాయణ ,వాసంశెట్టి సూర్యనారాయణ కీర్తి మురళి మాజీ ఎంపీటీసీ మోర్త ప్రకాశరావు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ మనం అధికారంలోకి వస్తాం: మాజీ సిఎం జగన్

## - రాజ్యసభలో మన నాయకుడు విజయసాయిరెడ్డి,లోక్‌సభలో మిథున్‌రెడ్డి
## - పార్లమెంటులో మనకు మంచి బలం ఉంది. వైఎస్సార్సీ ఎంపిలతో సమావేశమైన జగన్



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మళ్ళీ మనం అధికారంలోకి వస్తాం, ఈ విషయంలో మన అధైర్యపడవద్దు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. నాలోను, మీలోను పోరాట పటిమ ఉంది,నా వయస్సు చిన్నదే నాతో పాటు మీకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో వైకాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్య, లోకసభల సభ్యులతో సమావేశమయ్యారు. ఉభయ సభలో కలిపి మనకు 15 మంది ఎంపీలున్నారు. సమస్యలపై పోరాడటానికి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా పాటు అనేకంశాలపై కేంద్రంపై వత్తిడి చేయడానికి ఈ సంఖ్య చాలునన్నారు. 14 నెలల పాదయాత్ర చేసాను దేవుడు దయ వల్ల అన్ని రకాల పోరాటాలు చేసే శక్తికుడా ఉందని గుర్తు చేసుకున్నారు. టీడీపీ విషప్రచారాలతో ఓటర్లు భయభ్రాంతులకు లోను చేసి మనకు దూరం చేసింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తీసుకుని వచ్చింది.. కాని సరిగ్గా ఎన్నికల సమయంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఒక భూతంలా చూపి టీడీపీ కూటమి పార్టీ విప్రచారం చేసాయి, నిజంగా ఈ చట్టాన్ని తీసుకుని రావాలంటే అంత సులభమైన విషయం కాదన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15వేల మంది సర్వేయర్లును నియమించడం వల్లే సాధ్యపడే పరిస్దితులు వచ్చాయి. భూమి కొనాలన్నా, అమ్మాలన్నా, మోసాలకు ఎలాంటి ఆస్కారం లేని పరిస్దితులు ఈ చట్టం వల్ల వస్తాయన్నారు. చరిత్రలో తొలిసారిగా భూపత్రాలకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుందన్నారు. ఈ పత్రాల విషయంలో తప్పులు జరిగితే సదరు వ్యక్తికి ప్రభుత్వమే పరిహారం ఇస్తుందన్నారు. టీడీపీ వాళ్ళ మద్దతు పలికిన చట్టాన్ని ఇప్పుడు వాళ్ళే తీసేస్తామంటున్నారు. వారు చేస్తున్న రాజకీయాలు ఎలా ఉంటాయో దీని బట్టే తెలుస్తుందన్నారు. పార్లమెంటు టీడీపీ 16 మంది సభ్యులుంటే మనకు 15 మంది ఉన్నారు. పార్లమెంటులో మన పార్టీ బలీయంగానే ఉంది. మన ఎవ్వరు ఏమీ చేయలేరు. రాజ్యసభలో విజయసాయిరెడ్డి, లోక్‌సభలో మిధున్‌రెడ్డి నాయకుడిగా కొనసాగుతారు. ఎంపీలంతా కలసి చర్చించుకుని అడుగులు ముందుకు వేయండి. మన పార్టీ ప్రతిష్టతను కాపాడండని జగన్ అన్నారు.




# చిత్తశుద్ధిలో చంద్రబాబుకు ఎవరూ సాటిలేరు

## - టిడిపి జాతీయ కోశాధికారి, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్
## - ఆంధ్రాలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుపట్ల న్యాయవాదుల హర్షం
## - జగ్గయ్యపేటలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

**జగ్గయ్యపేట, జూన్ 14, ప్రభాతవార్త :** చెప్పింది చెప్పినట్లు చేయటంలో, పేదల కష్టాలను పట్టించుకోవటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు గల చిత్తశుద్ధి మరెవరికీ లేదని టిడిపి జాతీయ కోశాధికారి, స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం చంద్రబాబు చిత్రపటానికి టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజగోపాల్ పాలభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రజలకిచ్చిన ఐదు కీలకమైన హామీలను బాధ్యతలు స్వీకరించిన మరుక్షణమే అమలుచేస్తూ సంబంధిత ఫైల్స్ పై సంతకాలు చేశారన్నారు. ఇదే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం నుండి ప్రజలకు మంచిచేసే మరెన్నో నిర్ణయాలు భవిష్యత్‌లో రానున్నాయన్నారు. నిరుద్యోగుల కుటుంబాల్లో ఆశలు చిగురించాయని, వారంతా ఎంతో సంతోషంతో ఇలాంటి శుభగడియల కోసం ఇంతకాలంగా నిరీక్షిస్తున్నారని అన్నారు. అలాగే ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుతో ప్రజలు తమ ఆస్థులు, భూములు భద్రంగా ఉన్నాయనే ధీమాతో ఆనందిస్తున్నారన్నారు. కాగా జగ్గయ్యపేట మండలంలోని బండిపాలెం గ్రామం నుండి వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానానికి గ్రామ మహిళలు పాదయాత్రచేసి శ్రీరాం తాతయ్య, కేశినేని శివనాథ్‌ల గెలుపుకు మొక్కుతీర్చుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దుచేయటంపట్ల జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కేక్‌కట్‌చేసి వేడుక చేశారు. బార్ అధ్యక్షులు అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో స్థానిక బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొని చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి దామాల సంతోష్, నేతలు మెట్టెల ఆంజనేయులు, బి వెంకట్రామయ్య, అన్నెపాగ కాంతారావు, వై ధనుంజయ, రాయపూడి శ్రీనివాసరావు, మార్కపూడి నాగేశ్వరరావు, ఎం కృష్ణయ్య, గోనెల వెంకటేశ్వర్లు, భిక్షమయ్య తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# గేదెలను ఢీకొన్న పేపర్ వ్యాన్ ఇద్దరు వ్యక్తులు, రెండు గేదెలు మృతి

**సంగం జూన్ 14 ప్రభాతవార్త** సంగం మండలం ముంబాయి రహదారిలో దువ్వూరు వద్ద జాతీయ రహదారిపై వేకోజామున పేపర్ వ్యాను రెండు గేదెలు ఢీకొట్టింది. సంగం వైపు వెళుతున్న సమయంలో ఈ సంఘటన జరిగినట్లు తెలిపారు. ఈ సంఘటనలో నాగరాజు అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మార్గ మధ్యంలో డ్రైవర్ శ్రీనివాసులు కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అలాగే రెండు గేదెలు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# దుర్గమ్మ సేవలో రాష్ట్ర మంత్రులు



మంత్రి పయ్యావుల కేశవ్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, జూన్ 14, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను శుక్రవారం పలువురు రాష్ట్ర మంత్రులు దర్శించుకున్నారు. రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, ఎస్ సవిత, ఆనం రామనారాయణరెడ్డి లు దుర్గమ్మ ను దర్శించుకోటానికి ఆలయానికి రాగా వారికి ఆలయ ఇఒ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏరా ్ట్లు చేశారు. అనంతరం వారికి దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మను దర్శించుకోటానిక భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శుక్రవారం సందర ్భంగా తరలివచ్చిన భక్తజనానికి త్వరితంగా దర్శనమయ్యేలా ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు. భక్తులు దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యార్జిత సేవల్లో పాల్గొన్నారు.

**- నృత్యకౌశలంతో అలరించిన కళాకారులు:**

దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా శుక్రవారం విశాఖపట్నం తునికి చెందిన దర్పన్ నాట్య అకాడమికి చెందిన కళాకారులు కూచిపూడి నృత్యప్రదర్శనతో భక్తులను అలరించారు. అకాడమికి చెందిన సిహెచ్ వరలక్ష్మి దేవి శిష్యబృందం మహాగణపతిం, చక్కనితల్లికి చాంగుభళా, నమస్తేస్తు, అంబాష్టకం తదితర

# ఎందుకు సిగ్గుపడాలి

## - వైఎస్సార్సీ పరాజయంపై రోజా ట్వీట్



**అమరావతి, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** గడిచిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీ ఘోర పరాజయంపై తాజా మాజీ మంత్రి రోజా శుక్రవారం తొలిసారిగా స్పందించారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. చెడు చేసి ఓడిపోతే సిగ్గుపడాలి.. కానీ మంచి చేసి ఓడిపోయాం... ఈవిషయంలో ఎందుకు సిగ్గుపడాలి..అంటూ సంచలన కామెంట్ చేశారు. గౌరవంగా తలెత్తుకు తిరుగుదాం.. ప్రజల గొంతుకై ప్రతిధ్వనిద్దాం.. అంటూ ఆమె తన పార్టీ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. రానున్న రోజుల్లో వైఎస్సార్సీ రాష్ట్రంలో సమస్యలపై ముందుకు వెళ్లాలని, ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయనున్నామని పేర్కొన్నారు.

# మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి కొలను పార్థసారధి



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గృహనిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి కొలను పార్ధసారధి శుక్రవారం రాత్రి సచివాలయంలోని గృహనిర్మాణ శాఖకు చెందిన తన చాంబర్‌లో బాధ్యతలను స్వీకరించారు. వేదమంత్రోచ్చరణల నడుమ ఆయన తన మంత్రిత్వశాఖ కార్యాలయంలో ప్రవేశించారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన అనంతరం కొలను పార్ధసారధి తన చైర్‌లో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మంత్రిత్వ శాఖల బాధ్యతలను అత్యంత సమర్ధవంతంగా నిర్వహిస్తానన్నారు గృహనిర్మాణాలను త్వరగా పూర్తి చేసి అందిస్తామన్నారు. టిడ్కో ఇళ్ళు అందరికి అందిస్తామన్నారు. నిర్మాణ సగంలో ఉన్న ఇళ్ళు పూర్తి చేసి అందిస్తామన్నారు. మీడియాకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. పౌరసరఫరా శాఖను అత్యంత బాధ్యతతో నిర్వహిస్తామన్నారు. రేషన్ పంపిణీతో సహా అన్ని విధాలుగా తమ శాఖా పరంగా కృషి చేస్తామన్నారు. విలేకరుల కనీస హక్కులు, హౌస్‌సైట్స్. బీమా సదుపాయం. వైద్యసేవల విస్తృతిని అమలు చేస్తామన్నారు. వారి రక్షణకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పార్ధసారధి గతంలో కాంగ్రెస్ పార్టీ హయంలోను మంత్రిగా పనిచేసారు. 2019 - 24 మధ్య ఆయన అధికార పార్టీ ఎంఎల్ఏ పనిచేసారు. మంత్రి పదవిని ఆశించి భంగపడ్డారు. ఆ అసంతృప్తితో ఆయన టీడీపీలో చేరారు. మంత్రి హమీగా తీసుకుని టీడీపీలోకి వచ్చిన ఆయన అనుకున్నది సాధించారు.

# హాట్ టాపిక్‌గా మారిన డాక్టర్ హరికృష్ణ ట్వీట్

## - ఆరోగ్యశ్రీతో ఎంతో మందికి సేవలు
## - పుట్టపర్తి డాక్టర్‌కు ప్రశంసల వెల్లువ



మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో డాక్టర్ హరికృష్ణ

**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన పేషీలో కీలక అధికారిగా పని చేసిన అనంతపురం జిల్లాకు చెందిన డా. హరికృష్ణ తాజాగా సోషల్ మీడియాలో చేసిన ట్వీట్ హాట్ టాపిక్ అవుతోంది. ఎటుచూసినా ఇది చర్చనీయాంశంగా మారింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి స్పెషల్ సెక్రెటరీగా హరికృష్ణ పని చేసేవారు. సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్యశ్రీ, జనరల్ గ్రీవెన్స్, ఓవర్ సీస్ కోఆర్డినేషన్ వంటి విషయాలకు ప్రత్యేక ఇన్‌చార్జ్‌గా వ్యవహరించేవారు. స్వతహాగా చిన్న పిల్లల డాక్టర్ అయిన ఆయన సోషల్ మీడియాలో కూడా యాక్టివ్‌గా ఉండేవారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు చెందినవారు డాక్టర్‌ను సంప్రదిస్తుండేవారు. ఎవరైతే నిజంగా ఆరోగ్య రీత్యా ఇబ్బంది పడుతూ.. ఖర్చు పెట్టలేని పరిస్థితుల్లో ఉన్నారోవారికి ఆరోగ్య శ్రీ ద్వారా, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేతనైన సాయం డా. హరికృష్ణ, ఆయన సిబ్బంది చేసేవారు. ఆయన సీఎంఓలో కీలక పొజిషన్‌లో ఉన్న విషయం తెలుసుకున్న పలువురు హీరోల అభిమానులు తమ దృష్టికి వచ్చిన అనేక కేసులను డా. హరికృష్ణకు ట్యాగ్ చేసేవారు. ఆయన కూడా ఎవరు ఏమిటి అని చూడకుండా అర్హులైన వారికి సహాయం చేసేందుకు ఏ మాత్రం వెనుకాడేవారుకాదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో వైఎస్. జగన్ ప్రభుత్వం పూర్తిగా తప్పుకున్నట్లైంది. ఇందులో భాగంగా డాక్టర్ హరికృష్ణ కూడా తన పదవీ కాలం పూర్తి అయిన క్రమంలో ఎమోషనల్ అవుతూ ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ ఇలా ఉంది.. నమస్కారం ఇంత కాలం వైఎస్. జగన్ కేస్ ద్వారా వీలైనంత ఎక్కువ మందికి సహాయం అందించడానికి మాకున్న పరిధిలో మా శాయా శక్తుల అహర్నిశలు కృషి చేశాం. మా పదవీ కాలం ముగియడం ద్వారా ఇకపై ఈ వేదిక ద్వారా సేవలు అందించలేమని తెలియజేస్తున్నాం. ఆపదలో ఉన్నవారికి ఎంతటి అర్ధరాత్రి అయినా ఆపన్నహస్తం అందించాలని తపించిన మా టీంకు ఎప్పటికీ రుణపడి ఉంటాం. మా మీద నక్కమంతో ఎంతో మంది నిస్సహాయుల పరిస్థితిని మా దృష్టికి తెచ్చి వారికి సహాయం అందజేసే అవకాశాన్ని అదృష్టాన్ని మా కందించిన సహృదయులకు అన్ని పార్టీల కార్యకర్తలకు ముఖ్యంగా అందరూ తెలుగు సినిమా హీరోల అభిమానులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను జై హింద్ అంటూ ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు.

జూనియర్ డాక్టర్‌గా అవిశ్రాంత పోరాటం :

డాక్టర్ హరికృష్ణ ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం స్వస్థలం. కొత్తచెరువులో 2000 నుంచి 2005 వరకు చిన్న పిల్లల డాక్టర్‌గా ఎంతో సేవలు అందించారు. పుట్టపర్తి ప్రాంత వాసులే కాకుండా పెనుకొండ, హిందూపురం వాసులు సైతం వైద్యం కోసం డాక్టర్ హరికృష్ణ వద్దకు వచ్చేవారు. డాక్టర్ హరికృష్ణ క్లినిక్ కిటకిటలాడేది. తక్కువ ఫీజులతో వైద్య సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారు. డాక్టర్ హరికృష్ణ చదువుకునే రోజుల్లోనే జూనియర్ డాక్టర్ల అసోషియేషన్‌లో కీలక భూమిక పోషించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నప్పుడు హైదరాబాద్‌లో జూనియర్ డాక్టర్ల అసోషియేషన్ తరుపున వైద్యుల కోసం, వైద్యుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు నిర్వహించారు. కర్నూలు జిల్లాకు చెందిన మాజీ మంత్రి దివంగత శోభా నాగిరెడ్డి అక్క కుమార్తెను డాక్టర్ హరికృష్ణ వివాసం చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో మాజీ మంత్రి శోభానాగిరెడ్డి కుటుంబ సభ్యులతో మంచి సంబదాలు కొనసాగిస్తూ వచ్చారు. జూనియర్ డాక్టర్ల అసోషియేషన్‌లో కీలకంగా పని చేసినప్పుడు వైఎస్. కుటుంబంతో కూడా సంబంధాలు ఏర్పడ్డాయి. ఆ తర్వాత కాల క్రమేనా వైఎస్. షర్మిల పాదయాత్రలోనూ, వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలోనూ, డాక్టర్ హరికృష్ణ చురుగ్గా పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత డాక్టర్ హరికృష్ణ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా సీఎంఓలో కీలక అధికారిగా బాధ్యతలు అప్పగించారు. అందులో భాగంగా ఆరోగ్యశ్రీ, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర అత్యవసర వైద్య సేవలు ప్రజలకు వేగంగా తగిన రీతిలో అందించేందుకు హరికృష్ణ నేతృత్వంలోని బృందం చర్యలు తీసుకునే విధంగా అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది.

# టీచర్ నుంచి హోం మంత్రిగా..

## వంగలపూడి అనితకు అభినందలన వెల్లువ

**విశాఖపట్నం, ప్రభాతవార్త** మూడు జిల్లాల మంత్రి వంగలపూడి అనితకు హోం మంత్రి పదవి వరించింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రులకు శుక్రవారం శాఖ కేటాయించారు. బుధవారం చంద్రబాబుతోపాటుగా 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమ ంలోనే పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనితను హోం మంత్రిత్వ శాఖను కేటాయించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలోను మహిళలకో హోం మంత్రి పదవి దక్కగా, చంద్రబాబు నాయుడు కూడా హోం మంత్రిగా మహిళనే నియమించారు. మరోవైపు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి ఈ మంత్రి వర్గంలో పదవి దక్కించుకున్న ఏకైక ఎమ్మెల్యేగా వంగలపూడి అనిత నిలిచారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఎంతో మంది సీనియర్ నేతలు ఉన్నప్పటికీ, పార్టీ పట్ల ఆమె చూపిన విధేయతకు చంద్రబాబు మంత్రి పదవిని కేటాయంచారు. ఈ సారి ఏకంగా హోం మంత్రిని చేశారు. వంగలపూడి అనిత ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ రాజకీయాల్లోకి వచ్చారు. 2014కు ముందు టీడీపీతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2014 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2014 నుంచి 2019 వరకు పాయకరావు పేట ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అధిష్టానం ఆమెను పాయకరావుపేట నుంచి కొవ్వూరుకి పంపింది. అయితే 2019 ఎన్నికల్లో ట్రోలింగ్ ఎదుర్కొన్నా వెనక్కి తగ్గలేదు. దీంతో 2004 ఎన్నికల్లో టీడీపీ పాయకరావుపేట నుంచి మరోసారి వంగలపూడి అనితకు అవకాశం ఇచ్చింది. ఈ ఎనికల్లో అధినేత నమ్మకాన్ని నిలబెడుతూ రికార్డు విక్టరీ కొట్టారు. వంగలపూడి అనిత స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులను కలుపుకుని వెళ్లి 2024 ఎన్నికల్లో పాయకరావుపేట అసెంబ్లీ స్థానం నుంచి 43,727 ఓట్ల తేడాతో గెలిచి చరిత్ర సృష్టించారు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి మంత్రివర్గంలో చోటు దక్కించుకోవడమే కాకుండా హోం మంత్రిగా నియమితులయ్యారు. దీంతో రాష్ట్ర ప్రజలు హోం మంత్రి వంగలపూడి అనితకు అభినందనలు తెలిపారు.

# జూలై 22న పార్లమెంట్‌లో పూర్తిస్థాయి కేంద్రబడ్జెట్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త :** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్ర అంచనా బడ్జెట్‌పై కసరత్తు జరుగుతోంది. ఈ వార్షిక అంచనా బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ జూలై 22వ తేదీన పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టే అవకాశం ఉందని తెలియవచ్చింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సీనియర్ సెక్రటరీ ఒకరు వెల్లడించిన వివరాల ప్రకారం పార్లమెంటరీ వర్షా కాల సమావేశాలు జూలై 22 నుండి అగస్టు 9వ తేదీ మధ్య జరిగే అవకాశం ఉంది. మొదటి రోజున పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టి, తదుపరి చర్చిండానికి సమయం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

పార్లమెంట్ సమావేశాలకు సంబంధించిన ఖచ్చితమైన తేదీలను కేంద్రం ఇంకా ప్రకటించనప్పటికీ, అదే రోజున బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత సీతారామన్ గత ప్రభుత్వంలో నిర్వహించిన బాధ్యతలనే తిరిగి చేపట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆర్థిక శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి పూర్తి స్థాయి అంచనా బడ్జెట్‌కు సన్నద్ధను ప్రారంభించాలని ఆర్థిక శాఖ మంత్రి ఆదేశాలు జారీ చేశారు. నిర్మలా శీతారామన్ బడ్జెట్‌నున ప్రవేశపెట్టిన తర్వాత వరుసగా ఏడు సార్లు బడ్జెట్ సమర్పించిన రికార్డు సృష్టించనున్నారు. కాగా 18వ లోక్ సభ సమావేశాలు ఈ నెల 24 నుండి జూలై 3వ తేదీ వరకూ జరుగుతాయని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే ప్రకటించారు. అయితే కేవలం పది రోజులు మాత్రమే జరిగే ఈ సమావేశాల్లో కొత్త ఎంపీల ప్రమాణ స్వీకారం, స్పీకర్ ఎన్నిక తదితర బిజినెస్‌ను చేపట్టనున్నారు.

# మండలి చైర్మన్ నిర్ణయంపై కోర్టుకు వెళ్తా..

## ఇందుకూరి రఘురాజు



**విజయనగరం, జూన్ 14 ప్రభాతవార్త ప్రతినిధి** రాజ్యాంగ విరుద్ధంగా, కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే తనను శాసన మండలి చైర్మన్ ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించారని ఇందుకూరి రఘు రాజు ఆరోపించారు. చైర్మన్ నిర్ణయం కేసు, విచారణ, సాక్ష్యం లేకుండానే తీర్పునిచ్చిన చందంగా ఉందని ఆక్షేపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు జరిగిన అన్యాయంపై కోర్టుకెళ్తానని స్పష్టం చేశారు. న్యాయ పోరాటం చేసి తిరిగి తన ఎమ్మెల్సీ పదవిని సాధిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిజంగా తనకు పదవి పోయిన బాధ కంటే ఎన్నికల ఫలితాల అనంతరం జగన్ ఆవేదన బాధ కలిగించిందని రఘు రాజు వ్యాఖ్యానించారు. అయితే, గడచిన ఐదేళ్ళ కాలంలో మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు తీరుతో ఎస్.కోట నియోజకవర్గంలో పార్టీ అధోగతి పాలవుతోందని, కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకు 2024లో కడుబండికి బదులు మరొకరికి సీటు ఇవ్వాలని పార్టీ పెద్దలందరికీ విజ ్ఞప్తి చేశానని రఘు రాజు పేర్కొన్నారు. అయితే, పార్టీ పెద్దలెవరూ ఈ విజ్ఞప్తిని పట్టించుకోలేదని, ఈ కారణంగానే వైస్ ఎంపీపీగా ఉన్న తన భార్య తన మాటను కూడా త్రోసిపుచ్చి పలువురు నాయకులు, కార్యకర్తలతో టీడీపీలో చేరారని వివరించారు. అయినా తాను మాత్రం వైసీపీ ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉండి పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి ఉన్నానని వివరణ ఇచ్చారు. ఎన్నికల షెడ్యూల్‌కి ముందు ఒక ప్రైవేట్ స్కూల్‌లో జరిగిన ఫంక్షన్‌లో తాను పాల్గొన్నానని, అదే కార్యక్రమానికి టీడీపీ అభ్యర్థి కోళ్ళ లలిత కుమారి కూడా హాజరయ్యారని రఘు రాజు గుర్తు చేశారు. ఆ సందర్భాన్ని అభూత కల్పనగా చిత్రీకరించి తాను పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నానని, తన భార్య టీడీపీలో చేరారన్న కారణాన్ని ఉదహరిస్తూ ఎమ్మెల్సీ విక్రాంత్ ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై మండలి చైర్మన్ స్పందిస్తూ తనకు నోటీసులు పంపారని, అయితే తనకు గాల్ బ్లాడర్ సర్జరీ నేపథ్యంలో అనారోగ్య కారణాల వల్ల హాజరు కాలేకపోయానని, ఇదే విషయాన్ని తెలియచేస్తూ చైర్మన్‌కి వివరణ కూడా పంపానన్నారు. అయినప్పటికీ తన వివరణను పట్టించుకోకుండా చైర్మన్ హడావుడి ప్రకటన చేస్తూ తనను అన్యాయంగా పదవి నుంచి తొలగించారని రఘు రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని భావిస్తున్న తాను న్యాయ పోరాటానికి సిద్ధమైనట్లు స్పష్టం చేశారు. తాను మరో పార్టీలో చేరలేదని, ఏ పార్టీ కండువా కూడా కప్పుకోలేదని, స ్వంత పార్టీకి వ్యతిరేకంగా కూడా ఎక్కడా మాట్లాడలేదని విస్పష్టంగా పేర్కొన్నారు. అయినా తనను అన్యాయంగా డిస్మిస్ చేశారని ఆక్షేపించారు. ఒకే కుటుంబానికి చెందిన పలువురు వ్యక్తులు తమకు నచ్చిన విభిన్న పార్టీల్లో వెళ ్ళడం పరిపాటని చెబుతూ ఒకే ఫంక్షన్‌కి పలు రాజకీయ పార్టీలకు చెందిన వారు కూడా హాజరవడం, కలుసుకోవడం సహజమని అంతమాత్రాన అలాంటి వాటిని కారణాలుగా చూపుతూ అధి నాయకుడు అనే వాడు పదవులు తీసేస్తే ఐదేళ్ళ ఎమ్మెల్యే, ఎంపీ, ఆరేళ్ళ ఎమ్మెల్సీ పదవుల్లో ఉన్న వాళ్ళు పూర్తి కాలం వారి వారి పదవుల్లో కొనసాగే పరిస్థితి ఉంటుందా అని రఘు రాజు ప్రశ్నిస్తూ కోల్పోయిన తన పదవిని న్యాయ పోరాటం ద్వారా సాధించి తిరిగి మండలిలో అడుగు పెడతానని స్పష్టం చేశారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ పోలీస్




టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన నకిలీ పోలీస్

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** పోలీసు అధికారిగా చెలామణి అవుతూ అమాయ కులను, చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిని బెదిరిస్తూ లక్షలాది రూపా యలను దోచుకుం టున్న ఓ నకిలీ పోలీ సును టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంద ర్భంగా ఇతని వద్ద నుంచి మూడు లక్షల రూపాయల నగదుతో పాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనాన్ని జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రష్మీ పెరుమాళ్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు.

నగరంలోని పార్శిగుట్టకు చెందిన జాధవ్ సన్నీ (35) ఓ ప్రైవేటు ఉద్యోగి. అక్కడ వచ్చే జీతంతో జల్సాలు చేయడం, బెట్టింగ్‌లకు పాల్పడడం, రేసింగ్‌లు చేయడంతో దారితప్పాడు. దీంతో తన అవసరాలకు డబ్బు అవసరమై నకిలీ పోలీసు అధికారిగా అవతారం ఎత్తాడు. 2017లో ఒక హోటల్‌కు కాల్ గర్ల్‌ను రమ్మని పిలిచి ఆమెను బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దండు కున్నందుకు మాదాపూర్‌లో ఇతనిపై కేసు నమోదయ్యింది. ఈ కేసులో ఇతగాడు అరెస్టయాడు.

కాగా తాజాగా మారియట్ హోటల్ కు ఒక యువకుడిని పోలీసు అధికారిగా చెబుతూ పిలిపించాడు. సదరు యువకుడికి సంబంధించిన నగ్న ఫోటోలు, మరో యువతితో వున్న అశ్లీల ఫోటోలను కుటుం బ సభ్యులకు పంపిస్తానని బెదిరించి మొదట మూడు లక్షల రూపాయలు, ఆ తరువాత రెండు లక్షల రూపాయలు, అనంతరం మరో ఐదు లక్షల రూపాయలు వసూలు చేశాడు. అయినా కూడా ఆ యువకుడిని నిందితుడు వదలకుడా పదేపదే బ్లాక్ మెయిల్ చేయసాగాడు. దీంతో ఆ యువకుడు నేరుగా గాంధీనగర్ పోలీసులను ఆ శ్రయించాడు. దీనిపై కేసు నమోదు కాగా ఈ విషయం తెలుసుకున్న ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం పక్కాగా వ్యవహరించి మారియట్ హోటల్ వద్ద నిందితుడు జాధవ్ సన్నీను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద మూడు లక్షల రూపాయల నగదుతోపాటు మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం పట్టుబడింది. నింది తుడిని తదుపరి విచారణ నిమిత్తం గాంధీనగర్ పోలీసులకు అప్పగించారు.

# ఉపాధికల్పన, ఉద్యోగ కొనసాగింపుపై సిఎం దృష్టికి తెస్తాం

## ప్రజావాణిలో అర్జీదారుల సమస్యలు విన్న చిన్నారెడ్డి, దివ్యదేవరాజ్

**హైదరాబాద్ (బేగంపేట) జూన్ 14, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్‌లో శుక్ర వారం నిర్వహించిన ప్రజావాణికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు జంట నగరాలలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున ప్రజా భవన్‌కు తరలివచ్చి వారి దరఖాస్తులను ప్రజా వాణిలో అందజేసారు. ఈ సందర్భంగా తెలం గాణ మైనార్టీ గురుకుల పాఠశాలలకు చెందిన అవుట్ సోర్సింగ్ (సెక్యూరిటీ గార్డు, హౌస్ కీపింగ్, కుకింగ్ స్టాఫ్, ఎలక్ట్రీషియన్) తరుపున పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ విషయం తెలుసు కున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్య క్షులు డా. చిన్నారెడ్డి, ప్రజావాణి ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజన్ వారి వద్దకే వచ్చి వారి సమస్యను విన్నారు. ఈ సందర్భంగా డా. చిన్నారెడ్డి మాట్లాడుతూ మీకు ఎంప్లాయిమెంట్ ఇప్పించి మిమ్మల్నే కొనసాగించాలనే విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కల దృష్టికి తీసుకెళ్లి తగిన పరిష్కారం జరిగేలా చూస్తామన్నారు. శుక్రవారం అన్ని విభాగాలకు సంబంధించి మొత్తం 702 దరఖాస్తులు నమోదయ్యాయి. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్యదేవరాజన్ ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**మాపై దుష్ప్రచారం తగదు: రాపోలు రామస్వామి-ఆర్ఎంపి**


నేను 45 సంవత్సరాలుగా ఆర్ఎంపీగా ప్రజలకు వైద్య సేవలందిస్తున్నానని, ఇప్పటి వరకు తమపైన ప్రజల నుంచి ఎలాంటి తప్పుడు ఆరోపణలు రాలేదని. మేడ్చల్ జిల్లా మేడిపల్లి, పీర్జాదిగూడాకు చెందిన రాపోలు రామస్వామి అన్నారు. తమకు న్యాయం చేయాలని సిఎం, వైద్యమంత్రిని కోరుతూ శుక్రవారం ప్రజావాణిలో దరఖాస్తు అందించానన్నారు.

**ఆటో రెన్యువల్‌తో సర్వీస్‌ను కొనసాగించాలి: కొర్ర ఈశ్వర్‌లాల్**

145 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 1,600 గెస్ట్‌లెక్చరర్లుగా పనిచేస్తున్న తమను ఆటో రెన్యూవల్‌తో సర్వీస్‌ను కొనసాగించాలని, పీరియడ్ విధానాన్ని రద్దుచేసి 12 నెలలకు కన్సాలిడేటెడ్‌పే ఇవ్వాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర ఈశ్వర్‌లాల్ డిమాండ్ చేసారు. శుక్రవారం ప్రజావాణిలో దరఖాస్తు అందించామన్నారు.

**హీమోఫీలియా కుటుంబసభ్యులకు దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలి: ఎండి రియాజ్**

హీమో ఫీలియా బాధితులకు దివ్యాంగ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరుతూ 11 మంది హీమోఫీలియా కుటుంబసభ్యులు శుక్రవారం ప్రజావాణిలో దరఖాస్తులు అందించేందుకు వచ్చారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నర్సాపూర్‌కు చెందిన ఎండి రియాజ్.. తాను బీటెక్ చదువుతున్నానని, జన్యు పరమైన పుట్టుకతో వచ్చే హీమోఫీలియా వ్యాధితో బాధపడుతున్నానని, ఈ వ్యాధికి శాశ్విత మైన చికిత్స లేదన్నారు, తమకు దివ్యాంగ ధృవీకరణ పత్రాలు జారీ చేయాలని వారు నోడల్ అధికారి దివ్యాదేవరాజన్‌ను కోరగా వికలాంగుల సర్టిఫికెట్ ఇచ్చేందుకు చిన్న టెక్నికల్ సమస్య వచ్చిందని, దాన్ని పరిష్కరించి సర్టిఫికెట్ అందించేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు రియాజ్ తెలిపాడు.



శుక్రవారం ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న ప్రత్యేక అధికారి దివ్యాదేవరాజ్, చిన్నారెడ్డి

# 'వెబ్ ధ్రువీకరణ వ్యవస్థ'తో సమస్యలకు సత్వర పరిష్కారం

## కార్మిక ఉపాధికల్పన, ఫ్యాక్టరీస్, శిక్షణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూన్ 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అన్నివర్గాల వారికి కార్మిక శాఖ మరింత చేరువ అయ్యేందుకు 'ధ్రువీకరణ వ్యవస్థ' మరింత దోహదం చేస్తుందని రాష్ట్ర కార్మిక



ప్రసంగిస్తున్న రాష్ట్ర కార్మిక ఉపాధికల్పన, ఫ్యాక్టరీస్, శిక్షణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని, చిత్రంలో కమిషనర్ కృష్ణ ఆదిత్య, అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్ తదితరులు

ఉపాధికల్పన, ఫ్యాక్టరీస్, శిక్షణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాణికుముదిని అన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా త్వరితగతిన సమస్యలు పరిష్కార మవడంతో పాటు సమయం కూడా తగ్గుతుంద న్నారు. శుక్రవారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ కమిషనర్ కృష్ణ ఆదిత్య, అదనపు కమిషనర్ ఇ.గంగాధర్‌లతో కలిసి వెబ్‌వెరిఫికేషన్ సిస్టమ్ ప్రారంభోత్సవాన్ని ఆమె ప్రారంభించి ప్రసంగించారు. ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆన్‌లైన్ ద్వారా ఒక్క క్లిక్ ద్వారా ధ్రువీకరించడం, అనుమతించడం పూర్తవుతుం దన్నారు. ప్రత్యేకించి జనన, మరణాలకు సంబంధించిన క్లెయిమ్ లను కూడా పరిష్కరించుకోవచ్చన్నారు. వెబ్ ధ్రువీకరణ వ్యవస్థ ద్వారా నకిలీ పత్రాలను అరికట్టే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆ శాఖ జంటనగరాల సంయుక్త కమిషనర్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా జాయింట్ కమిషనర్ చతుర్వేది, డిప్యూటీ కమిషనర్‌లు శ్రీనివాస్‌గౌడ్, రాజేంద్రప్రసాద్, నీలమ్మ, ఏసిఎల్ పవన్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# అధికారం చేపట్టి ఆర్నెల్లయినా హామీల ఊసెత్తని సర్కార్

**ఎపిలో పించన్ల పెంపు హామీపై ఆమోదం తెలిపిన కొత్త ప్రభుత్వం**

**పాఠ్యపుస్తకాల్లో తప్పులు, ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం**

**పార్టీ కొత్త అధ్యక్షుడి నియామకం అధిష్ఠానం పరిధిలోని అంశం**

**బిజెపి శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

**హైదరాబాద్,నజూన్ 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలు ఊసెత్తడం లేదని బిజెపి శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వ హామీల అమలుకు డిసెంబరు 9 అని ఆ తరువాత వంద రోజుల సమయం కావాలని అడిగారు, ఇప్పుడు వంద రోజులు పోయాయి, ఆరు నెలలు దాటిపోయాయి, అయినా హామీల అమలు హామిగానే మిగిలిపోతున్నాయని, అమలుకు నోచుకోవడం లేదన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర వారికి ఇచ్చిన పెన్షన్ పెంపు హామిని కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేయలేకపోయిందన్నారు. పక్క రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఆర్థిక సమస్యలు, అప్పులున్నప్పటికీ ఇచ్చిన ఫించన్ హామిని అమలుకు తొలి సంతకం చేసి ముందుడుగు వేసిందని, వాళ్లను చూసి అయినా రేవంత్ ప్రభుత్వం ఫెన్షన్ హామిని వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వంలోకి వచ్చినప్పటి నుంచి కలుపుకుని పెరిగిన పెన్షన్‌ను ఆరు నెలలు కలిపి ఇవ్వాలన్నారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం అన్నారు. అధికారుల నిర్లక్ష్యానికి ప్రభుత్వ ఖజానాపై భారంపడుతోందని మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 12న విద్యార్థులకు పంపిణీ చేసిన ఒకటో తరగతి నుంచి పదోతరగతి వరకు తెలుగు వాడకంలో ముందుమాటలో గత ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి పేర్లు ఉండడంతో దాదాపు 20 లక్షల పుస్తకాలకు ప్రభుత్వం వాపస్ తీసుకోవడం సరికాదన్నారు. అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు రీ ప్రింట్ కోసం సర్కార్ ఖజానాపై భారత వేయొద్దన్నారు. పక్కా రాష్ట్రంలో ఏపి సర్కారు గత ముఖ్యమంత్రి ఫొటోను ఉన్న పుస్తకాలనే పంపిణీ చేసిందని గుర్తు చేశారు. అంతేకాదు ఆ పుస్తకాల్లో ముందుమాటలో జాతీయ గీతం, ప్రతిజ్ఞ ఉన్న పేజీలను చింపడం అంటే దేశాన్ని, రాజ్యాంగాన్ని అవమానపరపచమే అన్నారు. ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతంలో ఆవలు ధర్నా చేసినప్పుడు ఇచ్చిన హామీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లకు ఇచ్చిన ఉద్యోగ భరోసాను మరిచిపోద్దన్నారు. పెరుగుతుతున్న ధరలకు అనుగుణంగా ఆశావర్కర్లకు ఇస్తున్న పారితోషికాలను 18వేలకు పెంచి ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపినే అన్నారు. కొత్త రాష్ట్ర అధ్యక్షుడి నియామకం అధిష్టానం పరిధిలోని అంశం అన్నారు. ఎవరికి అవకాశం ఇచ్చినా కలిసి కట్టుగా పనిచేసి తెలంగాణలో బిజెపి అధికారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు ఆ అవినీతి అక్రమాలపై దర్యాప్తు సంస్థలు విచారణ సంస్థలు తదుపరి తాము చేస్తాయన్నారు.

## ప్రముఖ రచయిత నండూరి పార్థసారథి కన్నుమూత

**హైదరాబాద్,నజూన్ 14, ప్రభాతవార్త:** సీనియర్ జర్నలిస్టు, ప్రముఖ సాహితీవేత్త నండూరి పార్థసారథి(85) కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం హైదరాబాద్‌లో మృతి చెందారు. ఆయన 1939లో కృష్ణ జిల్లా ఆరుగొలను గ్రామంలో జన్మించారు. ఆయనకు భార్య సువర్చలాదేవి, కుమారుడు మధుసారథి ఉన్నారు. 'నంపాసా'గా ప్రసిద్ధులైన పార్థసారథి ఆంధ్రప్రభ దినపత్రికలో సుదీర్ఘకాలం పనిచేశారు.

ఆయన సంగీతం, సాహిత్యం, నృత్యం, సినిమా, నాటకం వంటి విషయాలపై వ్యాసాలు, సమీక్షలు రాశారు. ఆయన రాసిన పుస్తకాలలో 'శిఖరాలు-సరిహద్దులు, సాహిత్య హింసావలోకనం, కార్ఖానాఖ్యానము, అనగనగా ఓ కథ, రాంబాబు డైరీ, అయోమయ రాజ్యం, పిబరే హ్యూమరసం, శ్రీకృష్ణ కథామృతం, స్వరార్ణవం' వంటి పుస్తకాలను రచించారు. సీనియర్ జర్నలిస్టుగా, నవలా రచయితగా, సంగీత, సాహిత్య విమర్శకుడిగా ఆయన అందించిన సేవలను పలువురు సాహితీవేత్తలు గుర్తుచేసుకుంటూ ఆయనకు నివాళులర్పించారు. శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో పార్థసారథి అంత్యక్రియలు నిర్వహించారు.

# రూ. 70 వేల కోట్లతో మూసీ నది ప్రక్షాళన

## వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళన ప్రారంభోత్సవంలో మంత్రి జూపల్లి

## దేశవిదేశాల నుంచి 700 మంది ప్రతినిధులు హాజరు




హైటెక్స్‌లో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ వేడుకలను ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), జూన్ 14, ప్రభాత వార్త:** థేమ్స్ తరహాలో మూసి నదిని ప్రకాళన చేస్తామని, ఆత్మీయ వేడుకలకు తెలంగాణ గమ్యస్థానమని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ వెడ్డింగ్ ప్లానర్ల సమ్మేళనాన్ని హెటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఆయన ప్రారంభించారు. తెలంగాణ టూరిజం, తెలంగాణ ఛాంబర్ ఆఫ్ ఈవెంట్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ 3వ ఎడిషన్, 3వ టీసీఈఐ, ఎస్ఈడబ్ల్యూపీసీగ్లోబల్ -2024 బియాండ్ ఇమాజినేషన్, 7వ టీసీఈఐ ఈవెంట్ ఎక్సలెన్స్ అవార్డ్స్ 2024 వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలు రేపు కూడా జరుగనున్నాయి. ఈ మెగా ఈవెంట్స్‌లో దేశ, విదేశాల నుంచి 700 మంది ప్రతినిధులు హజరయ్యారు. లోకల్ ఎకానమీకి ఊతమివ్వడానికి వెడ్ ఇన్ ఇండియా, వెడ్ ఇన్ తెలంగాణను ప్రోత్సహించటమే ఈవెంట్ లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. తెలంగాణలో మీ పెళ్లి కలను సాకారం చేసుకోవడటానికి కావాల్సినవన్నీ అందిస్తుందని తెలిపారు. వివిధ బడ్జెట్‌లకు అనుగుణంగా విభిన్న ఎంపికలను టీసీఈఐ అందిస్తుందన్నారు. సౌత్ ఇండియన్ వెడ్డింగ్ ప్లానర్స్ కాంగ్రెస్ మూడో ఎడిషన్‌కు ఆతిథ్యం ఇవ్వడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణ మన్నారు, భారతదేశంలో వెడ్డింగ్‌పై 20లక్షల నుంచి కోట్ల రూపాయలను ఖర్చుచేస్తున్నా రన్నారు. సముద్ర తీరాల కారణంగా గోవాకు అగ్రస్థానం ఉందన్నారు. తెలంగాణకు సముద్ర తీరం లేనప్పటికీ అలాంటి సామర్థ్యం ఉందన్నారు. తెలంగాణలో అతిపెద్ద నది, నీటి వనరులు ఉన్నాయన్నారు. శ్రీశైలం నుంచి సోమశిల, నాగార్జున సాగర్ వరకు వృక్షజాలం, జంతులాలంతో నల్లమల అడవుతలో కూడిన కృష్ణానది 160 కిటోమీటర్ల విస్తీర్ణం ఉందన్నారు. భారతదేశంలో సంవత్సరానికి కోటి వివాహాలు జరుగుతున్నాయన్నారు. యూఎస్ఐలో 70 బిలియన్ల డాలర్ల మార్కెట్ పరిమాణంతో పోలిస్తే భారతీయ వివాహ మార్కెట్ విలువ 50మిలియన్ల డాలర్లుగా అంచనా వేయబడిందన్నారు. తెలంగాణ గొప్ప సంస్కృతి, చారిత్రక వైభవం, ప్రకృతి సౌందర్యంతో సరికొత్త రాష్ట్రం అన్నారు. ఈ రాష్ట్రం ప్రపంచ నలుమూలల నుంచి పర్యాటకులు అన్వేషించటానికి వేచి ఉన్న ఒక నిధి అన్నారు. తెలంగాణలోని మూసి నదిని లండన్‌లోని థేమ్స్ నది తరహాలో 70వేల కోట్లతో అభివృద్ధి చేయనునా న్నమన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ డైరెక్టర్ కే. నిఖిల, టీసీఈఐ అధ్యక్షులు ఆళ్ల బలరాంబాబు, జనరల్ సెక్రటరీ రవిబురా, బిజినెస్ హెడ్ టీజీ శ్రీకాంత్, సాయి శ్రవణ్ మాదిరాజు, కన్వీనర్ ఎస్ఐడబ్ల్యూపీసీ గ్లోబల్ రామ్‌కే ముప్పన, హరీశ్‌రెడ్డి, కుమార్ రాజా, సౌరభ్ సురేఖ, సుదాకర్, సూరత్ సింగ్ మాల్హోత్రా, ప్రతాప్ జడేజా, తౌఫిక్ మహ్మద్ ఖాన్ తదితరులు

# ఆర్టీసి బస్సు కిందపడి విద్యార్థిని మృతి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), జూన్ 14, ప్రభాతవార్త:** అక్క కోసం కదులుతున్న బస్సు దిగిన చెల్లెలు ప్రమాదవశాత్తు అదే బస్సు చక్రాల కింద నలిగి మృత్యువాత పడిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. మసీరా మెహ్రీన్(16) యూసుఫ్‌గూడలోని మాస్టర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ (సియిసి)ప్రథమ సంవత్సరం చదువుతుంది. అదే కళాశాలలో ఆమె సోదరి జవేరియా మెహెక్ కూడా ద్వితీయ సంవత్సరం చదువుతుంది. మధ్యాహ్నం కళాశాల అయి పోగానే అక్కచెల్లెళ్లు ఇంటికి వెళ్ళేందుకు యూసుఫ్‌గూడ చెక్‌పోస్ట్ వద్ద ఉన్నారు. సికింద్రాబాద్ నుంచి బోరబండ వెళుతున్న (ఎపి29జెడ్3505) బస్సు రాగానే రద్దీ ఎక్కు వగా ఉండటంతో ముందుగా మెహ్రీన్ బస్సు ఎక్కింది. ఫుట్‌బోర్డు వరకు ప్రయాణికులు ఎక్కువగా ఉండటంతో మెహెక్ వెనుక దోర్‌గుండా ఎక్కడానికి ప్రయత్నించింది. అయితే అనేక మంది విద్యార్థులు ఫుట్‌బోర్డ్ పట్టుకుని వేలాడుతుండటంతో ఆమె ఎక్కలేక నిలబడి పోయింది. అప్పటికే బస్సు బయలుదేరింది. ముందుగా బస్సు ఎక్కి మెహ్రీన్ తన అక్క మెహక్ మాత్రం కిందనే ఉండటంతో కదులుతున్న బస్సులో నుంచి కిందకు దిగడానికి ప్రయత్నించింది. దానితో ఆమె ప్రమాదవశాత్తు బస్సు కింద పడింది. సమీపం నుంచి కేకలు వేస్తున్న తన అక్కకళ్ళ ఎదుటనే చెల్లెలు బస్సు చక్రాల కిందపడి నలిగి మృత్యువాత పడింది. ఈ దృష్యాలను ప్రత్యక్షంగా చూసిన స్థానికులు సైతం విలవిలలాడి పోయారు. చెల్లెళ్ళు కళ్ళముందే మృత్యువాత పడటంతో మెహెక్ కన్నీరు మున్నీరుగా విలపించింది. కాగా మెహ్రీన్ తల్లి ఆరీఫా సుల్తానా గృహిణి కాగా తండ్రి మహ్మద్ సలీముద్దీన్ ప్రవేటు సంస్థలో సెక్యురిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు. బోరబండ సమీపంలోని అల్లాపూర్ సబ్దార్ నగర్‌కు చెందిన సలీముద్దీన్‌కు నలుగురు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. ఇటీవల బోరబండలోని రోజ్‌ల్యాండ్ హైస్కూల్ పదవతరగతి పూర్తిచేసుకున్న మెహరీన్ వారం క్రిందట యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు సమీపంలోని మాస్టర్స్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరింది. కాలేజ్‌కు వెళ్ళిన అక్కాచెల్లెళ్ళు వారం రోజులుగా ఆనందంగా ఇంటికి వచ్చేవారని ఈరోజు కూడా అలాగే వస్తారని ఎదురు చూసిన తల్లిదండ్రులకు ఒక కుమార్తె మృతి చెందిన వార్త తెలుసుకుని తల్లడిల్లిపోయారు. మధురానగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మసీరా మెహరీన్(ఫైల్)

## ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలల వార్షిక పరీక్షలు

**హైదరాబాద్ (నాంపల్లి), జూన్ 14, ప్రభాతవార్త:** 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల/ కళాశాలల్లో వివిధ కోర్సులు చదివిన రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులకు సిద్ధాంతం, ప్రాయోగికం వార్షిక పరీక్షలను 2024 జూలై 4 నుండి 17 వరకు నిర్వహిం చడం జరుగుతుందని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు. సర్టిఫికెట్ కోర్సులను అభ్యసిస్తున్న విద్యార్థులకు జూలై 4న, డిప్లొమా విద్యార్థులకు జూలై 5, 6 తేదీల్లో థియరీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు, అన్ని కోర్సుల విద్యార్థులకు ప్రాయోగిక పరీక్షలను జూలై 7వ తేదీ నుండి ప్రారంభించి 17వ తేదీ వరకు ముగించనున్నట్లు ఆయన తెలిపారు. పూర్తి వివ రాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తెలుగు యూనివర్సిటీ. ఎసి.ఇన్ చూడవచ్చునని ఆచార్య కోట్ల హను మంతరావు తెలిపారు.

## సీజ్ చేసిన 5,000 కిలోల మాదకద్రవ్యాలు ధ్వంసం

### పోలీసుల ఆధ్వర్యంలో నిప్పుల కొలిమిలో పడేసిన సిబ్బంది



పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్‌ను నిప్పుల కొలిమిలో వేస్తున్న డిస్పోజల్ కమిటీ సిబ్బంది

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** యువత ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసే మాదకద్రవ్యాలను నామరూపాలు లేకుండా చేసే క్రమంలో, వేరు వేరు కేసుల్లో జప్తు చేసిన భారీ మొత్తంలో ఉన్న గంజాయి వంటి మత్తు పదార్థాలను జన సంచారానికి దూరంలో ధ్వంసం చేసినట్లు సైబరాబాద్ పోలీసులు తెలిపారు. డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డిలోని ఎద్దుల పల్లి ప్రాంతంలో జీజే మల్టీక్లేవ్ సంస్థ గొడౌన్‌లో శుక్రవారం 5006.934 కిలోల మత్తు పదార్థాలను నిప్పుల కొలిమిలో వేసి ద్వంసం చేశారు. గత మూడేళ్ళుగా సైబరాబాద్ కమీషనరేట్ పరిధిలోని 30 పోలీస్ స్టేషన్లలో నమోదయిన వందకు పైగా డ్రగ్స్ కేసుల్లో ఈ మత్తు పదార్థాలు పట్టుబడ్డాయని తెలిపారు. అందులో గంజాయి, లిక్విడ్ ఓపియం, జెల్ గంజాయి, చాక్లెట్ వీడ్, హాషిష్ ఆయిల్, కొకైన్, చరాస్, మెఫెడ్రోన్, ఎస్‌టీసీ మాత్రలతో పాటు పొడురు, లైసర్జిక్ సిడ్ డైథైల మేట్(ఎల్.ఎస్.డీ డ్రగ్), హెరా యిన్, మెటాఫెటామైన్ తదితర డ్రగ్స్ ఉన్నట్లు వెల్లడించారు.

# రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేరు

**బడిబాట మొదలైనా బడికి మంత్రి లేరు**

**బిజెపి అధికార ప్రతినిధి రాణిరుద్రమ**

**హైదరాబాద్,నజూన్ 14, ప్రభాతవార్త:** తెలంగాణలో విద్యాశాఖ మంత్రి లేదరని బిజెపి అధికార ప్రతినిది రాణిరుద్రమ ఎద్దేవా చేశారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బడిబాట మొదలైనా, బడికి మంత్రికి లేరు అన్నారు. మద్యానికి మంత్రి ఉన్నాడు, కానీ విద్యకు మంత్రి వద్దా? అంటూ ప్రశ్నించారు. విద్య సంవత్సరం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. పుస్తకాలపైన పాత ముఖ్యమంత్రి, పాత విద్యాశాఖ మంత్రి పేర్లు ఉన్నాయన్నారు. విద్యార్థులు చూసి చెప్పే వరకు ఇవి బయటకు రాని పరిస్థితి నెలకొందన్నారు. పర్యవేక్షణ పూర్తిగా నిర్వీర్యం అయిందనదనికి ఇంతకంటే ఏం నిదర్శనం అన్నారు. విద్యాశాఖకు ఒక్క దిక్కు దివానా లేని శాఖ లెక్క మారిందన్నారు. విద్యాశాఖ మంత్రి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. కొత్త ప్రభుత్వం రాగానే మద్యం శాఖకు మంత్రి పెట్టారన్నారు. విద్యాశాఖకు మాత్రం మంత్రిని నియమించలే దన్నారు. ప్రతి జిల్లాకు డిఈఓ ఉండాలి, కానీ 26 జిల్లాలకు డిఈఓలు లేరు అన్నారు. 62 డిప్యూటీ ఈఓ పోస్టులకు ఒక్కరు కూడా డ్యూటీలో లేరు అన్నారు. 617 మండలాలకు ఎంఈఓలు ఉండాలి, కేవలం 17 మంది మాత్రమే ఉన్నారన్నారు. 598 మండ లాలకు ఎంఈఓలు లేరు అన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు కడిగేందుకు స్కావెంజరున లేక దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 22వేల టీచరు పోస్టులు ఖాళీగా ఉంటే నోటిఫికేషన్ ఇచ్చింది 11వేలు మాత్రమే అన్నారు. కాంగ్రెస్‌లో గొడవులు ఉంటే పేదలు ఎందుకు ఇబ్బంది పడాలన్నారు. కాంగ్రెస్‌లో విద్యాశాఖ నిర్వహించే అర్హులు ఎవరూ లేరా అంటూ ప్రశ్నించారు. విద్యాశాఖను పర్యవేక్షణ చేసే టైం సిఎం రేవంత్‌రెడ్డి వద్ద లేకపోతే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సర్వశిక్ష అభియాన్ నిధులు పూర్తిగా వాడాలన్నారు.

# ఆరేళ్ల బాలికపై అత్యాచారం.. హత్య

**కాట్నపల్లి రైస్ మిల్లులో అర్ధరాత్రి ఘటన**

**రాజీవ్ రహదారిపై బంధువుల ధర్నా**



రోదిస్తున్న బాలిక తల్లిదండ్రులు సాహితి మహేష్

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో మమత రైస్ మిల్లులో మైనర్ బాలికపై గురువారం అర్ధరాత్రి అత్యాచారం, అనంతరం హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... పాప సహస్ర తల్లిదండ్రుల కథనం ప్రకారం మమత మిల్లులో పని చేసే ఆసిఫాబాద్ జిల్లా దహేగాంకు చెందిన సాహితి మహేష్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద పాప సహస్ర (6), మరో చిన్నారి 8 నెలల పాప కలదు. భార్యాభర్తలిద్దరూ మమతా మిల్లులో కూలీలుగా పని చేస్తూ మిల్లులోనే నివాసం ఉంటున్నారు. రోజు మాదిరిగానే రైస్ మిల్ ఆరు బయట తల్లితోపాటు పక్కనే కూతురు సహస్ర నిద్రిస్తుంది. రాత్రి సమయంలో పక్కనే మహితా మిల్లులో పని చేసే బీహార్‌కు చెందిన వినోద్ కార్మికుడు మద్యం మత్తులో మమతా మిల్లులోకి చొరబడి నిద్రిస్తున్న పాపను తన భుజాలపైన ఎత్తుకెళ్లి మిల్లు పక్కనే పొదల్లోకి తీసుకెళ్లి అత్యాచారం చేసి, అనంతరం పాప గొంతు నులిమి హత్య చేశాడు. ఈ దృశ్యాలు సిసి టీవిలో రికార్డు అయ్యాయి. అర్ధరాత్రి పాప తల్లి లేచి చూసే సరికి బాలిక కనపడకపోవడంతో విషయాన్ని తోటి కార్మికులకు తెలిపి 100 కాల్‌కు సమాచారం అందించారు. అర్ధరాత్రి ఎసిపి కృష్ణ, సిఐ సుబ్బా రాయుడు, ఎస్ఐ శ్రావణ్ కుమార్‌లు రైస్ మిల్‌కు చేరుకొని సిసి ఫుటేజ్ పరిశీలించిన అనంతరం మిల్లులో గాలింపు చర్యలు చేపట్టగా మిల్లు సమీపంలో గల పొదల్లో బాలిక మృతదేహం లభ్యమయింది. నిందితుడిని రాత్రి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. అనంతరం బాలిక మృతదేహాన్ని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

**నిందితుడిని కఠినంగా శిక్షించాలి: మహిళా సంఘాల డిమాండ్**

పసిపాపను అతికిరాతకంగా అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితున్ని తమకు అప్పగిం చాలని మహిళా సంఘాలు, పాప బంధువులు, పలు కార్మిక సంఘాల నాయకులు రాజీవ్ రహదారిపై గంటసేపు ధర్నా చేయగా, పెద్ద ఎత్తున రహ దారిపై వాహనాలు నిలిచి పోయాయి. పాప కుటుంబానికి న్యాయం చేయాలని పలువురు డిమాండ్ చేశారు.

## చంద్రబాబు 5 సంతకాలు

# హర్షణీయం



**రౌతులపూడి, జూన్ 14 ( ప్రభాతవార్త ):** రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ప్రకటించిన హామీలు 5సంతకాలు చేయడం ఎంతో హర్షనీయమని మాజీ ఎంపీపీ ఇట్టంశెట్టి సూర్య భాస్కర్ బాబుఅన్నారు.శుక్రవారం ఆయన స్వగృహం వద్ద పించన్ దారులు, డీఎస్సీ ఆసవహులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోసంక్షేమం,అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లోఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ పై తొలి సంతకం చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. రైతులకు శాపంగా మారిన యాక్ట్ ను రద్దుకు రెండవ సంతకం, అన్న క్యాంటీన్ ఏర్పాటుకు మూడవ సంతకం, పింఛన్లు నాలుగు వేలకు పెంపు నాలుగవ సంతకం, నైపుణ్యం గణనకు ఐదవ సంతకం చేసి ఎన్నికల హామీనినిలబెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్సి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ కైసర్ల సత్యనారాయణ, అల్లు బుజ్జి, గంటా గోపి, ఇట్టంశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## బాల బాలాజీ కళ్యాణం పోస్టర్

## ఆవిష్కరించిన ఎమ్మెల్యే గిడ్డి..




**పి గన్నవరం జూన్ 14 (ప్రభాతవార్త)** ఈ నెల 16 నుండి 20 వరకు జరిగే అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవ వాల్ పోస్టర్ ను గురువారం పి.గన్నవరం పార్టీ కార్యాలయంలో పి.గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆవిష్కరించారు. ముందుగా గంటి పెదపూడి సాయిబాబా ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్యకర్తలతో కలిసి ర్యాలీగా కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనాలు అందించి శాలువతో సత్కరించి సహాయ కమిషనర్ గ్రంధి మాధవి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో దంగేటి అన్నవరం, గట్టిం పద్మనాభం, బొరుసు వీరన్న, నందెపు పుల్లేశ్వరరావు,బొరుసు రామారావు, బొరుసు శ్రీను,కుప్పాల శీను,ఘట్టం ఆదిబాబు,వంకా విష్ణు, అడ్డగళ్ళ గోవిందరావు,కాంద్రేగుల ధనరాజు,అడ్డగళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణం జీవన విధానం అవగాహన.



**సీతానగరం జూన్ 14 ప్రభాతవార్త**

పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలో పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో పర్యావరణం పరిరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎకో క్లబ్ ఫర్ మిషన్ అనే అంశం ఆధారంగా 12వ తేదీన జల పొదుపు 13వ తేదీన శక్తి పొదుపు, 14వ తేదీన చెత్త తొలగించుట, 15వ తేదీన ఎలక్ట్రానిక్ చెత్త తొలగించుట, 18వ తేదీన స్థిరమైన ఆహార వ్యవస్థలను అనుసరించుట, 19వ తేదీన ఆరోగ్య శైలి అంశాలపై అవగాహన కల్పిస్తూ చర్చా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సమన్వయ కర్త అధ్వర్యంలో విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలు అవగాహన నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎంఒ గౌరీ, ఎంఇఓ స్వామినాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె సతీష్ బాబు, పీడీ సింహాద్రి, శంకర్, సూర్యకుమారి, ముస్తఫా, సరళ తదితరులు పాల్గొన్నారు.

## హామీ నిలబెట్టుకున్న

## చంద్రబాబుకు కృతజ్ఞతలు...



**ప్రత్తిపాడు జూన్ 14 ప్రభాతవార్త:**ఇచ్చిన మాట ప్రకారం మెగా డియస్సీ పై మొదటి సంతకం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలుపుకుంటూ ఒమ్మంగి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు, అలాగేల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుతో రైతులకు అండగా తెలుగుదేశం పార్టీ మంచి నిర్ణయం తీసుకుందని అభినందించారు. పెన్షన్ పెంపు,అన్నకాంటీన్లు పునః ప్రారంభంతో పేదవాడికి అండగా నిలిచారని కొనియాడారు. స్కిల్ డెవలప్మెంట్ల పై సంతకాలు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ, స్వీట్స్ పంచిపెట్టారు.. కార్యక్రమంలో తెదేపా నాయకులు రామిశెట్టి సీతారామయ్య (మునసబు), మాజీ మండల అధ్యక్షులు సత్యం శెట్టి సీతారామం, సుంకర సోమరాజు, కొప్పన సీతారాముడు తదితర నాయకులు కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పరిపాలనలో పేదలకు స్వర్ణ యుగం

## ఐదు సంతకాలతో రాష్ట్ర ప్రజలకు భరోసా

## నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి,మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి



**కాకినాడ రూరల్,జూన్ 14 (ప్రభాతవార్త):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన రాష్ట్రంలోని పేదలకు స్వర్ణ యుగం అని కాకినాడ రూరల్ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో విలేకరులతో రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం అనంతరం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు తొలి ఐదు సంతకాలతో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు, రైతులకు, వృద్దులు, వితంతువులు, వికలాంగులకు, నిరుపేదలకు భద్రత, భరోసా కల్పించారని అన్నారు.మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటాలింగ్ యాక్ట్, పెన్షన్ పెంపు, అన్నా క్యాంటిన్ల పునరుద్ధరణ,స్కిల్ సెన్సస్ ఫైల్ పై సంతకాలు చేసి రాష్ట్రంలోని అన్ని వర్గాలకు భద్రత, భరోసా కల్పించారన్నారు. ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ మేరకు దాదాపు 16,347 టీచర్ల పోస్టుల భర్తీకై డిఎస్సీని నిర్వహించే ఫైల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి తొలి సంతకం చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు శ్రీకారం చుట్టారన్నారు. డిఎస్సీ నిర్వహిస్తామని గత ప్రభుత్వం ఇచ్చిన హామీని తుంగలోకి తొక్కారని ఆరోపించారు. వికలాంగులకు ప్రస్తుతం ఇచ్చే రూ.3 వేలను రూ.6 వేలకు పెంచడం జరిగిందన్నారు. జూలై 1 నుండి ఇళ్ల వద్దే ఫించన్ల పంపిణీ చెయడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు పట్టెడన్నం పెట్టే అన్నా క్యాంటీన్లను పునరుద్దరిస్తూ ముఖ్యమంత్రి నాలుగో సంతకం చేయడం జరిగిందన్నారు. ఉదయం టిఫిన్ రూ.5/-, మధ్యాహ్న భోజనం రూ.5/- లకు మరియు రాత్రి భోజనం రూ.5/- లకు అందజేయడం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత అభిరుచికి అనుగుణంగా వృత్తి నైపుణ్యంలో శిక్షణ ఇచ్చి వారి ఉద్యోగ, ఉపాధి అవకాశలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో స్కిల్ సెన్సస్ పథకాన్ని అమలు పర్చే ఫైల్ పై ముఖ్యమంత్రి ఐదో సంతకం చేసి నిరుద్యోగ యువత భవిష్యత్తుకు భద్రత, భరోసా కల్పించారని ప్రశంసించారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీపై మంచి భరోసాతో పెద్ద ఎత్తున ఓట్లు వేసి మంచి మెజారిటీతో గెలిపించారన్నారు.అనంతరం పార్టీ నాయకులు ,కార్యకర్తలు,లబ్ధిదారులకు స్వీట్లు, పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రి వెంకటరాజు, మాజీ ఎంపీటీసీలు మాతా పద్మ లక్ష్మణ్, రాయుడు అనిల్, తాతపూడి రామకృష్ణ, బొజ్జ భవాని సాంబశివరావు, బాదం వరలక్ష్మి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి

## చంద్రబాబుతోనే సాధ్యం

### ఐదు సంతకాలతో దశ దిశ మారనున్న ఆంధ్రప్రదేశ్

### ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్



**శంఖవరం జూన్ 14 ప్రభాతవార్త**

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలనందించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించగల నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాత్రమేనని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. మండల కేంద్రం శంఖవరంలోని పర్వత సురేష్ స్వగృహంలో శుక్రవారం మండల అంగన్వాడీ సిబ్బంది సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం చంద్రబాబు సచివాలయానికి వచ్చిన తక్షణమే ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఇచ్చిన హామీ మేరకు ఐదు ఫైళ్ళపై సంతకం చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ ను కట్ చేసి, జై చంద్రబాబు, జై పవన్ కళ్యాణ్, జై మోడి అంటూ నినాదాలు చేసారు. ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో వైసిపి పాలనంతా రాష్ట్రంలో అభివృద్ధి నిరోధక చర్యలు, భారీ అప్పులతో పతనం అంచుకు చేర్చారని, వీటిని విముక్తి కల్పించేందుకు కూటమిపై నమ్మకంతో ప్రజలంతా ఏకతాటిపై భారీ మెజార్టీతో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో భాగస్వాములయ్యారన్నారు. జిల్లాలో మన ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపే శక్తి, సామర్థ్యాలు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాకు మాత్రమే ఉన్నాయన్నారు. ప్రజల విశ్వాసం, నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రధాని నరేంద్ర మోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, మాట నిలబెట్టుకుని, రాష్ట్రం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి సాధిస్తుందని సురేష్ ఆశాభావం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో టిడిపి నేతలు బొర్రా వాసు, వర ప్రసాద్, జట్లా శ్రీను, రౌతు శ్రీను, యిసరపు ప్రసాద్, కొల్లుబోయిన రాజు, గాది దొరబాబు, దాసరి నరేష్, దాసరి శ్రీను, పిల్లా శ్రీను కరకాటి నాగేశ్వరరావు, బోట్ల లోవరాజు, బందిలి పాపారావు, చెవల నూకరాజు మాజీ కొత్తపల్లి సర్పంచ్ ఈగల దేవుళ్ళు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ బాల బాలాజీ స్వామివారి

### తిరు కళ్యాణ మహోత్సవాలకు

## పందిరి రాట ముహూర్తం



**మామిడికుదురు.జూన్14 ప్రభాతవార్త.** అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవాల కార్యక్రమాలు శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయి.స్వామివారిని పెండ్లి కుమారుడిగా,శ్రీదేవి,భూదేవి లను పెండ్లి కుమార్తెలుగా అలంకరణ చేసి బుగ్గన చుక్క పెట్టి కళ్యాణ తిలకం దిద్ది ముద్రికాలంకరణ ను అర్చకులు వైభవంగా జరిపించారు.శ్రీ క్రోధి నామ సంవత్సరం జేష్ఠశుద్ధ అష్టమి ఘడియలలో కళ్యాణోత్సవాలకు శ్రీకారం చుట్టారు.అదే సమయంలో ఆలయ కార్యనిర్వాహణాధికారిణి గ్రంధి మాధవి చేత ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు,వేద పండితులు జ్యోత్స్నల సోమయాజులు,అర్చకులు పందిరి రాట వద్ద ప్రత్యేక పూజలు చేసి భక్తుల కోలాహలం నడుమ పందిరి రాడు పాతారు.ఈనెల16వ.తేదీ ఆదివారం నుండి 20వ.తేదీ గురువారం వరకు స్వామి వార్షిక తిరు కళ్యాణోత్సవాలు జరిపించు టకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయానికి రంగులు వేసి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.17 వ.తేదీ సోమవారం జేష్ఠ శుద్ధ ఏకాదశి రోజున రాత్రి గం.8.59 ని.లకు స్వామి వారి కళ్యాణం జరుగుతుందని ఆలయ అసిస్టెంట్ కమీషనర్ జి.మాధవి తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానికులు కోలా రాంబాబు,కంకిపాటి నరసింహారావు,పాటి గోవింద్,తులా బ్రహ్మాజీ,తులా ఉమ,కేతా శ్రీనివాస్,కంకిపాటి సుబ్బారావు, పడవల మల్లేష్,బొంతు ఆనందరావు,మాకే సత్య శ్రీధర్,పాటి వెంకట్రావు,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## క్వారీ లారీ ఢీకొని వ్యక్తి మృతి



**రౌతులపూడి, జూన్ 14( ప్రభాతవార్త ):** రౌతులపూడి నుండి తేటగుంట వెళ్లే రోడ్లో క్వారీ లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందారు. దీనికి సంబంధించి స్థానికులు, బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పారు పాక కు చెందిన బండారు స్వామి (21) తేటగుంట వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. తేటగుంట నుండి వస్తున్న %ూ్రా39ఖవీ%5838 నెంబర్ కలిగిన క్వారీ లారీ స్వామినిఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడుకు భార్య పార్వతి, తల్లిదండ్రులు రమణ, శ్రీ లక్ష్మీ ఉన్నారు. ఒకగా ఒక కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెం దడం పై తల్లిదండ్రులు బోరున విలపించారు. ఈ సంఘటన చూపరులను కలిసి వేసింది. ఈ విషయం తెలుసుకున్న కుటుంబీకులు, బంధువులు, పరిసర గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. క్వారీ లారీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. రోడ్డుపై వెళ్తున్న క్వారీ లారీలకు బెంబె లెత్తిపోతున్నామని వారన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలున్నప్పటికీ రవాణా నిబంధనలు పాటించకుండా క్వారీ లారీలు రవాణా సాగిస్తున్నాయని వారన్నారు. వీటిపై దృష్టి సారించాలని అధికారులను వారు కోరారు.

## దోమల నిర్మూలనకు

## చర్యలు చేపట్టాలి..



**అంబాజీపేట,జూన్ 14, ప్రభాతవార్త..**

దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టాలని,మలేరియా జ్వరాల వ్యాప్తి నివారణపై ప్రజలకు సీహెచ్వో బి.అప్పారావు, పీహెచ్ఎన్ రత్నకుమారి, హెచ్.వి శాంతకుమారిలు అవగాహన కల్పించారు. మాచవరం, గంగలకుర్రు, గంగలకుర్రు అగ్రహారం గ్రామాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీటకాలన్నింటిలో దోమలు ప్రమాదకరమన్నారు. వీటి వల్ల మలేరియా, డెంగీ, జ్వరాలు ప్రబలుతాయని దోమల నిర్మూలనపై ప్రతీ ఒక్కరూ దృష్టి పెట్టాలన్నారు. మలేరియా, డెంగీ దోమలు ఇళ్ల వద్ద మంచినీరు నిల్వ ఉండే తొట్టెలు, డ్రమ్ములు, వాడేసిన టైర్లు, కాళీ కొబ్బరి బొండాలు, రుబ్బురోళ్లు, పూలకుండీలు, ఫ్లవర్ వాజ్ ల్లో పెరుగుతాయన్నారు. వారినికోసారి పరిశుభ్రత పాటించడం ద్వారా దోమలను అరికట్ట వచ్చున్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులు సమయపాలన పాటించాలి

### ఎంపీడీవో సరోవర్..

**అంబాజీపేట, జూన్ 14, ప్రభాతవార్త..**

ఉద్యోగులు సమయపాలన పాటించాలని, గ్రామాల్లోన్ని ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీడీఓ జి.సరోవర్ సచివాలయ ఉద్యోగులకు సూచించారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోను గ్రామ సచివాలయ ఉద్యోగులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ మాట్లాడుతూ సచివాలయంలో ఉద్యోగులంతా సమయపాలన పాటించాలన్నారు. సచివాలయాలకు వచ్చే వారి పట్ల సఖ్యతగా మెలిగి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పొట్ట చుట్టూ కొవ్వు తగ్గాలంటే..



వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పుల నేపథ్యంలో బరువుతో పాటు పొట్ట కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు కొవ్వు పదార్థాలు తగ్గించడం మాత్రమే కాదు..కొన్ని పదార్థాలను రోజూ తీసుకోవాలి. వాటిలోని పోషకాలు పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోకుండా చూస్తాయి.

**ఓట్స్ :** ఉదయం పూట నూనెతో చేసిన అల్పాహారాలకు బదులుగా ఓట్స్ కి ప్రాధాన్య ఇవ్వాలి. తద్వారా జీవక్రియలరేటు వృద్ధి అవుతుంది.



రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. తక్షణ శక్తి అంది ఎకునకవ సమయం ఆకలి వేయదు. దీనిలోని పీచు కూడా జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఓట్స్ తీసుకునేటప్పుడు అందులో చక్కెరకు బదులుగా ఏవైనా తాజా పండ్ల ముక్కలు, రసాలు కలిపితే సహజ చక్కెరలు అందుతాయి. పొట్ట వస్తుందనే భయం కూడా ఉండదు.

**బాదం ..** మోనోశ్యాచురేటెడ్ ఫ్యాట్స్ శరీరంలో కొవ్వును కరిగించే శక్తిని పెంచుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. వీటివల్ల శరీరంలో నీరు ఊడా పేరుకోకుండా ఉంటుంది. ఆ పోషకాలు అందాలంటే బాదంతో పాటు ఇతర ఓట్స్ కూడా తినాలి.

**గుడ్లు :** మాంసకృతులు అధికంగా అందించే గుడ్డు పొట్ట చుట్టూ ఉండే కొవ్వుని కరిగించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. ముఖనయంగా తెల్లసొన తీసుకోవడం వల్ల బి 12, డి విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అధికంగా అందుతాయి. ఇవి బరువు తగ్గడంలో కీలకపాత్ర పోసిస్తాయి. దీనివల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. గుండె పని తీరు కూడా మెరుగవుతుంది.

**పండ్లు :** ఆకలిగా అనిపించినప్పుడు ఏ మిఠాయిలో, ఇతర చిరుతిళ్లో తినే బదులు పండ్లు ఎంచుకోవడం



మంచిది. వీటివల్ల చక్కెర, కొవ్వు శరీరంలో చేరతాయన్న బాధ ఉండదు. పోషకాలూ ఎక్కువగా అందుతాయి. బరువూ తగ్గుతారు. ◻

# మోడీ బృందంలో మహిళా మంత్రులు -2

ఐదేళ్లకోసారి వచ్చే ఓట్ల పండగ ఇటీవలే ముగిసింది. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ తన బృందంతో కలిసి ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సారి మోడీ బృందంలో ఏడుగురు మహిళలకు స్థానం లభించింది. అందులో ఇద్దరికి క్యాబినెట్ హోదా దక్కగా..ఐదుగురికి సమాయమంత్రులుగా అవకాశం లభించింది రక్షా ఖడ్సే, సావిత్రి ఠాకూర్, నిముబెన్ బాంభణియా, అప్నాదళ్ ఎంపి అనుప్రియా పటేల్ మంత్రి పదవులు సొంతం చేసుకన్నారు. కేంద్ర మంత్రులుగా ప్రభుత్వంలో ముఖ్య పాత్ర పోషించే అవకాశం దక్కించుకున్న వీరి గురించి తెలుసుకుందాం..

**సర్పంచ్‌గా మొదలుపెట్టి :** మహారాష్ట్రకు చెందిన రక్షా




ఖడ్సే 2010లో సర్పంచ్‌గా గెలిచి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత 2012 జడ్పీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. 2013లో భర్త నిఖిల్ ఖడ్సే ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోవడంతో ఆత్మహత్య చేసుకున్నారు. దాంతో ఆమె జీవితం ఒక్కసారిగా మారిపోయింది. 2014 ఎన్నికల్లో భాజపా తరఫున రావెర్ స్థానానికి పోటీ చేసి మొదటిసారిగా పార్లమెంట్‌కి అడుగుపెట్టారు. అప్పుడు ఆమె వయసు కేవలం 26 సంవత్సరాలు మాత్రమే. 2019లోనూ అదే స్థానం నుంచి గెలిచిన ఆమె కేంద్ర మంత్రిగా మొదటిసారి అవకాశం దక్కించుకున్నారు. తాజాగా రావెర్ స్థానం నుంచి ముచ్చటగా మూడోసారి విజయం సాధించి మరోసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

**టీచర్ టూ మంత్రి ..** గుజరాత్‌కు చెందిన నిముబెన్ బాంభణియా వృత్తి రీత్యా టీచర్. ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో భాజపాలో చేరారు. ఈ క్రమంలోనే 2004లో ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అలా భావ్‌నగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో మూడుసార్లు పోటీ చేసి గెలుపొందారు. దాంతో ఆమెకు రెండుసార్లు భావ్‌నగర్ మేయర్‌గా పనిచేసే అవకాశం లభించింది. ఆమె 2013 నుంచి 2021 వరకు రాష్ట్ర మహిళా మోర్చా విభాగానికి ఉపాధ్యక్షురాలుగానూ పనిచేశారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో భావ్ నగర్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసిన ఆమె. తన సమీప ఆమ్ ఆద్మీ అభ్యర్థి ఉమేష్ మఖ్వానాపై 4.55 లక్షల భారీ మెజార్టీతో విజయం సాధించారు.




అలా మొదటిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టడమే కాకుండా మంత్రి పదవిని కూడా సొంతం చేసుకున్నారు.

**తండ్రి మరణంతో...** ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన అప్నాదళ్ పార్టీ వ్యవస్థాపకుడు దివంగత డా.సోనీలాల్ పటేల్ కుమార్తె **అనుప్రియా** పటేల్. 2009లో తండ్రి మరణంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఈ క్రమంలోనే పార్టీ జనరల్ సెక్రటరీ పనిచేశారు. ఆ తర్వాత 2012 అసెంబ్లీ ఎన్నికల్లో రోహనియా స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2014 ఎన్నికల్లో భాజపాతో పొత్తు పెట్టుకున్న ఆమె మిర్జాపూర్ స్థానం నుంచి పోటీ చేశారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన అనుప్రియ మొదటిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. ఆ తర్వాత 2016లో అప్నాదళ్(ఎస్) పార్టీకి అధ్యక్షురాలయ్యారు. 2016లో ఆమె కేంద్రమంత్రిగా మొదటిసారి అవకాశం దక్కించుకున్నారు. ఆ తర్వాత 2019, 2024 ఎన్నికల్లో అదే నియోజవర్గం నుంచి ఎన్నికైన ఆమె తాజాగా మరోసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ◻




# అందమైన పఫ్ టాప్స్



అమ్మాయిల అందాన్ని వికసించిన పూలతో పోల్చడం సహజమే కదూ. అలాంటి సోయగాన్ని అందమైన బొకేలో అమరిస్తే ఎలా ఉంటుంది. అని డిజైనర్లకి ఆలోచన వచ్చిందేమో! అందుకే ఈ పఫ్ టాప్‌లను తీసుకొచ్చినట్టున్నారు. ప్లెయిన్ నెక్ స్టైల్.. చేతుల దగ్గర లేయర్డ్ పఫ్‌హ్యాండ్స్, కిందకొచ్చేసరికి సన్నగా బెల్ట్‌ను చుట్టుకొని కుచ్చులుగా కనిపిస్తూ.. ఈ టాప్‌లు అలాగే తోస్తాయి మరి. మినిమమ్ మేస్టేజ్ దీని ప్రత్యేకత. వస్త్రం. మొత్తాన్నీ దీనిలో వాడేస్తారు. కటింగ్ పాళ్లు చాలా తక్కువ. ఎక్కువగా కనిపించేది ఆర్గంజానే అయినా సిల్క్, కాటన్, నెట్ వస్త్రరకాల్లోనూ దొరుకుతున్నాయి. బెల్‌బాటమ్, పెన్సిల్ ప్యాంట్, లెహెంగా, స్కర్ట్ ఏదైనా సరే.. పఫ్‌టాప్ మీదకి చక్కగా సెట్టయిపోతోంది. బాటమ్ వేర్ హెవీ డిజైన్లతో ఉంటే ఇది కాంట్రాస్ట్‌గా ప్లెయిన్ లుక్‌తో వస్తుంది. అదే కాస్త గ్రాండ్‌గా కావాలనుకుంటే సీక్వన్లు, పూలు, బీడ్స్ వర్క్‌తో ఉన్న పఫ్ టాప్‌లను ఎంచుకుంటే సరిపోతుంది. హోరెత్తించే పార్టీలే కాదు.. సంప్రదాయ వేడుకలకూ తగ్గ డిజైన్లున్నాయి. ఏ వేడుకకి ఎంచుకోవాలన్నది మీవంతు. పఫ్ టాప్‌తో పూలగుత్తిలా మెరవడానికి సిద్ధమా మరి.








# మసాలా స్వీట్ కార్న్ వడ



కావలసినవి:
స్వీట్ కార్న్ : కప్పు పెనర పిండి కప్పు, బియ్యపిండి పావుకప్పు, ఉల్లి ముక్కలు పావు కప్పు, క్యాప్సికమ్ ముక్కలు పావు కప్పు, కొత్తిమీర తురుము 2 టేబుల్‌స్పూన్లు, వెల్లుల్లి ముద్ద పావుటీస్పూను, కారం టీస్పూను, పసుపు పావుటీస్పూను, నిమ్మరసం టీస్పూను, ఉప్పు తగినంత, చాట్ మసాలా, టీస్పూను, నూనె వేయించడానికి సరిపడా.

**తయారుచేసూ విధానం :** స్వీట్‌కార్న్ కచ్చాపచ్చాగా రుబ్బాలి. అందులోనే మిగిలిన అన్ని దినుసులూ వేసి కలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని కొంచెంకొంచెంగా తీసుకుని వడల్లా వత్తి కాగిన నూనెలో వేయించి ఆపై చాట్‌మసాలా చల్లి గ్రీన్ చట్నీతో అందిస్తే సరి. ◻

## చెలి చిట్కా

తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్ధన చేయడం వలన శరీరానికి చక్కని వ్యాయా మం లభించి దేహపుష్టి కలుగుతుంది. ◻

## ఆరోగ్య భాగ్యం

# ట్యూబర్క్యులస్ ఆర్థ్రైటిస్ -2


డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

ఇది 2 విధాలుగా ఉంటుంది.

**మొదటి విధానం :** 1. కేషియస్ ఎక్స్‌డేటివ్ టైప్: ఈ టైప్‌లో ఎముక ఎక్కువగా డామేజ్ అవుతుంది. దీని వల్ల వాపు ఎక్కువై అబ్సెస్ అయారవుతుంది. దీనివల్ల వెన్నెముక వంగిపోవడం వల్ల ప్రక్క నున్న పొరలు ముడుచుకొని పోతాయి. చీముగడ్డలు పగిలి సైనస్ ఏర్పడుతుంది. వీటిలో ద్రవం (ఎక్స్‌డేషన్) ఎక్కువగా ఉండి రసి కారుతుంటుంది. ఇది పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది.

**రెండవ విధానం :** 2. గ్రాన్యులార్ టైప్ : ఈ టైప్‌లో బోన్ ఎక్కువగా డామేజ్ కాదు. ఇది పెద్దవారిలో ఎక్కువ. మెల్లగా ఏర్పడుతుంది. ఎక్స్‌డేషన్ (ద్రవం) ఉండదు. క్లాసిక్ సిక్కా భుజంలో ఎక్కువగా కన్పిస్తుంది. కాబట్టి ఇది డ్రై (పొడిగా) ఉంటుంది. ఇవే గాకుండా తుంటి ఎముక ఎఫెక్ట్ అయినప్పుడు ఎముకలోని గ్రేటర్ ట్రోకంటర్ ఎఫెక్ట్ అవుతుంది. ఇది 6-15 సంవత్సరాల వారిలో ఎక్కువ. జాయింట్ క్యాప్స్యూల్ దెబ్బతిని బిరుసు ఎక్కి ముడుచుకొని పోతుంది. కదిలించిన నొప్పి ఉండి అన్ని వైపులా కదలలేరు. తుంటి ఎముక జారినట్లుండి కుంటుతూ నడుస్తారు. ఎక్కువగా కుడివైపు నొప్పి సాయంత్రం పూట ఉంటుంది. మోకాలుకు టిబి రక్తం ద్వారా వ్యాపిస్తుంది. జాయింట్స్ మధ్య, సైనోవియమ్, ఆర్టిక్యులార్ మార్జిన్స దెబ్బ తింటుంది. దీని వల్ల సైనోవియల్ మెంబ్రెన్ ఎర్రగా ఉబ్బి చినన చినన ట్యూబర్క్యులస్‌గా ఉండి ఫైబ్రినస్ ఫ్లెక్స్‌తో ఉంటుంది. ఇది నెలల తరబడి ఉంటుంది. ఆస్టియో ఆర్టికుల్యర్‌గా ఉండి బోన్‌ని తినేస్తుంది. రాను రాను మొత్తం జాయింట్ గ్రాన్యులేషన్ టిస్యూతో నిండి మోకాలు ప్రక్కకు తొలగి నట్టుంటుంది.

**వ్యాధి లక్షణాలు :** వ్యాధి లక్షణాలు నిదానంగా ప్రారంభమవుతాయి. ఒక్కోసారి ఉన్నట్టుండి తీవ్రంగా వస్తుంది. ఇది రోగి వ్యాధి నిరోధక శక్తి తక్కువగా వున్నవారిలో ఎక్కువ. ఒక బోన్ లేదా జాయింట్ మాత్రమే ఎఫెక్ట్ అవుతుంది. మధ్యాహ్నం పూట జ్వరం రావడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, రాత్రిళ్ళు చెమటలు పట్టడం, గుండె వేగంగా కొట్టుకోవడం,అనేమియా, నిస్సత్తువ, వళ్ళునొప్పులుంటాయి. లోకల్‌గా నొప్పి, వాపు, స్టిఫ్‌నెస్, పట్టేసినట్టుంటుంది. కదిలిన నొప్పి, కండరాల క్షీణత, లింఫ్ గ్రంధుల వాపు ఉంటుంది. ఎముక క్షీణించడం వల్ల మనిషి వంగిపోతాడు. ఛాతీ, మెడ, తొడ భాగంలో ఎక్కువగా కోల్డ్ అబ్సెస్ తయారవుతాయి. ముసలి వారిలో బోన్ (ఎముక) చివరి భాగం ఎఫెక్ట్ అవుతుంది. వీపు కండరాల్లో స్పాజమ్ వల్ల రోగి గూని వచ్చినట్లు వంగిపోవడం వుంటుంది. రోగం నయమైపోయినప్పటికి వ్యాధి లక్షణాలన్ని తగ్గిపోయిన కైఫోసిస్ (గూని) మాత్రం అలాగే ఉంటుంది. కాని ఇన్ఫెక్షన్ వుండడం వల్ల ఇఎస్ఆర్ ఎక్కువగా ఉంటుంది.

**నిర్ధారణ పరీక్షలు :** ఎక్స్‌రేలో ఎముక డామేజ్ అయి ఉంటుంది. టిష్యూ వాపు, బోన్‌లో రీ కాల్సిఫికేషన్, ఎముక పై భాగం మందంగా, క్రొత్త ఎముక తయారీ ఉంటుంది. కార్టిలేజినస్ టిష్యూ మాత్రం డామేజ్ కాదు. జాయింట్ స్పేస్ తగ్గుతుంది. మార్జిన్స్ ఇరెగ్యులర్‌గా, హెజీ నెస్‌గా ఉంటుంది. పెరి అర్టిక్యులార్ ఆస్టియో ఫోరోసిస్ అంటుంది. రక్తం, టి.బి. పరీక్ష, కల్చర్, స్కానింగ్ సిటి, ఎంఆర్ఐ, బయాప్సీ, బోన్‌స్కాన్ ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**చికిత్స :** బెడ్ రెస్ట్, మంచి పోషకాహారం తీసుకోవాలి. ట్రాక్షన్, మొబలైజేషన్, కీమ్‌థిరపీ, టిబి చికిత్స, కాలీపర్స్ క్రచ్చర్స్ సపోర్ట్ కోసం వాడాలి. వైద్య పర్యవేక్షణలో చికిత్స అవసరం.

**కాంప్లికేషన్స్ :** ఆస్టియో మయలైటిస్, న్యూరాలాజికల్ ప్రాబ్లమ్స్ పారీ ప్లీజియా, కండరాలు కృశించిపోవడం, గూని, వెన్నెముక ప్రక్కకు వంగిపోవడం, నడకలో మార్పు ఎగుడు దిగుడుగా ఎముక నిర్మాణం, నొప్పులు, అవిటి తనం. జాయింట్ స్పెస్ తగ్గడం, ఆస్టియోఫోరోసిస్, అసియస్ ఎగ్రోజన్, బోన్ డీజినరేషన్, అట్రోఫీ, డీమినరలైజేషన్, ఫైబ్రస్ అంకోలోసిస్, ఎముకలు సన్నబడడం, జాయింట్స్ వాపు వంటి కాంపికేషన్స్, మందుల వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ◻

# ఒంటరితనాన్ని వదిలించుకుందాం...

జీవనశైలి, పని ఒత్తిడి కారణాలేవైనా చాలామంది మహిళలను డిప్రెషన్ వేధిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒంటరితనం బాధించకూడదంటే.. ఈ అలవాట్లు చేసుకోమంటున్నారు నిపుణులు.

✦ జీవితం ఎవరికీ పూల పాన్పు కాదు.. ఎదురయ్యే సంఘటనల్ని డీల్ చేసుకునే విధానమే వారిని గట్టెక్కిస్తుంది. అలాకాకుండా అన్నింటికీ ఎవరో ఒకరు తోడు కావాలనుకుకోవడం, మనసుకి నచ్చిన వారు పక్కనుంటేనే అన్నీ చేయగలను అనుకోవడం వల్ల. మీ ఒంటరి తనం పోగొట్టడానికి ఏవవైనా హాబీలను అలవాటు చేసుకోండి. ఉదాహరణకు మీకు మంచి ముగ్గులు పెట్టడమో, వంట చేయడమో వస్తే.. దానిలోనే ప్రత్యేకత సాధించడానికి ప్రయత్నించండి.



సామాజిక మాధ్యమాల వేదికగా వాటిని ప్రదర్శించండి. ఇవన్నీ మీకో గుర్తింపు తేవడమే కాదు.. ఒంటరితనాన్నీ దూరం చేస్తాయి.

✦ నలుగురిలో కలవడానికి బోలెడు మార్గాలు.. వ్యాయామం చేయడానికి రోజూ దగ్గర్లోని యోగా సెంటర్‌కో, పార్కుకో వెళ్లండి. కసరత్తులు మీ ఒంటికి శ్రమనూ, మనసుకు సాంత్వననూ అందిస్తాయి. కొత్త స్నేహాలకూ, ఆలోచనలకూ ఇవి వేధిక అవుతూయి. లేదంటే ఉదయమో, సాయంత్రమో వెల్లండి క్రమంగా మీలోని ఒత్తిడి దూరమవుతుంది.

✦ మీలో ఒంటరితనం అనే భావన రావడానికి మీ చుట్టూ ఉండే వ్యక్తులూ, సమాజం.. ఏదైనా కారణం కావొచ్చు. నిత్యం ఏదో ఒక ప్రతికూల పరిస్థితితో పోరాడాల్సి రావొచ్చు. అంతమాత్రాన మిమ్మల్ని మీరు తక్కువ చేసుకోవద్దు. ఏ రోజుకారోజు మీలోని ఓ నెగెటివ్ అంశాన్ని అధిగమించాలనే లక్ష్యం పెట్టుకోండి. ఏ విషయంలోనైనా వెనకబడి ఉంటే అందులో పట్టు తెచ్చుకోవడానికి ప్రయత్నిం చండి. ఇవన్నీ మీ ఒంటరితనాన్ని దూరంచేసేవే. ◻

# శ్రీకృష్ణుడి విశ్వరూపం

కురుక్షేత్ర యుద్ధంలో అర్జునుడికి శ్రీకృష్ణుడు విశ్వరూపాన్ని దర్శింపచేశాడు. అంతేనా.. ఆ పరంధాముడు తన విశ్వరూపాన్ని బాల్యావస్థలోనే పెంపుడు తల్లి యశోదకు తొలుత చూపించాడు. మన్ను తిన్నావా? అని దండించ వోయినప్పుడు నోరు తెరిచి తన నిజస్వరూపాన్ని చూపాడు. ఉద్యోగపర్వంలో రాయబారం కోసం ధృతరాష్ట్రుని కొలువుకు వెళ్లినప్పుడు కౌరవులు శ్రీకృష్ణుణ్ణి బంధించాలని ప్రయత్నించారు. వారిని హెచ్చరించటానికి తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. విజయుడికి నిజస్వరూపాన్ని ప్రదర్శించాడు. కురుక్షేత్ర యుద్ధసమయంలో భగవద్గీతను బోధిస్తూ విజయుడికి నిజస్వరూపాన్ని ప్రదర్శింపజేయడం జగద్విదితమే! ఇక చివరిసారి మహా భారత యుద్ధం తర్వాత శ్రీకృష్ణుడు సోదరి సుభద్రను తీసుకుని ద్వారకకు బయల్దేరాడు. మార్గమధ్యంలో ఉదంకుడు అనే రుషి అతిథ్యాన్ని స్వీకరించాడు. యుద్ధ విషయం తెలియని ఆ మహర్షి కౌరవుల క్షేమ సమాచారాలు అడిగాడు. వారు సమరంలో చనిపోయారని శ్రీకృష్ణుడు చెప్పాడు. అది విన్న ఉదంకుడు అతడిపై అగ్రహించాడు. నీకు యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉన్నా! ఆపలేదు అంటూ శపించబోయాడు. అప్పుడు శ్రీకృష్ణ పరమాత్మ ‘ ఓ మునీ! నీ తపోశక్తిని వృథా చేసుకోవద్దు. నేను సర్వాంతర్యామిని అంటూ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. ఇలా భారత, భాగవతాల్లో నాలుగుసార్లు శ్రీకృష్ణుడు తన దివ్యమైన విశ్వరూపాన్ని చూపాడు. ◻



ఆధ్యాత్మికం

# వీటితో మెరిసే జుట్టు సొంతం

మనం తీసుకునే ఆహారం మన జుట్టు, చర్మం పైన కూడా ప్రభావం చూపుతుంది. కాబట్టి చర్మం తాజాగా, కాంతివంతంగా ఉండాలన్నా, జుట్టు కుదుళ్ల బలంగా మారాలన్నా పోషకాలున్న పదార్థాలను ఆహారంలో చేర్చుకోవాల్సిందే. అవేంటో తెలుసుకుందాం..

✪. గుడ్డు, పెరుగులో మాంసకృత్తులు, విటమిన్-బి5 పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల ఈ పోషకాలన్నీ లభిస్తాయం. అంతేకాదు. మాడుకు రక్తప్రసరణ బాగా జరిగి జుట్టు పెరుగుతుంది. జుట్టు రాలడం పలుచబడడం వంటి సమస్యలు తగ్గుతాయి.

✪. సాల్మన్ చేపల్లో ఒమేగా-9 ఫ్యాటీ ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా మారుస్తాయి. మెరిసేలా చేస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు జుట్టు పొడిబారకుండా ఎండిపోయి గడ్డిలా మారకుండా చూస్తాయి.



✪ దాల్చిన చెక్క రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. కుదుళ్లకు పోషణను చేకూరుస్తుంది. కాబట్టి దాల్చిన చెక్క పొడినిఆహారంలో చేర్చుకోవడం మంచిది.

✪. పప్పుల్లోని మాంసకృత్తులు, ఇనుము జుట్టుకు ఎంతో మేలు చేస్తాయి.

✪. చిటగడ దుంపలో విటమిన్-ఎ పుష్కలంగా ఉంటుంది. ఇది మాడుపై తైలగ్రంథుల పనితీరును మెరుగుపరుస్తుంది. దాంతో జుట్టుకాంతివంతంగా కనిపిస్తుంది.

✪ బాదంలో పీచు మాంసకృత్తులతో పాటు మాంగనీస్, సెలీనియం, వంటి మూలకాలు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి జుట్టును మెరిపించడంతో పాటు బలంగా మారుస్తాయి. ◻



## కునాల్‌కపూర్‌ను స్వాగతించిన మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర' టీం

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్‌ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర' మేకర్స్ ఒక్కో అనౌన్స్‌మెంట్‌తో ప్రేక్షకు



లను సర్‌ప్రైజ్ చేస్తున్నారు. వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విశ్వంభరతో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి దర్శకుడు వశిష్ట అన్నీ కాఫ్ట్‌లో చాలా కేర్ తీసుకుంటున్నారు. విశ్వంభర టీమ్ ఇప్పుడు కమాండింగ్ పర్సనాలిటీ కునాల్ కపూర్‌ను ఈ మ్యాజిస్టిక్ వరల్డ్‌కి స్వాగతించింది. రంగ్ దే బసంతి, డాన్ 2, డిర్ జిందగీ మొదలైన అనేక బాలీవుడ్ ప్రాజెక్ట్‌లలో నటించిన కునాల్‌కపూర్‌ను ఈ మ్యాజిస్టిక్ వరల్డ్‌కి స్వాగతించింది. రంగ్‌దే బసంతి, డాన్2, డియర్ జిందగీ మొదలైన అనేక బాలీవుడ్ ప్రాజెక్ట్‌లలో నటించిన కునాల్ కపూర్ విశ్వంభరలో పవర్‌ఫుల్ పాత్రకోసం ఎంపికయ్యారు. మెగాస్టార్ చిరంజీవితో స్క్రీన్ షేర్ చేసుకునేందుకు కునాల్‌కు ఇది గొప్ప అవకాశం. విశ్వంభర 2025 సంక్రాంతి జనవరి 10న విడుదల కానుంది.

# 'పరువు' ప్రీ లాంచ్ ఈవెంట్

గోల్డ్‌బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ ప్రై.లి. బ్యానర్ మీద విష్ణుప్రసాద్ లగ్గిశెట్టి, సుస్మిత కొణిదెల నిర్మించిన జీ5 ఒరిజినల్ సిరీస్ 'పరువు' సిద్ధార్థ్ నాయుడు, వడ్లపాటి రాజశేఖర్ ఈ చిత్రానికి దర్శకులు. ఈ మూవీ నాగబాబు, నివేదా పేతురాజ్, నరేష్ అగస్త్య, ప్రణీతపట్నాయక్, బిందు మాధవి, అమిత్‌తివారి వంటివారు ప్రముఖ పాత్రలు పోషించారు. ఇక ఈ క్రమంలో 'పరువు' ప్రీ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. ఇందులో మొదటి ఎపిసోడ్‌ను అందరికీ చూపించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో.. వరుణ్ తేజ్ మాట్లాడుతూ, 'పరువు' పైలెట్ ఎపిసోడ్



బాగుంది. మా ఇంట్లో అందరం కలిసి ఫస్ట్ ఎపిసోడ్ చూశాం. థియేటర్ అయినా, ఓటీటీ అయినా ఆడియెన్స్ మంచి కాన్సెప్ట్‌లతో వస్తే ఆదరిస్తుంటారు. నేషనల్‌వైడ్‌గా అందరినీ ఆకట్టుకునేలా ఈ పరువు వెబ్ సిరీస్ రాబోతుంది. షో రన్నర్ పవన్ సాధినేని అద్భుతమైన దర్శకులు. పవన్‌కు కాంగ్రాట్స్. ఏ ఒక్కరూ కూడా కొత్త యాక్టర్స్‌ల అనిపించలేదు. నరేష్ అగస్త్య అద్భుతంగా నటించాడు. ఈ సిరీస్ పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు.


సుస్మిత కొణిదెల మాట్లాడుతూ, 'మా ప్రతీ ప్రాజెక్ట్‌కు మీడియా ఎంతో సహకరిస్తోంది. జీ5 టీం మాకు ఎంతో అండగా నిలబడుతోంది. గోల్డ్‌బాక్స్, మా పరువు ప్రాజెక్టుకు జీ5 టీం ఎంతో సహకరించింది. నా కోసం ఈవెంట్‌కు వచ్చిన వరుణ్ తేజ్‌కు థ్యాంక్స్. జీ5లో మా పరువుని వీక్షించండి. దర్శక, రచయత సిద్ధార్థ్ నాయుడు మాట్లాడుతూ, 'పరువు హత్యలు అనేది చాలా సున్నితమైన అంశం. రాయడం ఒకెత్తు అయితే, ఇలాంటి ప్రాజెక్ట్‌లను నిర్మించడం మరో ఎత్తు. సుష్మిత ఎంతో ధైర్యంతో ముందుకు వచ్చారు. ఆమె ఇచ్చిన సపోర్ట్‌తో మా ప్రాజెక్ట్ ఇక్కడి వరకు వచ్చింది. ఇలాంటి టాపిక్స్‌ను ఎంచుకునేందుకు జీ5 ధైర్యం చేసి ముందుకు వచ్చింది. ఈ సిరీస్ అందరినీ ఆకట్టుకుంటుంది అని అన్నారు.

దర్శక, రచయిత వడ్లపాటి రాజశేఖర్ మాట్లాడుతూ, మా మొదటి ఎపిసోడ్‌ను అందరూ చూశారు. ఆ ఎపిసోడ్‌లానే సిరీస్ అంతా ఆకట్టుకుంది. బీవీఎస్ రవి మాట్లాడుతూ, 'పరువు హత్యల మీద చాలా కథలు వచ్చాయి. కానీ ఇంకా రావాలి. మ్యూజిక్, కెమెరా, పర్ఫామెన్స్ ఇలా అన్నీ అద్భుతంగా ఉన్నాయి. టీంకు ఆల్‌ది బెస్ట్.

ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శరణ్య పొట్ల మాట్లాడుతూ, రెండేళ్లుగా ఈ టీం సిరీస్ కోసం పని చేస్తూ వచ్చింది. సుస్మిత ఎంతో సహకరించారు. ఎన్నో సవాళ్లను ఎదుర్కొని టీం వెబ్ సిరీస్ పూర్తి చేసింది అని అన్నారు. నరేష్ అగస్త్య మాట్లాడుతూ, నాకు ఇంత మంచి అవకాశం ఇచ్చిన సుష్మిత విష్ణుకి థ్యాంక్స్. ప్రణీత ఎంతో సహజంగా నటిస్తారు. ఫస్ట్ ఎపిసోడ్ ఎంతో ఎంగేజింగ్‌గా వుందో సిరీస్ మొత్తం అంతే ఎంగేజింగ్‌గా ఉంటుందని అన్నారు.

నివేదా పేతురాజ్ మాట్లాడుతూ, నాకు ఇలాంటి మంచి ప్రాజెక్ట్ ఇచ్చిన గోల్డ్ బాక్స్ సుష్మితకి థ్యాంక్స్. ఇలాంటి ప్రాజెక్ట్ నిర్మించడానికి చాలా గట్స్ కావాలి. ఇంతమంచి ప్రాజెక్టులో భాగమైనందుకు ఆనందంగా ఉంది. మా పరువుని అందరూ చూడండి.

జీ5 వైస్‌ప్రెసిడెంట్ సాయి తేజ దేశ్రాయ్ మాట్లాడుతూ. సిద్ధార్థ్ రాజ్ అద్భుతమైన స్క్రిప్ట్ ఇచ్చారు. సుస్మిత మంచి సపోర్ట్ ఇచ్చారు. నరేష్ అద్భుతంగా నటించారు. ఈ వెబ్‌సిరీస్ పట్ల ఎంతో సంతృప్తిగా ఉన్నాం. జీ5లో మా పరువుని చూడండి అని అన్నారు.




## సెప్టెంబర్ 27న 'దేవర' గ్రాండ్ రిలీజ్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'దేవర'. ప్రముఖ దర్శకుడు కొరటాల శివ డైరెక్షన్‌లో మీ మూవీ అత్యద్భుతంగా, శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోన్న ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్‌అలీఖాన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. చిత్ర యూనిట్ 'దేవర' మూవీ కొత్త రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేసింది. ప్రేక్షకులకు ఈ హై యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించటానికి దీన్ని రెండు భాగాలుగా రూపొందిస్తున్నారు. అందులో తొలిభాగం 'దేవర: పార్ట్ 1, సెప్టెంబర్ 27న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఎంటైర్



ఇండియాలోని సినీ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ పాన్ ఇండియా భారీ చిత్రాన్ని విడుదల చేయటానికి ఇదే కరెక్ట్ డేట్ అని మేకర్స్ భావిస్తున్నారు. తాజా రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్‌లో 'దేవర' చిత్రంపై అంచనాలు మరింతగా పెరి గాయి. ఎన్టీఆర్ పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజన్స్ కొరటాల శివ టేకింగ్‌ను ఎప్పుడెప్పుడు సిల్వర్ స్క్రీన్‌పై చూద్దామా అని అభిమానులు, ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 'దేవర'గా టైటిల్ పాత్రలో మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ నటిస్తోన్న ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షూన్ టామ్ చాకో, నరైన్ కీలక పాత్రలను పోషించారు. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ. కె ఈ సినిమాను నిర్మిస్తున్నారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్, ఆర్.రత్నం వేలు సినిమాటోగ్రఫీ, సాబు శిరిల్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

## 'ప్రణయ గోదారి' టైటిల్ పోస్టర్

ప్రముఖ కమీడియన్ అలీ ఇంటి నుంచి సదన్ హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారు. సదన్ హీరోగా, ప్రియాంకప్రసాద్ హీరోయిన్‌గా పిఎల్‌వి క్రియేషన్స్‌పై పారమళ్ల లింగయ్య నిర్మిస్తున్న చిత్రం 'ప్రణయ గోదారి'. ఈ చిత్రానికి పి.ఎల్.విఘ్నేష్ దర్శకుడు తాజాగా ఈ మూవీ టైటిల్ ఫస్ట్‌లుక్‌ను ప్రముఖ సంఘసేవకులు అంబర్‌పేట శంకరన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట్ శంకర్ మాట్లాడుతూ, చిన్న చిత్రాలకు సినీ పరిశ్రమలోని అందరూ అండగా నిలవాలి. చిన్న సినిమా అయినప్పటికీ మంచి కంటెంట్‌తో వస్తున్న ప్రణయగోదారి సినిమా పెద్ద హిట్ అవుతుందని ఆశిస్తున్నాను. నిర్మాత పారమళ్ల లింగయ్యకు ఈ సినిమా ద్వారా మంచి సక్సెస్ పాటు, డబ్బులు కూడా రావాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. నిర్మాత పారమళ్ల లింగయ్య మాట్లాడుతూ, నాకెంతో ఇష్టమైన అంబర్‌పేట శంకరన్న 'ప్రణయ గోదారి' పోస్టర్ రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. త్వరలోనే ఈ సినిమాను ప్రేక్షకులముందుకు తీసుకువస్తాం. అందరూ ఆదరించి మా చిత్రాన్ని పెద్ద హిట్ చేయాలని కోరారు. ఈ చిత్రంలో హీరోగా ప్రముఖ హాస్యనటుడు అలీ సోదరుడు కుమారుడు సదన్ హీరోగా ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా ఇతర కీలకపాత్రలలో సాయికుమార్, 30 వైఆర్‌ఎస్‌పృథ్వీ, జబర్దస్త్ రాజ మౌళి, సునిల్ రావి నూతల తదితరులు నటిస్తున్నారని తెలిపారు. దర్శకుడు పి.ఎల్ విఘ్నేష్ రూపొందించిన ఈ సినిమాకు మార్కండేయ సంగీత దర్శకుడిగా, ఈదర ప్రసాద్ కెమెరామెన్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యాదయ్యగౌడ్ కాలేరమేష్, వరికుప్పల వెంకట్‌రాములు (వీవీఆర్), నాగులఆనంద్‌కుమార్ నేత, గోదాస్‌జగన్ పసులలక్ష్మయ్య చిన్నోళ్లరాజశేఖర్, శివ, మహేష్ అసిస్టెంట్ డైరెక్టర్ గంటశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నటీనటులు: సదన్, ప్రియాంకప్రసాద్, సాయి



కుమార్, 30వైఆర్‌ఎస్‌పృథ్వీ, జబర్దస్త్ రాజమౌళి, సునిల్ రావునూతల. సాంకేతిక బృందం, బ్యానర్: పిఎల్‌వి క్రియేషన్స్, నిర్మాత: పారమళ్లలింగయ్య, దర్శకుడు: పి ఎల్ విఘ్నేష్, సంగీత దర్శకుడు: మార్కండేయ, కెమెరామెన్: ఈదరప్రసాద్, కొరియోగ్రాఫర్: కళాధర్, మోహనకృష్ణ, రజిని, ఫైట్‌మాస్టర్: శంకర్, అహ్మద్, అసిస్టెంట్ డైరెక్టర్: గంట శ్రీనివాస్, పిఆర్ఒ: ఎస్ఆర్ ప్రమోషన్స్ తదితరులు.

## 'డకాయిట్' షూటింగ్‌లో శృతిహాసన్

అడివి శేష్ మెగా పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్' – హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. హీరోయిన్‌గా నటిస్తున్న శ్రుతిహాసన్ ఈ షెడ్యూల్‌లో టీమ్‌తో జాయిన్ అయింది. ఈ ఇంపార్టెంట్, మ్యాసీవ్ యాక్షన్ షెడ్యూల్‌లో మేకర్స్ లీడ్ కాస్ట్ కీలకమైన సన్నివేశాలు, యాక్షన్ పార్ట్‌ను చిత్రీకరిస్తున్నారు. ఈ సందర్భంగా శృతిహాసన్, శేష్‌తో సెల్ఫీని షేర్ చేశారు. డకాయిట్ ఇద్దరు మాజీ ప్రేమికుల కథ, వారు తమ లైఫ్‌ని మార్చడానికి వరుస దోపిడీలకు ఏకం కావాలి. అడివి శేష్ 'క్షణం', 'గూఢాచారి'తో సహా పలు తెలుగు బ్లాక్ బస్టర్లకు డివోపీగా పనిచేసిన షానీల్ డియో ఈ సినిమాతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. శేష్, శ్రుతి జంటగా నటిస్తున్న తొలిచిత్రం ఇది. ఈ ప్రాజెక్ట్‌ను సుప్రియ యార్లగడ్డ నిర్మించగా, సునీల్ నారంగ్ సహ నిర్మాత అన్నపూర్ణ స్టూడియోస్ ప్రజెంట్ చేస్తోంది. హిందీ, తెలుగు భాషల్లో ఏకకాలం లో చిత్రీకరిస్తున్నారు. అడివి శేష్ షానీల్ డియోనఈ చిత్రానికి కథ స్క్రీన్‌ప్లే కూడా అందించారు. ఈ చిత్రం 2022లో ప్రశంసలు పొందిన 'మేజర్' తర్వాత శేష్ యొక్క సెకెండ్ స్ట్రయిట్ హిందీ మూవీ. సినిమాకు సంబంధిం చిన మరిన్ని వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేస్తారు. నటీనటులు: అడివి శేష్, శృతిహాసన్. సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: షానీల్‌డియో, కథ, స్క్రీన్‌ప్లే: అడివిశేష్, షానీల్‌డియో, నిర్మాత: సుప్రియ యార్లగడ్డ, సహనిర్మాత: సుప్రియ యార్లగడ్డ, సహనిర్మాత: సునీల్‌నారంగ్, సమర్పణ: అన్నపూర్ణ స్టూడియోస్, పీఆర్వో: వంశీ –శేఖర్ తదితరులు.



## 'మ్యూజిక్ షాప్ మూర్తి' చిత్రం పెద్ద సక్సెస్ అవ్వాలి..

అజయ్‌ఘోష్, చాందినీచౌదరి ప్రముఖ పాత్రల్లో నటించిన చిత్రం 'మ్యూజిక్ షాప్ మూర్తి' ఫ్లై హై సినిమాస్ బ్యానర్‌పై హర్షగారపాటి, రంగారావు గారపాటి ఈ మూవీనీ నిర్మించారు. శివపాలడుగు ఈ సినిమాకి కథ, కథనాన్ని అందించి దర్శకత్వం వహించారు. ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు దర్శకుడు సాయిరాజేష్, నిర్మాత ధీరజ్ మొగిలినేని ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ ఈవెంట్‌లో సాయిరాజేష్ మాట్లాడుతూ, ఓవర్సీస్‌లో మా బేబీ సినిమాను హర్షగారు రిలీజ్ చేశారు. ఆయనకున్న కాన్ఫిడెన్స్‌తోనే మా చిత్రం బయట వచ్చింది. ఇది హర్ష సినిమా అని నాకు ముందుగా తెలియదు. మనసుతో, ఇష్టంతో, ప్రేమతో ఈ సినిమాను దర్శకుడు తీశాడని ట్రైలర్ చూస్తేనే తెలుస్తుంది. ఎలాంటి పాత్రైనా ఆయన నటించగలరు. ఈ మూవీకి పెద్ద సక్సెస్‌అవ్వాలి అని అన్నారు. ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, అజయ్‌ఘోష్ తన నటన అన్నివర్గాల వారిని ఇన్‌స్పైర్ చేసేలా ఉంటుంది. ఎమోషనల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుంది. చాందినీగారు ఈ చిత్రానికి పిల్లర్‌గా



కనిపిస్తారు. ఆమని అద్భుతంగా నటించారు. సినిమా టీం చాలా కష్టపడింది. ఈ చిత్రం సక్సెస్ అయితే మంచి పేరు వస్తుంది. ఈ టీంకు మంచి సక్సెస్ రావాలి' అని అన్నారు. అజయ్‌ఘోష్ మాట్లాడుతూ, మా చిన్నచిత్రాన్ని అశీర్వదించడానికి మనసున్న మహారాజులు వచ్చారు. ఈ వెంట్‌కు గెస్టుగా వచ్చిన సాయిరాజేష్, దీరజ్ మొగిలినేనికి థ్యాంక్స్. ఈ సినిమాను అందరూ చూడండి అని అన్నారు. చాందినీ మాట్లాడుతూ, ఇలాంటి చిత్రంలో నటించడం ఆనందంగా ఉంది. ఎమోషనల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు. అందరికీ నచ్చేలా ఉంటుంది. శివపాలడుగు మాట్లాడుతూ, మా చిత్రం అందరికీ వంద శాతం నచ్చుతుంది. అందరూ ఎంజాయ్ చేసేలా ఈ చిత్రం ఉంటుంది. మా సినిమాను చూసి ఆదరించండి. హర్షగారపాటి మాట్లాడుతూ, అజయ్‌ఘోష్ ఎంతటి నటుడో ఈ చిత్రం చూస్తే అందరికీ తెలుస్తుంది. చాందినీ చౌదరికీ థ్యాంక్స్ అన్నారు.

# 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్' ప్రీ రిలీజ్

చైతన్యరావ్, హెబ్బాపటేల్ జంటగా నటిస్తున్న సినిమా 'హనీమూన్ ఎక్స్‌ప్రెస్'. ఈ చిత్రాన్ని న్యూరీల్ ఇండియా బ్యానర్‌పై కేకేఆర్, బాలరాజ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాని ప్రయోగాత్మకంగా ఫ్యూజరిస్టిక్ రొమాంటిక్ కామెడీగా దర్శకుడు బాల రాజశేఖరుని రూపొందించారు. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా ఈ నెల 21న వరల్డ్ వైడ్ థియేటర్ల లో రిలీజ్ అవుతుంది. ఈ కార్యక్రమంలో నటుడు కేఎల్‌ప్రసాద్ మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా కంటెంట్ చాలా ఇన్నోవేటివ్‌గా ఉంది. ఈ తరం ప్రేక్షకులు బాగా ఇష్టపడే సినిమాలా ఉండబోతోంది. హీరో హీరోయిన్స్ చైతన్య రావ్, హెబ్బా పటేల్‌కు, డైరెక్టర్ బాలకు ఆల్‌ది బెస్ట్ చెబుతున్నా అన్నారు. గాయకుడు దీపు మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాలో పాట పాడే అవకాశం ఇచ్చిన సంగీత దర్శకుడు కల్యాణిమాలిక్‌కి థాంక్స్. ఈ సినిమాలో సాంగ్స్ చాలా బాగుంటాయి. నేను ఈ మూవీలో పార్ట్ అయినందుకు సంతోషంగా ఉంది అన్నారు. సింగర్ స్ఫూర్తి జితేందర్ మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాలో తెలుగు, స్పానిష్ సాహిత్యం కలిపి ఒక కొత్త తరహా పాటను నేను పాడాను. ఈ పాట తెలుగు శ్రోతలకు కొత్త అనుభూతిని ఇస్తుంది. దర్శకుడు బాల మా నాన్న ఫ్రెండ్స్. నేను స్పానిష్ సాంగ్స్ రాయడం బాలకి తెలుసు. అలా నాకు ఈ మూవీలో అవకాశం ఇచ్చారు. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాలో మీ అందరి బిగ్ సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. దర్శకుడు దశరథ్ మాట్లాడుతూ, దర్శకుడు బాల రాజశేఖర్ నాకు మంచి మిత్రుడు. ఆయన హాలీవుడ్‌లో బ్లైండ్ యాంబిషన్, గ్రీన్ కార్డ్ ఫీవర్ అనే మూవీస్ చేశాడు. ఇప్పుడు టాలీవుడ్‌కు వచ్చి హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా రూపొందించారు. హీరో చైతన్యరావ్ నాకు మంచి ఫ్రెండ్. ఈ మూవీకి



కళ్యాణి మాలిక్ మంచి సాంగ్స్ ఇచ్చారు. ఈ నెల 21న థియేటర్స్‌లోకి వస్తున్న ఈ సినిమాను మీరంతా ఆదరించాలని కోరుకుంటున్నా. టీమ్ అందరికీ అల్ ది బెస్ట్ అన్నారు. దర్శకుడు, నటుడు అవసరాల శ్రీనివాస్ మాట్లాడుతూ, నేను యూఎస్‌లో ఉన్నప్పుడు మా ఫేవరేట్ డైరెక్టర్స్‌ను ఈ మెయిల్ ద్వారా సంప్రదించేవాడిని అలా డైరెక్టర్ బాలగారిని అప్రోచ్ అయ్యాను. ఆయన మూవీకీ పనిచేయాలని ఉందని అడిగాను. బాల రూపొందించిన బ్లైండ్ యాంబినేషన్ సినిమాకు షెడ్యూల్‌లో జాయిన్ అయ్యాను. బాల ఫస్ట్ తెలుగు సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాననిఅన్నారు. ఆర్ట్ సినిమాటోగ్రఫీ శిష్టా వివిఎమ్ కె మాట్లాడుతూ, దర్శకుడు నాకు మంచి ఫ్రెండ్ అయిన బాలతో కలిసి వర్క్ చేయడం హ్యాపీగా ఉంది. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమాకు మీ అందరి సపోర్ట్ కావాలని రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు. హీరోయిన్ హెబ్బా పటేల్ మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చి సపోర్ట్ చేసిన గెస్ట్‌లు అందరికీ థ్యాంక్స్. ఈ సినిమాతో ఎగ్జైటింగ్, ఇంట్రెస్టింగ్ జర్నీ చేశాను. ఈ నెల 21న హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా రిలీజ్‌కు వస్తోంది. మీరంతా థియేటర్స్‌లో చూసి ఆదరిస్తారని కోరుకుంటున్నాని అన్నారు. దర్శకుడు బాల రాజశేఖరుని మాట్లాడుతూ, హనీమూన్ ఎక్స్‌ప్రెస్ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు వచ్చిబ్లెస్ చేసిన అతిథులందరికి అందరికీ థ్యాంక్స్. హనీమూన్ ఎక్స్‌ప్రెస్ మూవీ మంచి రొమాంటిక్ కామెడీ మూవీగా హనీమూన్ ఎక్స్‌ప్రెస్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

# మహారాష్ట్ర మిత్రులమధ్య పెరుగుతున్న అంతరాలు

## ఆర్ఎస్ఎస్ పత్రిక కథనంపై ఎన్సీపీ ఆగ్రహావేశాలు



**ముంబయి, జూన్ 14:** మహారాష్ట్రలో బిజెపి మిత్ర పక్షాల మధ్య మాటలయుద్ధం చెలరేగింది. ఆర్ఎస్ఎస్ పరిధిలోని ఆర్గనైజర్ పత్రికలో వచ్చిన కథనంపై ఎన్సీపీ అజిత్‌వర్గం మండిపడింది. బిజెపి ఎన్నికల్లో అజిత్‌పవార్‌ఎన్సీపీతో కలిసి వెళ్లకపోతే మంచి జరిగి ఉండేదని వెల్లడించింది. ఇండియా బ్లాక్ 30 స్థానాలను ఇటీవలి లోక్‌సభ ఎన్నికల్లో గెలుచుకుంది. బిజెపి మిత్రపక్షాలు కేవలం 17 స్థానాలకే పరిమితం అయితే ఎన్సీపీ కేవలం ఒకే ఒక్కస్థానం గెలిచింది. మహారాష్ట్ర వాస్తవానికి లోక్‌సభలో 48 స్థానాలను కలిగి ఉంది. ఉత్తరప్రదేశ్ 80 సీట్ల తర్వాత రెండోస్థానాలో మహారాష్ట్ర ఉంటుంది. బిజెపి ఇటీవలే ఒక సర్వేను అంతర్గతంగా నిర్వహించింది. ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేస్తేనే మరిన్ని స్థానాలు గెలుచుకోగలమని భావిస్తోంది. సీనియర్ ఆర్ఎస్ఎస్ నాయకుడు బిజెపి అజిత్‌పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీతో కలిసి వెళ్లడం అనేది తప్పుడు సలహా ఇచ్చినట్లవుతుందని విశ్లేషించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఈ తప్పుడు సలహాతోనే బిజెపి పోటీ చేసిందని, అందువల్లనే బిజెపి మద్దతుదారులు ఎంతోమంది నిరాశకు గురయ్యారన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఏళ్లతరబడి పోరాటంచేసిన మనం మళ్లీ అదే పంథాకు వెళ్లడమేమిటని, ఆర్ఎస్ఎస్ రతన్ శార్దా తన వ్యాసంలో విశ్లేషిస్తూ బిజెపి తన బ్రాండ్ వాల్యూను తనే తగ్గించుకుందన్నారు. అయితే ఎన్సీపీ నేత ప్రఫుల్‌పటేల్ మాట్లాడుతూ ఈ వ్యాసం వల్ల మిత్రులిద్దరిలోను పొరపొచ్చాలున్నాయని భావించలేమన్నారు. బిజెపి వైఖరిని ఒక వార పత్రిక కథనం ప్రతిబింబించదన్నారు. అయినా ఆ వ్యాసకర్తకూడా ఆ రీతిలో వ్యాసాన్ని మలచకూడదన్నారు. ఎన్సీపీ యువజన నేత సూరజ్ చవాన్ మాట్లాడుతూ బిజెపి మంచిగా పనిచేస్తే ఆ క్రెడిట్ ఆర్ఎస్ఎస్‌కు ఇస్తారని, ఓటమి వస్తే అజిత్‌పవార్‌ను ఎద్దేవాచేస్తారన్నారు. బిజెపినేత ప్రవీణ్ దారేకర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ మనం దరికీ తండ్రి స్థానంలో ఉన్న సంస్థ అని ఆర్ఎస్ఎస్‌పై వ్యాఖ్యలు అర్థరహితం అన్నారు. ఆ సంస్థపై సూరజ్ అలా మాట్లాడకూడదన్నారు. ఎన్సీపీపై బిజెపి ఎప్పుడూ వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదన్నారు. కేంద్ర మంత్రివర్గంలో సహాయ మంత్రిపదవిని ఎన్సీపీ నిరాకరించిన తర్వాత రెండుపార్టీలమధ్య వాగ్వాదాలు తారస్థాయికి చేరుతున్నాయి. కేబినెట్ బెర్త్ మాత్రమే కావాలంటూ ఎన్సీపీ ప్రఫుల్ పటేల్, అజిత్‌పవార్ ఇద్దరూ కూడా పట్టుబట్టారు. ఎన్సీపీ పరంగా పటేల్ కేంద్ర మాజీ కేబినెట్‌మంత్రి అని సీనియర్‌నేత అని ఇపుడు జూనియర్ మంత్రిపదవి అంటే ఎలా తీసుకుంటామని అజయ్ ప్రకటించారు. అయితే కొంతసమయం వేచి ఉంటామన్నారు. పటేల్ కూడా మాట్లాడుతూ తాను గతంలో కేబినెట్ మంత్రిగా పనిచేసానని ఇపుడు సహాయ మంత్రిగాచేయడం పదవి హోదాను తగ్గించడమేనన్నారు. ఇపుడు తాజాగా అక్టోబరులో జరిగే సర్వేలు రెండుపార్టీలమధ్య అగాధాన్ని పెంచుతున్నాయి. ఈలోగా వెళితేనే కనీస మెజార్టీ లభిస్తుందని చెపుతున్నారు. ఏక్‌నాథ్ షిండే శివసేనతో మాత్రమే వెళ్లితే ఎలా ఉంటుందన్న సర్వేలు కూడా చేసారు. ఇపుడు ఎన్సీపీతో టైఅప్ కొనసాగించాలా వద్దా అన్న అంశంపై బిజెపి సమగ్ర సర్వేచేస్తోంది.

# ఉక్రెయిన్‌కు రూ.4.17లక్షల కోట్ల రుణం!



**బార్గో ఇగ్నాజియో, జూన్ 14 :** రష్యాతో యుద్ధంలో భీకరంగా పోరాడుతున్న ఉక్రెయిన్‌కు మరింత అండగా నిలిచేందుకు జీ7 దేశాలు ముందుకొచ్చాయి. ఆ దేశానికి రూ.4.17 లక్షల కోట్ల రుణం ప్యాకేటజీ అందించాలని నిర్ణయించారు. వివిధ దేశాల్లో స్తంభింపజేసి రష్యా ఆస్తుల నుంచి వచ్చే ఆదాయం నుంచి వచ్చే ఆదాయం, వడ్డీ నుంచి ఈ నిధులను సమకూర్చాలని తీర్మానించాయి. ఇటలీలో జీ7 శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైన వేళ ఈ మేరకు కీలక పరిణామం చోటు చేసుకుంది. రష్యాపై ఆంక్షల కారణంగా ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో దాదాపు 21.72 లక్షల కోట్ల విలువైన ఆ దేశ ఆస్తులు స్తంభింపజేసి ఉన్నాయి. వాటిలో అత్యధికం ఐరోపా దేశాల్లోనివే. సాంకేతికంగా చట్ట పరంగా సమస్యలు తలెత్తకుండా ఆ ఆస్తుల నుంచి నిధులు ఎలా సమకూర్చాలన్నదానిపై జీ 7 దేశాలు విస్తృతంగా సమాలోచనలు జరపనున్నాయి. ఉక్రెయిన్‌పై యుద్ధానికి దిగి భారీ విధ్వంస సృష్టించినందుకు రష్యా పరిహారం చెల్లించేదాకా.. ప్రస్తుతం స్తంభింపజేసిన ఆ దేశ ఆస్తులపై ఆకాంక్షలను తొల గంచకూడదని అమెరికా, ఐరోపా దేశాలు నిర్ణయించాయి. తాజా రుణప్యాకేజీలో భాగంగా తొలి విడుత నిధులు ఈ ఏడాది ఉక్రెయిన్‌కు పైయుద్ధానికి దిగి భారీ విధ్వంసం సృష్టించినం దుకు రష్యా పరిహారం చెల్లించేదాకా.. ప్రస్తుతం స్తంభిం పజేసిన ఆ దేశ ఆస్తులపై ఆంక్షలను తొలగిం చకూడదనీ అమెరికా ఐరోపా దేశాలు నిర్ణయించాయి. తాజా రుణ ప్యాకేజీలో భాగంగా తొలి విడద నిధులు ఈ ఏడాది ఉక్రెయిన్‌కు అందనున్నాయి. శుక్రవారం దీనిపై సంయుక్త ప్రకటన వెలువడనుంది. 'జీ7'లో కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్, ఆమె రికా సభ్యదేశాలు. ఉక్రెయిన్‌కు సైనికేతర సా యం కింద తాము సొంతంగా 31 కోట్ల డాలర్లు అంద జేయనున్నట్లు బ్రిటన్ ప్రధాని ప్రకటించారు.

## సిఎం, డిప్యూటి సిఎంలు ముచ్చటపడిన రేమాండ్స్ రోల్స్‌రాయిస్ ఔట్‌డేటెడ్ లగ్జరీ కారు



**ముంబయి, జూన్ 14:** ముంబయి కోస్టల్‌రోడ్ రెండోదశ ప్రాజెక్టుప్రారంభోత్సవం సందర్భంగా రేమండ్‌ఛైర్మన్ గౌతమ్ వి సింఘానియా వద్ద ఉన్న వింటేజ్‌కారులో ప్రయాణించిన మహారాష్ట్ర సీఎం, డిప్యూటి సిఎంలు కారు నంబరు ప్లేటులో తప్పులు ఉండటం గమనించలేదు. సీఎం ఏక్‌నాథ్‌షిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవిస్, అజిత్‌పవార్‌లు 94 ఏళ్లనాటి వింటేజ్ రోల్స్‌రాయిస్‌లో ఎంసిఆర్ రూటులో కొద్దిదూరం ప్రయాణించారు. ఈ సమాచారం తెలుసుకున్న థాణె సోషల్ వర్కర్ బిను వర్గీస్ రోల్స్‌రాయిస్ 20/25 సేకరించి ఆర్టీఓ అధికారులకు సహకరించారు. ఓపెన్‌టాప్ కారు అక్రమంగా రోడ్లపై నడుస్తోందని ఆర్టీఓకు సమాచారం ఇచ్చారు. రోల్స్‌రాయిస్ ఫిట్‌నెస్ వాలిడిటీ కూడా 2024 జనవరితోనే ముగిసింది. పన్నులు కూడా 2022 ఏప్రిల్‌వరకే చెల్లించారు. బీమా 2023 జనవరితోనే ముగిసింది. 2022 సెప్టెంబరు తర్వాత ఎలాంటి పియుసి కూడా లేదని తేలింది. ఈ రోల్స్‌రాయిస్ పత్రాలను రెండేళ్ల గడిచినా మహారాష్ట్రనుంచి తెలంగాణకు బదిలీకాలేదు. అలాగే రెండేళ్లయినా ఎన్ఒసి తీసుకోలేదని నంబర్‌ప్లేట్‌పైనా ఎంహెచ్ 04జెయు 4733గా మాత్రమే ఉంది. ఈ నంబరు ఒక ట్రక్కుకు సంబంధించిందని తేలింది. దీన్నిబట్టిచూస్తే రోల్స్‌రాయిస్ అక్రమంగా రోడ్లపై తిరుగుతున్నట్లు ధృవీకరించారు. టాప్ లెవెల్ వివిఐపిలను తీసుకువెళ్లినా ఎలాంటి చట్టపరమైన నిబంధనలు భర్తీచేయకుండా ఒక లావారిస్‌గానే తిరుగుతోందని సోషల్ వర్కర్ వర్గీస్, ఆర్టీఓ అధికారులు పేర్కొన్నారు. రేమాం డ్‌గ్రూప్ అధికారులు కూడా ఈ సమాచారం రేమాండ్స్ అధినేత ప్రస్తుతం యూరోప్‌లో ఉన్న సింఘానియాకు చేరవేసారు. అలాగే ఆయన కూడా వెంటనే ఆర్టీయే అధికారులతో క్రాస్ చెక్ చేయాలని కోరారు.

## స్విట్జర్లాండ్ సదస్సుకు భారత్ ప్రతినిధి బృందం

### ప్రధాని మోడీకి ఉక్రెయిన్ అధ్యక్షుడి ధన్యవాదాలు

**రోమ్,జూన్ 14:** స్విట్జర్లాండ్‌లో ఉక్రెయిన్‌పై జరగనున్న అంతర్జాతీయ సదస్సుకు భారత్ ఉన్నతస్థాయి ప్రతినిధి బృందాన్ని పంపించాలని ప్రధాని మోడీకి ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీ విజ్ఞప్తిచేసారు. గ్రూప్7 సదస్సు సందర్భంగా కలుసుకున్న నేతలంతా కూడా ఈ సదస్సుకోసం జరుగుతున్న ఏర్పాట్లపైనా సమీక్షచేసారు.

ఈ సదస్సుకు సుమారు 100కుపైగా దేశాలు హాజరు అవుతాయని ఉక్రెయిన్ అంచనా వేస్తోంది. అలాగే భారత్‌కూడా ఈ సదస్సుకు ఉన్నతస్థాయి ప్రతినిధిబృందాన్ని పంపించేందుకు ప్రధాని మోడీ సుముఖత వ్యక్తం చేయడంపట్ల జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలిపారు. ఉక్రెయిన్ రష్యా దండయాత్రను వెంటనే నిలిపివేసి శాంతిచర్చలను షురూ చేయాలని ప్రపంచంలోని అగ్రరాజ్యాలు ఐక్యరాజ్యసమితితో సహా అన్ని దేశాలు కోరుతున్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే స్విట్జర్లాండ్‌లో అంతర్జాతీయ సదస్సును నిర్వహించనున్నారు.



## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్ఐఎ విస్తృత సోదాలు

**న్యూఢిల్లీ, జూన్ 14:** ఛత్తీస్‌ఘర్‌లోని నిషేధిత సిపిఐ మావోయిస్టుసంస్థ ఓవర్‌గ్రౌండ్ వర్కర్లు పనిచేస్తున్నారన్న సమాచారంతో ఎన్ఐఎ రాష్ట్రంలో పలుచోట్ల దాడులునిర్వహించింది. ఈ దాడుల్లో అనేక మొబైల్‌ఫోన్లు 2.98 లక్షల నగదును కూడా స్వాధీనంచేసుకున్నారు. ఈ అనుమానితుల ఆవరణలన్నింటిపైనా దాడులు చేసారు. నిషేధిత సిపిఐ మావోయిస్టు మెయిన్‌పూర్, నౌపడా డివిజన్ యూనిట్‌పరిధిలోనే ఈ వర్కర్లుపనిచేస్తున్నట్లు సమాచారం. ఎన్ఐఎ బృందాలు ఆరుగురు అనుమానితుల ఇళ్లల్లో విస్తృత సోదాలునిర్వహించారు. బడేగోబ్రా గ్రామంలో ఈ తనిఖీలు జరిగాయి. గరియ బంద్ జిల్లాలోని మణిపూర్‌పోలీస్ స్టేషన్‌పరిధిలో ఈగ్రామం ఉంది. 2023 ఎన్నికల సమయంలో ఇండో టిబెట్ బోర్డర్ పోలీస్ 615 బెటాలియన్ హెడ్‌కానిస్టేబుల్ ఈ నిషేధిత సంస్థ జరిపిన దాడుల్లో తీవ్రంగా గాయపడ్డాడు. 2024 ఫిబ్రవరిలో ఎన్ఐఎ ఈ కేసు దర్యాప్తుచేపట్టింది. నిషేధిత సిపిఐ మావోయిస్టు కార్యకర్తలే ఈ ఘాతుకానికిపాల్పడినట్లు ఎన్ఐఎ నిర్ధారించింది.

# బందీల విడుదలకు ఇజ్రాయెల్ అండర్‌కవర్ ఆపరేషన్



**గాజా, జూన్ 14:** గాజాలో హమాస్ బందీలుగా ఉన్న ఇజ్రాయిలీలను గుర్తించేందుకు ఇజ్రాయెల్ వేగులు అండర్‌కవర్ ఆపరేషన్‌చేసారు. గాజాకు వెళ్లి బందీలను గుర్తించేందుకు ప్రాణాలకు తెగించారు. న్యూసీరత్‌లో బందీలు ఉన్నట్లు తెలుసుకున్న ఇజ్రాయిల్ శక్తులు వారిని రక్షించేందుకు ముందు ఆప్రాంతంలోని భవనాలన్నింటిపైనా రిహార్సల్స్ నిర్వహించారు. న్యూసీరాత్ శరణార్థి శిబిరం గాజాస్ట్రిప్ మధ్యలో ఉంది. అది పాలస్తీనా ప్రాదేశిక పరిధిలో ఉంది. ఈ శిబిరం చుట్టు అనేక మార్కెట్లు ఉంటాయి. అక్కడే హమాస్ ఇజ్రాయిలీ మహిళ నోవా అర్గామణిని బందీగా ఉంచారు. ఆమెతోపాటు మరో ముగ్గురు బందీలు ఆ ప్రాంతంలో ఉన్నారు. ఇజ్రాయిల్‌కమాండోలు ఈ శిబిరంపై మెరుపుదాడిచేసి అందరినీ రక్షించారు. ఉదయం 11 గంటలకు రక్షణ చర్యలుప్రారంభించారు. ఇజ్రాయిల్ సైనికులు అపార్టుమెంట్‌లోకి చొరబడ్డారు. అర్గామణిని చేరి మిమ్మల్ని రక్షిస్తున్నామని చెప్పారు. అలాగే అల్మాగ్ మీర్‌జాన్ ఆంద్రే కోజ్‌లోవ్, ష్లోమీ జివ్ ముగ్గురినీ కూడా రక్షించారు. ఈఆపరేషన్‌లో వేలాదిగా బలగాలు, అధునాతన సాంకేతికపరిజ్ఞానం డిజిటల్ డేటా, డ్రోన్ ఫుటేజి, కమ్యూనికేషన్లలోకి చొరబడి మొత్తం సమాచారం సేకరించి బందీల ప్రాంతాన్ని గుర్తించారు. 1976లో ఉగాండాలో నిర్వహించిన కౌంటర్ టెర్రరిజమ్ ఆపరేషన్ తరహాలోనే నిర్వహాఇంచారు. ఆనాడు ఎయిర్‌ఫ్రాన్స్ విమానాన్ని టెల్ అవీవ్‌నుంచి పారిస్‌కు వెళ్లే విమానం హైజాక్‌చేసారు. ఆనాడే ఉగాండాలో ఈ యాంటీ టెర్రర్ ఆపరేషన్ ఇజ్రాయిల్ విజయవంతంగా నిర్వహించింది. ఇజ్రాయిల్ ఆర్మీచీఫ్ ఐడిఎఫ్ చీఫ్ హెర్జీ హాలేవి ఇతర ఉన్నతస్థాయి అధికారులు కమాండ్ రూమ్ నుంచి పర్యవేక్షించారు. ఒక పౌర వాణిజ్య వాహనం తరహాలో ట్రక్కులో అండర్‌కవర్ కాప్స్ వెళ్లారు. మరోపక్క తెల్లటి మెర్సిడిస్‌ను ఫర్నిచర్‌తో నింపారు. టార్గెట్‌ప్రాంతానికి తరలివెళ్లాయి. హటాత్తుగా గన్‌ఫైర్ కనిపించింది. హమాస్ మిలిటెంట్లతో ఇజ్రాయిల్ అండకవర్ కాప్స్ తెగబడి పోరాడారు. ఈ ఆపరేషన్‌లో 270 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. ఇరువైపులా జరిగిన కాల్పులవల్లన వారు చనిపోయినట్లు తేలింది. బందీలను సురక్షితంగా తరలించారు. 251 మందిని హమాస్ బందీలుగా పట్టుకున్నారు. ఏడుగురిని ఇజ్రాయిలీ సైనికులు సురక్షితంగా విడుదలచేసారు. గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ హమాస్ దక్షిణ ఇజ్రాయిల్‌లో జరిపిన దాడులవల్లనే 1189 మంది ఇజ్రాయిలీపైరులు మరణించారు. 252 మందిని బందీలుగా పట్టుకున్నారు. అప్పటి నుంచి ఇజ్రాయిల్ నిరంతర దాడులకు తెగబడింది. గాజా ఆరోగ్యశాఖప్రకారం ఇప్పటివరకూ 37,232 మంది చనిపోయారని, ఎక్కువశాతం పాలస్తీనా పౌరులేనని వెల్లడించింది.

## కేరళ చేరుకున్న 45 మంది భారతీయుల మృతదేహాలు!



### కువైట్ అగ్నిప్రమాదం

**కొచ్చి, జూన్ 14 :** కువైట్ అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన భారతీయు మృతదేహాలు ఈ ఉదయం కేరళకు చేరుకున్నాయి. వాయుసేన విమానంలో వాటిని తరలించారు. కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో 49 మంది కార్మికులు మరణించిన సంగతి తెలిసిందే. వారిలో 45 మందిని భారతీయులుగా గుర్తించారు. ఇప్పుడు ఆ మృతదేహాలను వాయుసేన విమానంలో కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. శుక్రవారం ఆ విమానం భారత్‌కు చేరుకుంటుదన్న సమాచారంతో బాధిత కుటుంబాలు ఎయిర్‌పోర్టుకు వచ్చాయి. దాంతో ఈ ప్రాంతమంతా ఉద్విగ్నంగా మారిపోయింది. అలాగే కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్రమంత్రి సురేష్‌గోపి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కే. సురేంద్రన్‌తో పాటు పలువురు విమానాశ్రయంలో ఉన్నారు. మృతదేహాలను తరలించేందుకు భారత వాయుసేన విమానం నిన్ననే కువైట్ చేరుకుంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ప్రభుత్వం.. అక్కడి పరిస్థితుల్ని పర్యవేక్షించేందుకు, మృతదేహాలను సాధ్యమైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు కేంద్రమంత్రి కీర్తివర్ధన్‌ను అక్కడకు పంపింది. మృతుల్లో 23 మంది కేరళవాసులు కాగా. ఏడుగురు తమిళనాడుకు చెందిన వారు ఉన్నారు.

ఎపికి చెందినవారు ముగ్గురు. ఒక కర్ణాటక వ్యక్తి ఉన్నారు. మిగిలినవారు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు. దాంతో కొచ్చి తర్వాత ఈ విమానం ఢిల్లీకి వెళ్లనుంది.



## 2.61%కి పెరిగిన టోకుధరల సూచీ

**న్యూఢిల్లీ,జూన్ 14:** టోకుధరలసూచీ ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా మూడోనెలలో కూడా పెరిగింది. మేనెలలో 2.61 శాతంగా ఉంది. ఆహార ధరల్లో పెరుగుదలే ఇందుకు కారణమని స్పష్టం అయింది. ప్రత్యేకించి కూరగాయలు, తయారీరంగ ఉత్పత్తుల్లోధరలు పెరిగాయి. అంతకుముందునెలలో ద్రవోనయల్బణం 1.26శాతంగా నెలకొంది. గత ఏడాది మేనెలలో మైనస్ 3.61గా నమోదయింది. అదే ఈఏడాది మేనెలలోచూస్తే ఆహార ఉత్పత్తులు, ముడి చమురు, సహజవాయువు, ఖనిజనూనెలు, ఇతర తయారీరంగ ఉత్పత్తులు ధరలు పెరగడం వల్ల ద్రవ్యోల్బణంపెరిగిందని కేంద్ర వాణిజ్యశాఖ వెల్లడించింది. ఆహార ఉత్పత్తులపరంగా 9.82శాతంపెరిగింది. అదే ముందునెలలో 7.74శాతంగా ఉంది. కూరగాయలధరలు 32.42 శాతంగా ఉన్నాయి. ముందునెలలో 23.60శాతంనుంచి గణనీయంగాపెరిగాయి. అలాగే ఉల్లి ధరలు కూడా 58.05శాతంపెరిగితే ఆలుగడ్డలు 64.05శాతంపెరిగినట్లు తేలింది. ఇక పప్పుదినుసుల ద్రవ్యోల్బణం 21.95 శాతంగా మేనెలలో నమోదయింది. ఇక ఇంధనం, విద్యుత్‌పరంగా ద్రవ్యోల్బణం 1.35 శాతంగా ఉంది. ఏప్రిల్‌లో 1.38శాతం కంటే స్వల్పంగా తగ్గింది. తయారీరంగ ఉత్పత్తుల పరంగా ద్రవ్యోల్బణం 0.78శాతంగా ఉంది. ఏప్రిల్ నెలకంటే స్వల్పంగా పెరిగింది. రిటైల్ ద్రవ్యోల్బణ గణాంకాలకు విరుద్ధంగా టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం ఉన్నట్లు తేలింది. రిజర్వు బ్యాంకు రిటైల్‌ద్రవ్యోల్బణ గణాంకాలనే మానిటరీ పాలసీ అధ్యయనంలో ప్రామాణికంగా తీసుకుంటుంది. రిటైల్ ద్రవ్యోల్బణం ఏడాది కనిష్టానికి అంటే 4.75శాతంగా మేనెలలో నమోదయింది. అందువల్లనే ఆర్బీఐ రెపోరేట్లను ఈసారి కూడా స్థిరంగానే కొనసాగించింది.

# కుటుంబ నియంత్రణపై యోగి సర్కార్ అవగాహన జాతా

## సాస్, బేటి, బహూ సమ్మేళన్‌లతో జనంలోకి...



**లక్నో,జూన్ 14:** జనాభా స్థిరీకరణ కార్యాచరణను ఉత్తరప్రదేశ్‌లోని యోగి ప్రభుత్వం ప్రారంభిస్తోంది. సామూహిక కుటుంబ నియంత్రణ కార్యక్రమం కిందనే వీటిని నిర్వహిస్తోంది. ఈనెల 27వ తేదీనుంచి జులై 10వ తేదీవరకూ విధిగా కొనసాగించాలని యోగి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. సారథి వాహన్, సాస్ బేటా బహు సమ్మేళన్ వంటి కార్యక్రమాలుచేపట్టి ప్రజల్లో అవగాహన పెంచేందుకు చైతన్య జాతాలు నిర్వహిస్తోంది. ఆ తర్వాత మూడోదశ కార్యక్రమం కింద జులై 11వ తేదీనుంచి 24వ తేదీవరకూ నిర్వహిస్తారని తెలిసింది. ఈ పక్షోత్సవాల్లో కుటుంబ నియంత్రణకు అందుబాటులో ఉన్న అన్ని పద్ధతులపట్ల అవగాహన కల్పిస్తారు. అర్హులైన, కుటుంబ నియంత్రణకు ముందుకువచ్చే వారికి వారికి నచ్చిన పద్ధతిలో కుటుంబ నియంత్రణ చేయించుకునే అవకాశం కల్పిస్తారు. ఆరోగ్యశాఖ ఇందుకు సంబంధించి కుటుంబ సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ జనాభా స్థిరీకరణ చేపడుతోంది. జులై 11వ తేదీ ప్రపంచ జనాభా దినంగా పరిగణిస్తారు. అప్పటివరకూ ఈ ప్రచారజాతాలను నిర్వహించి జనాభా స్థిరీకరణపై ప్రజల్లో అవగాహన పెంచాలని యోగి ప్రభుత్వం నిర్ణయించింది. వైద్యఆరోగ్యశాఖప్రిన్సిపల్ కార్యదర్శి పార్థసారధి సేన్ శర్మ ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, చీఫ్ మెడికల్ అధికారులకు లేఖలు రాసారు. సాలీనా ఈ కార్యక్రమం విధిగా నిర్వహిస్తామని, అధికారులు, ఆరోగ్యకార్యకర్తలు, జనాభా కూడా విస్తృత భాగస్వామ్యంతో ఈజాతా నిర్వహిస్తామని మిషన్ డైరెక్టర్ డా.పింకీ జోవెల్ తెలిపారు. యుపిలో మొత్తం ఫలదీకరణ రేట్ 2.7 శాతంనుంచి 2.4కు తగ్గింది. ఈ జననాలరేటును కూడా తగ్గించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలవుతోంది. ఈసారి జనభా పక్షోత్సవానికి వికసిత్‌భారత్‌కి నయీ పెహచాన్, పరివార్ నియోజన్ హర్ దంపతికి షాన్ అన్న థీమ్‌తో నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గర్భదారణ గడువు పెంచుకోవడం వల్ల తల్లి పిల్లలకు కూడా క్షేమంగా ఉంటుందన్న అవగాహన చేపట్టనున్నారు.

తాత్కాలిక కుటుంబని యంత్రణ పథకాలు అంతారా, వారంరోజుల పాటు వేసుకునే ఛాయా, పిపిఐయుసిడి, పోస్ట్ అబార్షన్ కాంట్రసెప్టివ్స్, కాపర్‌టి, మాలా ఎన్, అత్యవసర కాంట్రసెప్టివ్ పిల్స్,కండోమ్‌లు వంటివాటిపై అవగాహన పెంచే కార్యక్రమాలు ఈపక్షం రోజుల్లో చేపట్టనున్నారు.

## మధ్యప్రదేశ్‌లో భక్తులతో వెళ్తున్న ట్రాక్టర్‌ట్రాలీ బోల్తా

### నలుగురు మృతి, 20 మందికి గాయాలు



**భోపాల్, జూన్ 14:** భక్తులను ఆలయానికి తీసుకెళ్తున్న ట్రాక్టర్ ట్రాలీ బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఇద్దరు బాలికలు, ఇద్దరు మహిళలతోసహా నలుగురు మరణించారు. పిల్లలతో సహా 20 మంది గాయపడ్డారు. మధ్యప్రదేశ్‌లోని దాతియా జిల్లాలో ఈ ప్రమాద ఘటన జరిగింది. కొందరు భక్తులు రతన్‌గఢ్ మాతా మందిరానికి ట్రాక్టర్ ట్రాలీలో వెళ్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 4.30 గంటల సమయంలో మైథానపాలి ప్రాంతం సమీపంలో ఆ ట్రాక్టర్ అదుపు తప్పింది. 15 అడుగుల కల్వర్టులోకి దూసుకెళ్లింది. దీంతో ట్రాక్టర్‌తోపాటు ట్రాలీ బోల్తా కొట్టాయి. ఆ ప్రమాదంలో ఇద్దరు బాలికలు, ఇద్దరు మహిళలు మరణించారు. కాగా, ఈ ప్రమాదం గురించి తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన పిల్లలతోసహా 20 మందిని పలు ఆస్పత్రులకు తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నేతలంతా ఓవైపు.. బైడెన్ మరోవైపు: అధ్యక్షుడి వ్యవహారశైలి వైరల్!



**రోమ్, జూన్ 14:** ఇటలీలోని అపూలియా ప్రాంతంలో జి-7 సదస్సు జరుగుతోంది. ఈ గ్రూపు సభ్యదేశాల అధినేతలతో పాటు పలు ఆహ్వానిత దేశాల నాయకులు దీనికి హాజరయ్యారు. మన ప్రధాని నరేంద్రమోడీ గురువారం రాత్రే ఇటలీలో అడుగుపెట్టారు. ఈ అంతర్జాతీయ సదస్సులో తన వ్యవహారశైలితో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఇంతకీ ఏం జరిగిందంటే..? జి-7 సదస్సుకు వచ్చిన నేతలంతా గ్రూప్ ఫొటోకు పోజు ఇచ్చారు. ఆ సమయంలో బైడెన్ మాత్రం నేతలు ఉన్నవైపు కాకుండా మరోవైపు తిరిగి, ఎవరికోసమో వెతుకుతున్నట్టుగా ముందుకువెళ్లారు. అలాగే ఎవరితోనూ మాట్లాడుతూ కనిపించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అయితే ఆ నిల్చున్న వైపు ఎవరూ లేరు. ఎంతసేపటికీ ఆయన గ్రూపు ఫొటో దిగేందుకు రాకపోవడంతో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని వెళ్లి ఆయనను తీసుకువచ్చారు. దీంతో 81యేళ్ల బైడెన్ నేతలతో కలిసి ఫొటో దిగారు. ఈ ఘటనను వీక్షించిన నెటిజన్లు ఆశ్చర్యపోయారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై అనుమానాలు వ్యక్తం చేశారు.

కొన్నాళ్ల క్రితం వైట్‌హైస్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో అధ్యక్షుడి ప్రవర్తన ఇలాగే ఉంది. ఆయన చుట్టూ ఉన్నవారంతా అక్కడ వినిపిస్తున్న సంగీతానికి తగ్గట్టుగా కాలుకదుపుతుంటే.. బైడెన్ మాత్రం కొంతసేపు అలాగే నిల్చుండిపోయారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల వేళ ఇలాంటి దృశ్యాలు ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీకి అస్త్రాలుగా మారుతున్నాయి. వయసురీత్యా వచ్చే ఇబ్బందుల వల్ల బైడెన్ జ్ఞాపకశక్తిలో లోపాలను గుర్తించినట్లు గతంలో ఒక నివేదిక విడుదలైన సంగతి తెలిసిందే. అధ్యక్షుడి జ్ఞాపకశక్తి చాలా 'మసక'గా 'మబ్బు'గా ఉందని నివేదిక పేర్కొంది.



## ఇటలీపార్లమెంటులో ఎంపిల ముష్టిఘాతాలు

**రోమ్, జూన్ 14:** అంతర్జాతీయంగా ప్రతిష్టాత్మకమైన జి7 సదస్సు జరుగుతున్న వేళ ఇటలీ పార్లమెంటులో ఎంపిలు ఒకరిపై ఒకరు పిడిగుద్దులకు పాల్పడటం, ఒకరినొకరు తోసు కోవడంవంటి సంఘటలు ఇటలీ పార్లమెంటు ప్రతిష్టకు మచ్చతెచ్చాయి. ఛాంబర్ ఆఫ్ డిప్యూటీస్ పరంగా ఓటింగ్ జరిగే ప్రక్రియలోనే ఈ వాగ్వాదం పెరిగింది. ఇటలీలోని పలు ప్రాంతాలకుగ్రేటర్ స్వయంప్రతిపత్తి కల్పించే బిల్లుపైనే ఎంపిలమధ్య వాగ్వాదం పెరిగింది. ప్రతిపక్ష నాయకుడు లినయోనార్డో డోన్నో ఇటాలియన్ పతాకాన్ని మంత్రి రోబర్టో కాల్డెరోలికి ఇచ్చేందుకుప్రయత్నించారు. డోన్నో మంత్రివద్దకు వెళ్లి పతాకం ఇస్తుండగా మంత్రి కాల్డెరోలి తిరస్కరించారు. కొద్దిసెకన్లలోనే ఇతర సభ్యులు దిగువసభలో ఈ ఘర్షణలోకి చొచ్చుకుని వచ్చారు. ఎంపిలు ఒకరినొకరు తోసుకోవడం, ఒకరిపై ఒకరు దాడిచేసుకున్న విడియో వైరల్ కావడంతో విదేశాంగ మంత్రి ఆంటోనియో తాజాని విచారం వ్యక్తంచేసారు. తనకు మాటలు రావడంలేదని అన్నారు. రాజకీయ సమస్యలను పిడిగుద్దులతో పరిష్కరించుకోలేమని ఈసందర్భంగా మంత్రి వ్యాఖ్యానించారు.

తాను ఇటలీ పతాకాన్ని ఇచ్చేందుకే మంత్రి వద్దకు వెళ్లానని అంతకుమించి మరేమీ జరగలేదన్నారు. తనపై అనేకసార్లు పిడిగుద్దులు కురిపించారని, ఛాతిపై బలంగా దెబ్బతగిలిందని, ఒకదశలో తనకు ఊపిరా డలేదని డోన్నో అన్నారు. ఈసంఘటన తనను భయభ్రాంతులకు గురిచేసిందని, ఆసుపత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

# అయోధ్య రామమందిరాన్ని పేల్చేస్తాం: జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ హెచ్చరిక



**లక్నో, జూన్ 14:** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరానికి ఉగ్రముప్పు పొంచి ఉంది. తాజాగా ఈ ప్రసిద్ధ ఆలయానికి పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ నుంచి బెదరింపులు వచ్చాయి. అయోధ్య రామ మందిరాన్ని కూల్చేస్తామంటూ పాకిస్థాన్‌కు చెందిన జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ హెచ్చరించినట్లు ఓ ఆడియో సందేశం లీక్ అయ్యింది. రామ మందిరంపై బాంబులతో దాడి చేస్తామంటూ ఆ ఆడియోలో ఉన్నట్లు జాతీయ మీడియా తాజాగా వెల్లడించింది. జైషే సంస్థ హెచ్చరికలతో అయోధ్య పోలీసులు అప్రమత్తం అయ్యారు. రామాలయం పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. మరోవైపు రామ మందిరానికి ఇలా బెదరింపులు రావడం ఇది మొదటిసారి కాదు. 2023 లోనూ జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ నుంచా బాంబు బెదరింపులు వచ్చాయి. అయితే ఆ తర్వాత ఆ బెదరింపులు బూటకమని తేలింది. అంతకుముందు 2005లో రామమందిరంపై జైషే మహ్మద్ సంస్థ దాడికి పాల్పడింది. పేలుడు పదార్థాలు నింపిన జీపుతో మందిరం వద్ద విధ్వంసం సృష్టించింది. ఈ ఘటనతో అప్పట్లో దేశ రక్షణపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా జైషే మహ్మద్ ఆడియో హెచ్చరికను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. అయోధ్యలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

# ఐపిఎల్ వాల్యూ రూ.1.3 లక్షల కోట్లు




## రూ.1,930 కోట్లతో చెన్నై సూపర్ కింగ్స్‌టాప్

## దారుణంగా ముంబై ఇండియన్స్ విలువ

## టాప్ 10 ఫ్రాంజైజీల వాల్యూ ప్రకటించిన ఐపిఎల్

**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) ప్రతీ సీజన్‌కు తన బ్రాండ్ వ్యాల్యూను పెంచుకుంటూ పోతోంది. ఇందులో భాగంగా తాజాగా 1.3 లక్షల కోట్ల రూపాయలు ఐపీఎల్ వ్యాల్యూ పెరిగింది. ఐపిఎల్ బ్రాండ్ విలువ గత ఏడాది కంటే 6.3శాతం (రూ.28,000 కోట్లు) పెరిగింది. గత ఏడాది జరిగిన ఐపిఎల్ మెగా టోర్నీ-2023 విలువ 3.2 బిలియన్ డాలర్లు ఉండగా, ఈ ఏడాది 3.4 బిలియన్ డాలర్లకు చేరింది. వ్యాపార పరంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ వ్యాల్యూ 6.5 శాతం పెరిగి 1.3 లక్షల కోట్ల రూపాయలు (16.4 బిలియన్) డాలర్లు చేరింది. ఇక బ్రాండ్ వ్యాల్యూలో అన్నింటి కంటే చెన్నై సూపర్ కింగ్స్ టాప్ పొజిషన్‌లో ఉండగా, ముంబై ఇండియన్స్ దారుణంగా పడిపోయింది. ఈ మేరకు వీటికి సంబంధించి ఐపిఎల్ ఫ్రాంచైజీల వ్యాల్యూను ప్రకటించింది. ఫ్రాంచైజీల విషయానికి వస్తే ఐపిఎల్ హిస్టరీలో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టీమ్స్‌గా చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్‌ను పేర్కొంటారు. అయితే ఇటీవల జరిగిన ఐపీఎల్ 17వ సీజన్‌లో ఈ రెండు టీములూ నిరాశ పరిచాయి. చెన్నై జట్టు తృటిలో ప్లే ఆఫ్స్ అవకాశాన్ని చేజార్చుకోగా, ముంబై టోర్నీ నుండి మొట్ట మొదట ఎలిమినేట్ అయిన జట్టుగా నిలిచింది. ప్రస్తుత ఐపీఎల్ వ్యాల్యూలో చెన్నై జట్టు గత ఏడాది కంటే 9శాతం వృద్ధి రేటు సాధించింది. 231 మిలియన్ డాలర్లు (రూ.1,930 కోట్లు)తో అత్యధిక బ్రాండ్ వ్యాల్యూ ఉన్న జట్టుగా నిలిచింది. అలాగే ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ సీజన్ సెకండన స్టేజ్‌లో వరుస విజయాలతో ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు కూడా తన బ్రాండ్ వ్యాల్యూని తగ్గకుండా కాపాడుకుంది. దీంతో 227 మిలియన్ డాలర్లు (రూ.1,896.58 కోట్లు)తో రెండో స్థానంలో ఉంది. ఇక 2024 విజేత కోల్‌కతా నైట్ రైడర్స్ బ్రాండ్ వ్యాల్యూ ఏకంగా 19.30 శాతం పెరుగుదల నమోదైంది. 216 మిలియన్ డాలర్ల (రూ.1,804.71 కోట్లు)తో కోల్‌కతా మూడో స్థానంలో నిలిచింది. ఐపిఎల్ 2024 సీజన్‌కు ముందు అత్యధిక బ్రాండ్ వ్యాల్యూ కలిగి ఉన్న ముంబై ఇండియన్స్ ఇప్పుడు దారుణంగా పడిపోయింది.

ఇటీవల జరిగిన ఐపిఎల్ సీజన్‌లో ఏకంగా టోర్నీ నుండి ఎలిమినేట్ అయిన ఫస్ట్ టీమ్‌గా నిలిచింది. ఈ సీజనులో 14 మ్యాచ్‌ల్లో కేవలం 4 మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో లాస్ట్ పొజిషన్‌లో నిలవడంతో దాని బ్రాండ్ వ్యాల్యూ పడిపోయింది. దీంతో పాటు, రోహిత్ శర్మను కెప్టెన్ నుండి తొలగించి హార్థిక్ పాండ్యను నియమించడం కూడా ప్రభావం చూపింది. ఇటువంటి కారణాలతో ముంబై 204 మిలియన్ డాలర్లు (రూ.1,704.42 కోట్లు)తో ఏకంగా నాలుగో స్థానానికి పడిపోయింది. కాగా మిగిలిన ఫ్రాంచైజీల వ్యాల్యూ చూస్తే ఇటీవల ఐపీఎల్‌లో అద్భుతంగా రాణించి, ప్లే ఆఫ్స్‌లో విఫలమైన రాజస్థాన్ రాయల్స్ బ్రాండ్ వ్యాల్యూ 133 మిలియన్ డాలర్లు (రూ.1,111.22 కోట్లు)తో 5వ స్థానంలోను, ఫైనల్లో ఓడిపోయిన సన్ రైజర్స్ హైదరాబాద్ వ్యాల్యూ 132 మిలియన్ డాలర్లు (రూ.1,102.88 కోట్లు)తో 6వ స్థానంలో, ఢిల్లీ క్యాపిటల్స్ 131మిలియన్ డాలర్లు (రూ.1,094.52 కోట్లు)తో 7వ స్థానంలోను, గుజరాత్ టైటాన్స్ 124 మిలియన్ డాలర్లు (రూ.1,036 కోట్లు)తో 8వ స్థానంలో, పంజాబ్ కింగ్స్ 101 మిలియన్ డాలర్లు (రూ.843.86 కోట్లు)తో 9వ స్థానంలో ఉన్నాయి. చివరిలో బ్రాండ్ వ్యాల్యూ పరంగా లక్నో సూపర్ జెయింట్స్ 91 మిలియన్ డాలర్లు (రూ.760.30 కోట్లు)తో లాస్ట్ స్థానంలో ఉంది.



## వరల్డ్ కప్‌లో ఇంగ్లండ్ అతి పెద్ద విజయం

### 47 పరుగులకే కుప్పకూలిన ఒమన్

**న్యూ ఢిల్లీ:** టి20 ప్రపంచ కప్ గ్రూప్ దశలో తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. ఒమన్‌ను చిత్తుచేసి సూపర్-8 ఆశలను సజీవం చేసుకుంది. వెస్టిండీస్‌లోని ఆంటీగ్వా వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బౌలింగ్ చేసింది. బౌలర్లు అదిల్ రషీద్ (4/11), జోఫ్రా అర్చర్ 3/12), మార్క్ వుడ్ (3/12) చెలరేగడంతో ఒమన్ 47 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్ బౌలర్ల దెబ్బకు 13.2వ ఓవర్‌లోనే ఆలౌట్ అయింది. స్వల్ప టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇంగ్లండ్ కేవలం రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి కేవలం 19 బంతుల్లోనే పని పూర్తి చేసింది. ఇంగ్లండ్ ఓపెనర్లు ఫిలిఫ్ సాల్ట్ తొలి రెండు బంతుల్ని సిక్సర్లుగా మలిచి ఆ తర్వాత మూడో బంతికే ఔటయ్యాడు. దీంతో 3 బంతుల్లోన 12 పరుగులు మాత్రమే చేశాడు. కెప్టెన్ జోస్ బట్లర్ 8 బంతుల్లో 24 పరుగులతో నాటౌట్‌గాను, జానీ బెయిర్ స్టో 2 బంతుల్లో 8 పరుగులతో నాటౌట్‌గా దంచికొట్టారు. ఇక వన్‌డౌన్ బ్యాటర్ విల్ జాక్స్ 7 బంతుల్లో 5 పరుగులతో పర్వాలేదనిపించగా, కేవలం 3.1 ఓవర్లలోనే రెండు వికెట్లు కోల్పోయి ఇంగ్లండ్ 50 పరుగులు చేసింది. 8 వికెట్ల తేడాతో ఒమన్‌ను చిత్తుగా ఓడించింది. 101 బంతులు మిగిలి ఉండగానే, టార్గెట్ ఛేదించి మెన్స్ టీ 20 ప్రపంచ కప్ చరిత్రలో అతి పెద్ద విజయం నమోదుచేసింది.



## ప్రపంచ ఛాంపియన్‌గా యువ చెస్ తార దివ్య

**న్యూ ఢిల్లీ:** ఆద్యంతం ఆధిపత్యం చలాయించిన భారత్ యువ చెస్ తార దివ్య దేశ్‌ముఖ్ తన కెరీర్‌లో గొప్ప ఘనత సాధించింది. ప్రపంచ జూనియర్ మహిళల అండర్-20 విభాగం చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా అవతరించింది. ఈ టోర్నీలో నిర్ణీత 11 రౌండ్ల తర్వాత ఈ 18 ఏళ్ల దివ్య 10 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. చివరిదైన 11వ రౌండ్‌లో దివ్య 57 ఎత్తుల్లో బల్గేరియాకు చెందిన క్రిస్తివాబెలోస్లావాపై విజయం సాధించింది. నాగపూర్‌కు చెందిన దివ్య ఈ టోర్నీలో తొమ్మిది గేముల్లో నెగ్గి, రెండు గేమ్‌లను డ్రా చేసుకుని అజేయంగా నిలిచింది.

## నేటి నుండి యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ

**● 24 జట్లు, 6 గ్రూపులతో 51 మ్యాచ్‌లు ● జర్మనీ-స్కాట్లాండ్ మధ్య తొలి మ్యాచ్**

**న్యూ ఢిల్లీ:** ప్రస్తుతం ఐసిసి టి20 వరల్డ్ కప్ క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతుండగా, మరోవైపు క్రీడా ప్రపంచాన్ని ఉర్రూతలూగించే మరో మెగా ఫుట్‌బాల్ టోర్నీ సిద్ధమైంది. నాలుగేళ్లకు ఒకసారి జరిగే 17వ ఫుట్‌బాల్ యూరో కప్-2024 పోటీలకు జర్మనీ ఆతిధ్యం ఇస్తోంది. ఈ నెల 15వ తేదీ తెల్లవారు జాము నుండి జూలై 14వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ మెగా ఫుట్‌బాల్ టోర్నీ భారత్ కాలమాన ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత 12.30 గంటలకు అంటే 15వ తేదీ తెల్లవారు జామున ఆరంభం కానున్నాయి. ఫిఫా ప్రపంచ కప్ తర్వాత జరిగే అతి పెద్ద టోర్నీ ఇదే కావడం విశేషం. యూరప్ విజేతగా నిలిచి తమను తాము నిరూపించుకోవాలని మొత్తం 24 జట్లు 6 గ్రూపులుగా విడిపోయి ఈ దశలో తలపడనున్నాయి. ఈ పోటీలో భాగంగా తొలి మ్యాచ్ గ్రూప్ ఏ జట్లు అయిన ఆతిధ్యజర్మనీ, స్కాట్లాండ్‌ల



మధ్య జరుగుతుంది. ఈ మెగా యూరో కప్ ఫుట్‌బాల్ పోటీలకు సంబంధించి 10 నగరాల్లో మొత్తం 51 మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. 6 గ్రూపులో ప్రతీ గ్రూప్ నుండి ఒక్కో జట్టు ఇతర దేశాల జట్లతో ఒక్కో మ్యాచ్ చొప్పున ఆడాల్సి ఉంటుంది. గ్రూప్ దశ పూర్తయ్యే సరికి టాప్ 2 జట్లన్నీ కలిపి 12 జట్లు, వాటితో పాటు 6 గ్రూపుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనపరచిన 3వ స్థానంలో నిలిచిన 4 జట్లను కలిపి రౌండ్ 16కు చేరుకుంటాయి. అక్కడ క్వార్టర్స్ నిర్వహించి సెమీస్ ఆ తర్వాత ఫైనల్స్‌లో విజేతను నిర్ణయిస్తారు. గ్రూప్ ఏలో జర్మనీ, స్కాట్లాండ్, హంగేరీ, స్విట్జర్లాండ్, గ్రూప్ బిలో స్పెయిన్, క్రోయేషియా, ఇటలీ, అల్బేనియా, గ్రూప్ సీలో స్లోవేనియా, డెన్మార్క్, సెర్బియా, ఇంగ్లాండ్, గ్రూప్ డీలో పోలాండ్, నెదర్లాండ్స్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, గ్రూప్ ఈ లో బెల్జియం, స్లొవేకియా, రొమేనియా, ఉక్రెయిన్, గ్రూప్ ఎఫ్‌లో తుర్కియే, జార్జియా, పోర్చుగల్, చెక్ రిపబ్లిక్ ఉన్నాయి. కాగా తొలిసారి రష్యా లేకుండా ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంతర్వాత ఈ పరిణామం చోటు చేసుకుంది. చివరి సారిగా ఈ టోర్నీని 2021లో నిర్వహించారు. 2020లో జరగాల్సిన ఈ యూరో ఫుట్‌బాట్ టోర్నీ కరోనా కరాణంగా సంవత్సరం ఆలస్యంగా జరిగింది.

## టి20 సూపర్ 8కు అఫ్ఘాన్

### వరల్డ్ కప్ టోర్నీ నుండి న్యూజిలాండ్ ఔట్

**న్యూ ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024లో అంచనాలకు మించి అఫ్ఘాన్ రాణిస్తోంది. అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. పపువా న్యూగినియాతో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో 7 వికెట్ల తేడాతో 15.1 ఓవర్లలో 6 పరుగుల తేడాతో గెలుపొందిన అఫ్ఘాన్ సూపర్ 8కు అర్హత సాధించింది. ట్రినిడాడ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిసిన అఫ్ఘాన్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. అఫ్ఘాన్ బౌలర్ ఫజల్‌హక్ ఫారూకీ అద్భుతమైన బౌలింగ్‌తో పపువా బ్యాటర్లు ముప్పుతిప్పలు పెట్టారు. గుల్బదిన్ నయిబ్ 49 పరుగులు స్కోరు చేసి ఆఫ్ఘన్ విక్టరీలో కీలక పాత్ర పోషించాడు. ఫజల్‌హక్ ఫరూకీ 3/16, నవీన్ ఉల్ హక్ 2/4, నూర్ అహ్మద్ 1/14తో అత్యంత పొదుపుగా బౌలింగ్ చేయడంతో పాటు, వికెట్లు కూడా తీసి సత్తాచాటారు. పపువా న్యూగినియా జట్టులో ఒక్క కిప్లిన్ దొర్గా ఒక్కడే 32 బంతుల్లో 26 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేశాడు. మిగిలిన వారంతా పేలవ ప్రదర్శనతో ఘోరంగా వైఫల్యం చెందారు. టోనీ యూరా 18 బంతుల్లో 11 పరుగులు, అషీద్ వాల 2 బంతుల్లో 3 పరుగులు, హిరీహిరీ కేవలం ఒకే ఒక్క పరుగు, చాడ్ సోపర్ 9 పరుగులు, అలీ నా13 పరుగులు, జాన్ కర్కో నాటౌట్‌గా 4 పరుగులు, సీమె కామే 2 పరుగులు చేయగలిగారు. ఈ క్రమంలో 19.5 ఓవర్లలో స్వల్పంగా 95 పరుగులు చేసిన పపువా న్యూగినియా జట్టు ఆలౌట్ అయింది. అయితే లక్ష్య ఛేదనకు దిగిన అఫ్ఘాన్ ముందు అత తేలికగా తలవంచ లేదు. ఓపెనర్ ఇబ్రహీం జద్రాన్ డకౌట్ కాగా, మరో ఓపెనర్ రహ్మానుల్లా గుర్బాజ్ 7 బంతుల్లో 11 పరుగులకే వెనుదిరిగాడు. దీంతో వన్‌డౌన్ బ్యాటర్ గులాబిదిన్ నయిబ్ 39 బంతుల్లో 49 పరుగలతో నాటౌట్‌గా అద్భుతంగా రాణించి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. మిగిలిన వాళ్లలో అజ్మతుల్లా ఒమర్జాయ్ 18 బంతుల్లో 13 పరుగులు, మహ్మద్ నబీ 23 బంతుల్లో 16 పరుగులతో నాటౌట్‌గా ఆచితూచి ఆడారు. ఫలితంగా 15.1 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి 101 పరుగులు చేసిన ఆఫ్గన్ జయభేరి మోగించింది.

# భారత్ జిడిపి వృద్ధి 8శాతం: సిఐఐ

**ముంబై, జూన్ 14:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రుతుపవనాలు ఆశాజనకంగా ఉండడం వల్ల వ్యవసాయ రంగం మెరుగైన పనితీరు కనబరుస్తుందని, ప్రైవేట్ పెట్టుబడులు కూడా సానుకూలంగా ఉండడంతో 2024-25లో భారతదేశ జిడిపి వృద్ధి 8శాతంగా నమోదవుతుందని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) అధ్యక్షుడు, అలాగే ఐటిసి చైర్మన్‌గా ఉన్న సంజీవ్ పురి అన్నారు. గత ఆర్థిక సంవత్సరంలో ప్రతికూల రుతుపవనాల కారణంగా వ్యవసాయ రంగం దెబ్బతింది. కానీ ఈ సారి అంచనాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. దేశం నుంచి ఎగుమతులు పెరిగే అవకాశం ఉందని అన్నారు. సిఐఐ అంచనా ప్రకారం, ఎఫ్‌వై24లో 1.4శాతంగా ఉన్న వ్యవసాయ రంగ ఉత్పత్తి ఎఫ్‌వై25లో 3.7 శాతానికి పెరిగే అవకాశం ఉంది. పరిశ్రమ వృద్ధి రేటు 9.3శాతం నుంచి 8.4 శాతంగా ఉంటుందని, మార్చితో ముగిసిన సంవత్సరంలో 7.9శాతంతో పోలిస్తే 9శాతంగా ఉంటుందని అంచనా వేసింది. భారతదేశ వృద్ధిలో ప్రధానంగా ప్రైవేట్ రంగ పెట్టుబడుల భాగస్వామ్యం, భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాలలో ప్రభుత్వ పెట్టుబడులు, మంచి పెట్టుబడి దారీ బ్యాంకింగ్ వ్యవస్థ, వృద్ధి చెందుతున్న కేపిటల్ మార్కెట్ వంటివి భారతదేశ వృద్ధిని మరింత పైకి తీసుకెళ్తున్నాయని పూరీ అన్నారు. రాబోయే రోజుల్లో సిమెంట్, ఉక్కు వంటి మౌలిక సదుపాయాల ఆధారిత రంగాలు, ప్రభుత్వ ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాల నుంచి లబ్ధి పొందుతున్న ఎలక్ట్రానిక్ ఉత్పతినత, ఫుడ్ ప్రాసెసింగ్, టెలికం వంటి రంగాలు, లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధనం, ఆటోమొబైల్స్, సెమీ కండక్టర్లు ప్రైవేట్ పెట్టుబడి స్థాయిలలో మెరుగుదలని చూస్తామని తెలిపారు. పెట్టుబడి- వినియోగం జంట ఇంజిన్లు బాగా పనిచేస్తాయి. ప్రస్తుతం భారత్‌లో ఇది చక్కగా పనిచేస్తుంది. వ్యవసాయం రంగం కూడా సానుకూల వృద్ధిని చూసినట్లయితే భారత్ పెట్టుబడులకు మరింత ఆశాజనకంగా నిలుస్తుందని సిఐఐ అధ్యక్షుడు సంజీవ్ పురి అన్నారు. ఇదిలా ఉండగా, గతవారం భారత్ జిడిపి వృద్ధిరేటును ఆర్‌బిఐ



## సరెండర్ విలువ పెంచిన ఐఆర్‌డిఎఐ..

**ముంబై, 14:** అనేక రివ్యూల తర్వాత ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) ఎట్టకేలకు జీవిత బీమా పాలసీల సరెండర్ విలువపై కొత్త నిబంధనలను విడుదల చేసింది. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా డిసెంబర్ 2023 డ్రాఫ్ట్‌లో పాలసీదారులకు అధిక సరెండర్ విలువలను ప్రతిపాదించింది. పాలసీని సరెండర్ చేయడం అంటే టర్మ్ ముగిసేలోపు పాలసీని పూర్తిగా ఉపసంహరించుకోవడం లేదా రద్దు చేయడం, సరెండర్ చేసిన తర్వాత చెల్లించే సరెండర్ విలువ గ్యారెంటీడ్ సరెండర్ వాల్యూ లేదా స్పెషల్ సరెండర్ వాల్యూ కంటే ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం పాలసీదారులు తమ పాలసీలను టర్మ్‌లో ఎప్పుడైనాసరెండర్ చేయవచ్చు. రెండు సంవత్సరాల పూర్తి ప్రీమియంలు చెల్లించినట్లయితే, ఈ వ్యవధికి ముందు సరెండర్ చేయడం వల్ల ఎటువంటి వాపసు లేకుండా భారీ ఖర్చులు ఉంటాయి. ఒక పూర్తి సంవత్సరం ప్రీమియం అందిన మొదటి పాలసీ సంవత్సరం పూర్తయిన తర్వాత లెక్కించబడిన ఎస్ఎస్‌వి చెల్లించపడుతుంది అని పేర్కొంది. పాలసీదారులకు ఇది శుభవార్త అని చెప్పుకోవచ్చు. ప్రస్తుత నిబంధనల ప్రకారం బీమాదారులు అన్ని ఆకస్మిక పరిస్థితులు, చెల్లింపు- భవిష్యత్ ప్రయోజనాలు, ఆర్జిత/నిర్ధారిత ప్రయోజనాలపై,ఇప్పటికే ఏవైనా మనుగడ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, చెల్లించిన మొత్తం ప్రస్తుత విలువకు ఎస్ఎస్‌వి కనీసం సమానంగా ఉండేలా చూసుకోవాలి. ఈ లెక్కల కోసం ఉపయోగించే వడ్డీరేటు 10సంవత్సరం జి-సెకన్‌లతో పాటు 50 బేసిస్ పాయింట్ల స్ప్రెడ్‌లో ప్రస్తుత రాబడిని మించ కూడదు.




## జొమాటో గిన్నిస్ రికార్డ్..

**ముంబై, జూన్ 14:** ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటో ఇటీవల 'ఒకే వేదిక వద్ద అతిపెద్ద ఫస్ట్ ఎయిడ్ లెసన్' నిర్వహించి గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కించుకుంది. ఈ విషయాన్ని కంపెనీ సిఇఒ 'దీపిందర్ గోయల్' తన ఎక్స్ ఖాతాలో వెల్లడిస్తూ, ఫోటోలు కూడా షేర్ చేశారు. దీపిందర్ గోయల్ ట్వీట్ మీద హాస్యనటుడు కునాల్ క్రమా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జొమాటో సిఇఒ వారి డెలివరీ భాగస్వాముల సగటు ఆదాయం, వారి పని గంటల గురించి ప్రకటించగలరా? కానీ ఒక రోజులో ఎన్ని కేజీల బిర్యానీ ఆర్డర్ చేశ్శారో చెప్పగలరు. కామెంట్ చేశారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. దీనిపైన పలువురు నెటిజర్లు తమదైన రీతిలో మిశ్రమంగా స్పందిస్తున్నారు. జొమాటో కంపెనీ ఇటీవల తన 4300 మంది డెలివరీ భాగస్వాములకు ఒకేవేదిక మీద ఫస్ట్ ఎయిడ్ గురించి అవగాహన కల్పించారు.




జొమాటో డెలివరీ భాగస్వాములు ఇకైన ప్రథమ చికిత్స సమయంలో కూడా సహాయం చేయగలరు. భారతదేశంలోని ఈ ఎమర్జెన్సీ హీరోలకు సెల్యూట్, పెద్ద థ్యాంక్స్ అంటూ దీపిందర్ గోయల్ ట్వీట్ చేశారు. జొమాటో నిర్వహించిన ఈ కార్యక్రమానికి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లభించింది. ఇది పలువురు నెటిజర్లను ఎంతగానో ఆకర్షించింది. కొందరు దీపిందర్ గోయల్‌ను ప్రశంసించారు. ఇది అద్భుతమైన అచీవ్‌మెంట్ డెలివరీ భాగస్వాములకు హ్యాట్సాప్ అంటూ మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

# వాణిజ్యం

**ముంబై, జూన్ 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 181 పాయింట్లు పెరిగి 76,992 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 66 పాయింట్లు పెరిగి 23,465 పాయింట్ల వద్ద నిలిచింది. ఎంఅండ్ఎం, టైటాన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, టాటా స్టీల్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, ఐటిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. మారుతి సుజుకి, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, బజాజ్ ఫిన్ సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఎస్‌బిఐఎన్, ఎల్‌అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టిసిఎస్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. కోల్టే-పాటిల్ డెవలపర్స్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాహుల్ తలేలే రాజీనామా చేశారు. రాహుల్ తలేలే గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జూన్ 13న రాజీనామా చేశారని కోల్టే- పాటిల్ డెవలపర్స్ తెలియచేశారు. గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా అతుల్ బోహ్రాను బోర్డు నియమించింది. నేషనల్ హౌసింగ్ బ్యాంకు జూన్ 18న బాండ్ల ద్వారా రూ.4వేల కోట్ల వరకు సమీకరించాలని యోచిస్తోందని మనీ మార్కెట్ వర్గాలు తెలిపాయి. బాండ్లు రూ.2వేల కోట్ల బేస్ ఇష్యూ పరిమాణం, రూ.2వేల కోట్ల గ్రీన్‌షూ ఎంపికను కలిగి ఉన్నాయి. ట్రాన్స్ ఫార్మార్స్, రెక్టిఫైయర్స్ ఇండియా సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి నోమురా, గోల్డ్‌మన్ శాచ్, హెచ్ఎస్‌బిసి, ఇతరుల నుంచి క్యూఐపి ద్వారా రూ.500 కోట్లు సేకరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం సగటున 4.5 శాతంగా ఉంటుందని ప్రముఖ రేటింగ్స్, ఆర్థిక పరిశోధన సంస్థ క్రిసిల్ అభిప్రాయపడింది. వినియోగదారుల ధరల సూచి (సిఐఐ) ద్రవ్యోల్బణం ఏప్రిల్ 2024లో 4.8శాతం నుంచి మేలో 4.75శాతానికి స్వల్పంగా తగ్గిందని రేటింగ్ సంస్థ తెలిపింది.




## ఎటిఎం లావాదేవీలు మరింత భారం

**ముంబై, జూన్ 14:** ఎటిఎం లావాదేవీలు మరింత భారం కానున్నాయి. వినియోగదారులు నగదు లావాదేవీలపై త్వరలో అధిక చెల్లింపులు చేయాల్సి రావొచ్చు. దీనికి సంబంధించి కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎటిఎం ఇండస్ట్రీ సెంట్రల్ బ్యాంకుతో పాటు ఎన్‌పిసిఐని సంప్రదించింది. నెలవారీ ఉచితంగా అనుమతించిన వాటిని మించి చేసే నగదు, నగదు రహిత ఏటిఎం లావాదేవీలపై ఛార్జీలు పెంచుకునేందుకు అవకాశమివ్వాలని భారతీయ రిజర్వ్ బ్యాంకు, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ)లను సిఎటిఎంఐ సంప్రదించినట్లు తెలుస్తోంది. ఇంటర్‌ఛేంజ్ ఫీజులు పెరిగిన నేపథ్యంలోనే సాధారణ ఖర్చులకుగానూ ఛార్జీలు పెంచుకునేందుకు అనుమతివ్వాలని కోరినట్లు సమాచారం. ప్రతి లావాదేవీకి ఎటిఎం విత్‌డ్రా రుసుమును గరిష్టంగా రూ.23కు పెంచాలని సిఎటిఎంఐ భావిస్తోంది. ఇది వరకు 2021లో ఇంటర్‌ఛేంజ్ ఫీజును రూ.15 నుంచి రూ.17కి పెంచారు. ఈ ఛార్జీలు గరిష్ట పరిమితిని రూ.21గా నిర్ణయించారు. ప్రస్తుతం బ్యాంకులు సేవింగ్స్ ఖాతా వినియోగదారులకు మెట్రో నగరాల్లో ప్రతి నెల కనీసం ఐదు ఉచిత లావాదేవీలను అందిస్తున్నాయి. ఇతర బ్యాంకు ఏటిఎంలలో మూడు లావాదేవీలు ఉచితంగా ఉన్నాయి. ఒక కస్టమర్ ఉచిత లావాదేవీల నెలవారీ పరిమితి దాటితే బ్యాంకులు రుసుమును వసూలు చేస్తాయి. ఇప్పటి వరకు పరిమితి దాటిన తర్వాత చేసే ప్రతి లావాదేవీకి బ్యాంకు అదనంగా రూ.21 ఛార్జీని వసూలు చేస్తోంది.



## అంబుజా చేతికి పెన్నా సిమెంట్స్

**ముంబై, జూన్ 14:** పెన్నా సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (పిసిఐఎల్)ని కొనుగోలు చేయనున్నట్లు అదానీ గ్రూప్‌నకు చెందిన అంబుజా సిమెంట్స్ ప్రకటించింది. పెన్నా విలువ రూ.10,422 కోట్లుగా అంచనా వేశారు. రెండేళ్ల కిందటే అంటే సెప్టెంబర్ 2022లో సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించినప్పటి నుంచి అదానీ గ్రూప్ కంపెనీలను కొనుగోలు చేస్తోంది. పెన్నా సిమెంట్ అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన మూడో కంపెనీ. అంబుజా సిమెంట్స్ దాని ప్రస్తుత ప్రమోటర్ గ్రూప్- పి.ప్రతాప్ రెడ్డి, కుటుంబం నుంచి పిసిఐఎల్ 100 శాతం షేర్లను కొనుగోలు చేస్తుంది. పెన్నా సిమెంట్ కొనుగోలుతో అంబుజా సిమెంట్ సామర్థ్యం సంవత్సరానికి 14 మిలియన్ టన్నులు పెరగనుంది. దీంతో అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారం మొత్తం సామర్థ్యాన్ని 89 ఎంటిపిఎకి 2019లో పబ్లిక్‌గా వెళ్లేందుకు విఫల ప్రయత్నం చేసింది. ఇండియా రేటింగ్స్ కంపెనీకి సంబంధించిన జనవరి నోట్‌లో, పెన్నా సిమెంట్ 2023-24 ప్రథమార్థంలో రూ.11 కోట్ల ఎబిటా నష్టాన్ని నివేదించింది. ప్రస్తుతం పెన్నా సిమెంట్ 10 ఎంటిపిఎ సామర్థ్యంతో పనిచేస్తోంది. ఈ కంపెనీకి కృష్ణపట్నం, జోధ్‌పూర్ ప్లాంట్లు ఉన్నాయి. అంబుజా సిమెంట్స్ కొను గోలుకు పూర్తి నిధులను అంతర్గత అక్రూవల్స్ ద్వారా సమకూరుస్తామని తెలిపింది. ఈ కొనుగోలు భారతదేశ సిమెంట్ వ్యాపారంలో అదానీ గ్రూప్ మార్కెట్ వాటాను 2శాతం నుండి 16శాతానికి పెంచనుంది. మే ఇన్వెస్టర్ ప్రజెంటేషన్‌లో 2028 నాటికి భారతీయ సిమెంట్ మార్కెట్‌లో 20శాతం వాటాను లక్ష్యంగా పెట్టుకున్నట్లు కంపెనీ తెలిపింది. 2024లో అంబుజా సిమెంట్ గుజరాత్‌లోని సంఘీ ఇండస్ట్రీస్ సిమెంట్‌ను కొనుగోలు చేసింది. ఏప్రిల్‌లో తమిళనాడులోని మైహోమ్ ఇండస్ట్రీస్ గ్రైండింగ్ యూనిట్‌ను కొనుగోలు చేసేందుకు అదానీ కంపెనీ అంగీకరించింది. అంబుజాసిమెంట్స్ పెన్నా సిమెంట్స్ లోకేషన్‌ను పెన్నా సిమెంట్స్ ద్వారా దక్షిణ భారతదేశం ప్రవేశించడమే కాకుండా, సముద్ర మార్గం ద్వారా ఇతర దేశాలకు కూడా ఎగుమతి చేసే అవకాశం ఉంది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.